Pubilshed from Vijayawada PRGI NO : APTEL/2011/41440

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



మనిషి మనుగడలో అతిముఖ్యమైనది
శాంతి సుఖం సంతోషం ఆర్థికాభివృద్ధిఎదుగుదల,
ఇలాంటివి సాధించుకోవటానికి ఎదురయ్యే సమస్యలకు
గృహవాస్తు. జాతకదోషాలు,
అనేక రకాల సందేహాల నివృత్తి కోసం
చక్కటి పరిష్కారం కోసం సంప్రదించగలరు.

వాస్తు - జ్యోతిష పండితులు
మహామంత్రోపాసకులు
శ్రీ లలితాంబికా పీఠం వ్యవస్థాపకులు
బ్రహ్మశ్రీ మాడుగుల శివప్రసాద్ గురూజీ
79970 39039

విజయవాడ Vijayawada | సంపుటి : 14 Vol.No : 14 | సంచిక : 229 Issue No :229 | ఆదివారం Sunday | జనవరి 11, 2026 11 JANUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana

## ఆలయాల భూముల దోపిడీకి కుట్ర

### విలువైన భూములు కాజేసేందుకే జీవో:15

- దరఖాస్తు చేస్తే చాలు ! భూములు ఇచ్చేస్తారట!
- ధార్మిక సంస్థల ముసుగులో భూదోపిడికి వ్యూహం
- ఆలయ వ్యవహారాలను రాజకీయాల్లోకి లాగుతున్న సీఎం
- సనాతన హిందూ ధర్మ పరిరక్షణ మాటలకే పరిమితం
- ప్రభుత్వ నిర్లక్ష్యం, అవినీతితోనే ఆలయాల్లో దారుణాలు
- అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఆలయ భూములపై కన్ను
- తొలి రోజు నుంచే పథకం ప్రకారం భూములు కాజేసే కుట్ర
- కారుమూరు వెంకట్‌రెడ్డి స్పష్టీకరణ

ప్రజాభూమి ప్రతినిధి,తాడేపల్లి : దేవదాయ శాఖ ఆధీనంలోని భూములు, స్థలాలను ఎలాంటి బహిరంగ వేలం లేకుండా లీజుకివ్వడం, ఇప్పటికే ఉన్న లీజులను పొడిగించేందుకు అనుమతిస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవో: 15 చూస్తుంటే ధార్మిక సంస్థల ముసుగులో విలువైన భూములను టీడీపీ నాయకులకు పప్పు బెల్లాలకు కట్టబెట్టేందుకు సీఎం చంద్రబాబు సిద్ధమైనట్లు తెలుతోందని వైయస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి కారుమూరు వెంకట్‌రెడ్డి స్పష్టం చేశారు.



దరఖాస్తు చేస్తే చాలు, భూములు ఎలా ఇస్తారని.. సనాతన ధర్మ పరిరక్షకుడిగా తనను తాను ప్రమోట్ చేసుకునే డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ క్యాబినెట్‌లో ఇలాంటి నిర్ణయాన్ని ఎలా ఆమోదిస్తారని.. ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

- మిగతా 2లో..



అమరావతి, ప్రజా భూమి ప్రతినిధి : గోదావరి జిల్లాల్లో సంక్రాంతి సంబరాలు అప్పుడే అంబరాన్ని తాకాయి. ముఖ్యంగా కోడి పందేలకు కేంద్రబిందువైన భీమవరంలో ఈసారి పండుగ జోష్ గతానికి మించి కనిపిస్తోంది. పందేలను తిలకించేందుకు ఏపీతో పాటు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాల నుంచి భారీగా జనం తరలి వస్తారని తెలియటంతో వసతి గదులకు విపరీతమైన డిమాండ్ ఏర్పడింది.

## సంక్రాంతి జోష్..

### భీమవరంలో మూడు రోజులకు గది అద్దె రూ.లక్ష!

- ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలో హౌస్‌ఫుల్ అయిన హెూటళ్లు, లాడ్జీలు
- సాధారణ ధరల కంటే 3 నుంచి 4 రెట్లు అదనపు వసూళ్లు
- తాడేపల్లిగూడెంలో రూ. 2.5 కోట్లతో భారీ పందెం సిద్ధం
- హైటెక్ సొగసులతో ముస్తాబైన బరులు
- ఇతర రాష్ట్రాల నుంచి తరలివస్తున్న పందెంగాళ్లు

భీమవరం, ఏలూరు, తాడేపల్లిగూడెం, తణుకు వంటి పట్టణాల్లోని దాదాపు 150 హెూటళ్లలో ఒక్క గది కూడా ఖాళీ లేదు. డిమాండ్‌ను సాకుగా చూపుతూ యజమానులు అద్దెలను భారీగా పెంచేశారు. సాధారణంగా రోజుకు రూ. వెయ్యి నుంచి రూ. 5 వేలు ఉండే గది ధర, ఇప్పుడు మూడు రోజుల ప్యాకేజీ కింద రూ. 30 వేల నుంచి రూ. 60 వేల వరకు పలుకుతోంది. భీమవరంలోని కొన్ని ప్రముఖ హెూటళ్లలో మూడు రోజులకు గాను ఒక్కో గదికి రూ. లక్ష చొప్పున వసూలు చేస్తున్నారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.

2 - పేజీలో..

## జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి మాట్లాడరు

### నదీ తీరాల్లోనో నాగరికత వెల్లి విరిసింది

- సింధూ నాగరికత గురించి జగన్ చదివితే మంచిది
- గొడవలు పడితే నష్టపోయేది తెలుగువారే
- మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు



ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు.

⏭ వివరాలు 2లో..

### నదీగర్భం అంటూ జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు



2 పేజీలో..


# నేడే ఉత్తరక్రియలు

ఉన్నత వ్యక్తిత్వం, మహోన్నత దృక్పథం మూర్తీభవించిన మానవత్వం,
అందరినీ తన వారిగా భావించే మనస్తత్వం, మంచితనానికి మానవ రూపం,
నిగర్వీ, అజాత శత్రువు, వారి మరణం మాకు తీరని శోకం...
మా ఇంటి దైవం
కీ.శే. కొండేపాటి సత్యనారాయణ చౌదరి గారు
తేది 3-1-2026 శనివారం స్వర్గస్తులైనారు.
వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...
బాధాతప్త హృదయాలతో శ్రద్ధాంజలి ఘటిస్తూ....



కీ.శే. కొండేపాటి సత్యనారాయణ చౌదరి గారు
మరణం:03-01-2026

**పెద్దకర్మ:**
తేది: 11-1-2026 ఆదివారం ఉదయం 9.00 గం||లకు సూళ్లూరుపేట,
కీర్తి ఎన్ క్లేవ్ ప్రక్కనగల మా స్వగృహం నందు జరుగును.
కావున తెలియజేయడమైనది.

సోదరుడు: కొండేపాటి గంగాప్రసాద్
కుమారుడు: కొండేపాటి రాజశేఖర్

## సంపాదకీయం

# పాశర్లపూడి నుంచి నేటిదాకా..!

గోదావరి పరవళ్లు, పచ్చటి ప్రకృతి అందాలతో అలరారే కోనసీమలో చమురు, సహజవాయు నిక్షేపాల అన్వేషణకు కొన్ని దశాబ్దాల క్రితం ఓఎన్‌జిసి అడుగుపెట్టింది. అప్పటి నుంచి ఆ ప్రాంత ప్రజలు నిప్పుల కొలిమిని గుండెలపై మోస్తున్నారు. పొలాల్లో, ఇళ్లమధ్య, కాళ్ల కింద ఆయిల్, గ్యాస్ పైపులైన్లతో భయం భయంగా బతుకీడుస్తు న్నారు. ముప్పై ఏళ్ల క్రితం 1995 జనవరిలో ఎగసిన పాసర్లపూడి బ్లోఅవుట్‌ను అదుపు చేయడానికి 65 రోజులు పట్టింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద రెండవ బ్లోఅవుట్. ఆరు వేల కుటుంబాలు సహాయ శిబిరాలలో తలదాచుకోవాల్సి వచ్చింది. పంట నష్టం, పర్యావరణ నష్టం అపారం. అంతకుముందు 1993లో కొమరాడలో 28 రోజులు, 1997లో దేవరపల్లిలో రెండు రోజులు, 2020లో ఉప్పూడిలో మూడు రోజులు బ్లోఅ వుట్‌లు కొనసాగాయి. ఉప్పూడి విస్ఫోట నానికి కోల్‌కతాకు చెందిన పిఎఫ్‌హెచ్ అనే ప్రైవేటు సంస్థ డ్రిల్లింగ్ కారణమని తేల్చారు. 2014 జూన్ 27న మామిడికుదురు మండలం నగరంలో గెయిల్‌కు చెందిన మెయిన్ పైప్‌లైన్ నుంచి గ్యాస్ లీకై 22 మంది చనిపోయారు. కాలం చెల్లిన పైప్‌లైన్లు, పరికరాలు, నిర్వహణాలోపం, ప్రైవేటు దోపిడీ వలన తరచు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదాలు జరిగి నప్పడు హడావిడి పడటం కాకుండా శాశ్వత భద్రతా చర్యలు చేపట్టడం ఉత్తమం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, ఓఎన్‌జిసి, ఇత్యాది వ్యవస్థలు ఆ పని చేసి ప్రజలకు ప్రమాదాల భయాల నుంచి విముక్తి కల్పించాలి. 1995లో చెలరేగిన పాశర్లపూడి బ్లో అవుట్ మరిచిపోలేని చేదు జ్ఞాపకంగా నిలిచి పోయింది. దాని గురించి ఇప్పుడు ప్రస్తావనకు వచ్చినా కోనసీమ వాసులు ఉలిక్కిపడుతుంటారు. ఈ ఘటన జరిగి 26ఏళ్లు పూర్తయ్యాయి. ఈ తరానికి ఆనాటి ఘటన తెలియకపోవచ్చు. సాంకేతికత పెద్దగా అందుబాటులో లేని ఆ సమయంలో దానిని ఆర్పేందుకు నానా యాతన పడ్డారు. ఇప్పుడు మరో మ్లో ఔట్ కడా ఆర్పడానికి వారమైనా చల్లారలేదు. అది1995 సంవత్సరం.. జనవరి నెల.. 8 తారీఖు. ఆకుపచ్చటి దుప్పటి పరుచుకు న్నట్లు కనిపించే తూర్పుగోదావరి జిల్లా కోనసీమలోని మామిడికుదురు మండలం పాశర్లపూడి గ్రామం అది. ప్రజలంతా ఉదయాన్నే నిద్రలేచి ఎవరి పనుల్లో వారు నిమగ్నమై ఉన్నారు. అంతే ఒక్కసారిగా సంభవించిన భారీ శబ్దంతో అందరూ ఉలిక్కిపడ్డారు. ఆ శబ్దం ఏంటా అనే తేరుకునేలోగానే ఆకాశాన్ని తాకుతున్న ట్లుగా ఓ మంట పైకెగసింది. వెంటనే సైరన్ మోగడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోయారు. చమురు అన్వేషణలో భాగంగా పాశర్లపూడి 19సెక్టార్ వద్ద ఓఎన్‌జీసీ సంస్థ జరుపుతున్న డ్రిల్లింగ్ పనుల్లో జరిగిన పొరపాటు వల్ల గ్యాస్ బయటికి లీకై మంటలు అంటుకున్నాయి. అంత మంట తాకిడికి సమీపంలోని కొబ్బరిచెట్లన్నీ క్షణాల్లోనే మాడి మసైపోయాయి. అప్పటివరకు చిన్న గ్యాస్ లీకులే చూసిన కోనసీమ ప్రజలు ఈ భయానక దృశ్యాన్ని చూసి అల్లాడిపోయారు. బ్లో అవుట్ నుంచి వచ్చే వేడి వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెట్లన్నీ క్రమంగా చనిపోయి మోడులుగా మిగిలాయి. రాత్రివేళ్లలో కొన్ని కిలోమీటర్ల వరకు పరిధి వరకు ఈ మంట కనిపించేది. ఈ బ్లో అవుట్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్లో అవుట్‌గా రికార్డులకెక్కింది. ఆనాడు దేశంలోనే ఎందరో నిపుణులు బ్లో అవుట్‌ను ఆర్పేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఎన్నో ప్రయత్నాల తర్వాత విదేశాలకు చెందిన కొందరు నిపుణులు సహకారంతో 65 రోజుల తర్వాత బ్లో అవుట్‌ను ఆర్పగలిగారు. జనవరి 8న సంభవించిన ఈ బ్లో అవుట్ మార్చి 15న అదుపులోకి రావడంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ దృశ్యాన్ని చూసేందుకు గోదావరి జిల్లా వాసులతో పాటు ఇతర జిల్లాలు, వేరే రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు తండోపతండాలు తరలివచ్చేశారు. దీంతో రెండు నెలల పాటు పాశర్లపూడి పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతూనే ఉంది.

తాజాగా కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇసుమండలో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ బావిలో సోమవారం సంభవించిన బ్లోఅవుట్ కోనసీమ వాసులతోపాటు యావత్ రాష్ట్రాన్ని కలవరపాటుకు గురి చేసింది. ప్రాణనష్టం లేకపోవడం పెద్ద ఊరట అయినా ఆర్పడం మా÷-తరం సవాల్‌గా మారింది. బ్లోఅవుట్ ఉధృతి తగ్గినప్పటికీ మూడు రోజులైనా కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తుంది. మంటలను అరికట్టేందుకు చర్యలు చేపట్టిన ఓఎన్‌జిసి అధికారులు, పూర్తిగా అదుపుకావడానికి మరికొన్ని రోజులు పడుతుందని చెబుతున్నారు. సాంకేతికత అందుబాటు లోకి వచ్చినా ఇది మాత్రం అందకుండా పోతోంది. గ్యాస్, క్రూడ్ ఆయిల్ 30 మీటర్ల ఎత్తుకు ఉబికొచ్చి భారీ పేలుడు సంభవించి మంటలు వ్యాపించాయి. ప్రస్తుతం 10-15 మీటర్ల ఎత్తు వరకు మంటలు ఎగసిపడు తున్నాయి. అందువల్ల పూర్తిగా పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు కోనసీమ వాసుల కంటిపై నిద్ర ఉండదు. బ్లోఅవుట్ భయానికి మూడు గ్రామాల ప్రజలు బతుకుజీవుడా అని సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. విస్ఫోటనం ధాటికి వందలాది కొబ్బరి చెట్లు, వరి నారుమళ్లు, ఇతర పంటలకు భారీ నష్టం వాటిల్లింది. బాధితులకు సముచిత స్థాయిలో నష్ట పరిహారం చెల్లించాలి. ఓఎన్‌జిసి 2,600 మీటర్ల లోతు వరకు ఆయిల్, గ్యాస్ నిక్షేపాలను వెలికి తీస్తుంది. తాజాగా ప్రమాదం జరిగిన మోరీ బావి-5ను ఓఎన్‌జిసి 1993లో డ్రిల్లింగ్ చేసింది. ఈ బావిలో పీడనం అధికంగా ఉండటం వలన మరింత లోతుకు తవ్వకాలు ప్రమాదకరమని భావించి నిలిపేసింది. తిరిగి 2024లో ప్రెజర్ తక్కువుందని చెప్పి గుజరాత్‌కు చెందిన డీప్ అనే ప్రైవేటు సంస్థకు డ్రిల్లింగ్ నిమిత్తం ఓఎన్‌జిసి కాంట్రాక్టుకు ఇచ్చింది. విస్ఫోటనం జరిగిన రోజున 2,600 మీటర్ల లోతులో ఒక లేయర్‌లో ఎక్స్‌ప్లరేషన్‌కు ప్రయత్నించారు. ప్రజల మాన ప్రాణాలు కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సైతం ప్రమాదానికి అసలు కారణాలపై ఇప్పటి వరకు తెలుసుకోలేక పోయారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిగితేనే నిజాలు బయట పడతాయి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా నివారించడానికి ఆస్కారం ఉంటుంది.

# నదీగర్భం అంటూ జగన్ అవగాహన లేకుండా మాట్లాడుతున్నారు

**ప్రపంచంలో ఎన్నో నగరాలు నదుల ఒడ్డునే ఉన్నాయన్న నారాయణ**

**- హైదరాబాద్, అమరావతి సచివాలయాలను పోల్చడం సరికాదని వ్యాఖ్య**

**- అమరావతి ఐకానిక్ టవర్లు చాలా విశాలంగా ఉంటాయన్న మంత్రి**

ప్రజాభూమి ప్రతినిధి, **అమరావతి** : ఏపీ రాజధాని అమరావతిని నదీగర్భంలో నిర్మిస్తున్నారంటూ వైసీపీ అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై మంత్రి నారాయణ విమర్శలు గుప్పించారు. ప్రపంచంలో అభివృద్ధి చెందిన నగరాలెన్నో నదుల ఒడ్డునే ఉన్నాయని... నదీగర్భంలో అమరావతి అంటూ అవగాహన లేకుండా జగన్ మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ఇక, సజ్జల రామకృష్ణారెడ్డి



అమరావతిలో నిర్మిస్తున్న సచివాలయాన్ని హైదరాబాద్ లోని సెక్రటేరియట్ తో పోల్చి చూడటం సరికాదని అన్నారు. అమరావతి సచివాలయంలో ముఖ్యమంత్రి, మంత్రులు, కార్యదర్శులు, శాఖాధిపతులు, వారి సిబ్బంది అంతా ఒకే చోట ఉంటారని... అందుకే అమరావతిలో సెక్రటేరియట్ ఐకానిక్ టవర్లు చాలా విశాలంగా ఉంటాయని చెప్పారు. ఎంతో దూరదృష్టితో అమరావతి నిర్మాణాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు చేపట్టారని కొనియాడారు.

# సంక్రాంతి జోష్..




రాజకీయ నాయకులు సైతం గెస్ట్ హౌస్‌లను ముందే రిజర్వ్ చేయడంతో సామాన్య పర్యాటకులకు వసతి భారంగా మారింది.
ఈసారి బరుల వద్ద పందేల జోరు మరింత పెరగనుంది. ఇప్పటికే నిర్వాహకులు పందెంగాళ్లతో ఒప్పందాలు కుదుర్చుకున్నారు. తాడేపల్లిగూడెంలో రూ. 2.5 కోట్లతో ఒక భారీ పందెం సిద్ధమవ్వగా, సీసలి, నారాయణపురం, చినఅమిరం వంటి ప్రాంతాల్లో రూ. కోటి పందేలకు సిండికేట్లు కాలుదువ్వుతున్నాయి. గత ఏడాది పెద్ద మొత్తంలో గెలిచిన పందెంగాళ్లను తమ బరులకు రప్పించేందుకు నిర్వాహకులు పోటీ పడుతున్నారు. ఐదు రోజుల పాటు జరిగే ఈ వేడుకల కోసం ఇప్పటికే ప్రైవేటు ఇళ్లు, కల్యాణ మండపాలు కూడా అద్దెకు తీసుకుంటున్నారూ.

## జగన్‌కు నాగరికత తెలిస్తే

# నదుల గురించి మాట్లాడరు

మొదటి పేజీ తరువాయి

రాయలసీమకు నీరందించామనటానికి పట్టిసీమ ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే ఉద్యానరంగం అభివృద్ధి చెందిందన్నారు. పూర్తిచేయకుండా 2020లోనే నిలిపివేసిన రాయలసీమ లిఫ్ట్‌తో స్వార్థరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం మట్టిపనులు చేసి రూ.900కోట్లు బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, నీటి విషయంలో రాజీపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు. జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి దుష్ప్రచారం చేయరని చంద్రబాబు అన్నారు. సింధు నాగరకత ఎలా వచ్చిందో అతను తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. దేశ రాజధాని దిల్లీ సహా ప్రధాన నగరాలు ఎక్కువగా నదీ తీరాల వెంబడి ఉండబట్టే అభివృద్ధి చెందాయని తెలిపారు. నదులు ఎక్కడ పుడతాయో, నాగరికత ఎక్కడ మొదలైందో జగన్ కి తెలియదని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ కు కనీసం సింధూ నాగరికత గురించి కూడా అవగాహన లేదని మండిపడ్డారు. నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు నదీతీరాల వెంబడి ఉన్నందునే అభివృద్ధి చెందాయని అన్నారు. అంతేకాదు లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలు నదీ పరివాహక



ప్రాంతంలోనే ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ప్రజలు బుద్ధి చెప్పినా.. రాజధానిపై ఇప్పటికీ విషం చిమ్ముతూనే ఉన్నారని జగన్ పై నిప్పులు చెరిగారు చంద్రబాబు. లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలూ నదీతీర ప్రాంతాల్లోనే ఉన్నాయని వివరించారు. నదీ గర్భానికి.. నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా వైకాపా నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు బుద్ధి చెప్పినా రాజధానిపై విషం చిమ్మటం మానట్లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నీటిని సద్వినియోగ చేసుకుంటున్నాం కాబట్టే రాయలసీమలో హార్టికల్చర్ అభివృద్ధి చెందిందన్నారు. దేశంలోనే ఉద్యాన రంగంలో మొదటి స్థానంలో ఉన్నాం.. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి వెళ్తామని పేర్కొన్నారు.ఏపీలో రానున్న రెండేళ్లలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు రూపొందించాం. దేశంలోనే ఉద్యానవన రంగంలో అగ్రస్థానంలో ఉన్నాం. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్-1గా నిలుస్తాం. దేశంలో ప్రతి రాష్ట్రం మనల్ని చూసి నేర్చుకునేలా ముందుకు సాగుతాం. నీటి విషయంలో గొడవలకు పోతే నష్టపోయేది తెలుగు ప్రజలే. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు బాగుండాలనుకోవడం తప్పా?. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్న విషయం ఆయనకి అర్థం కావడం లేదు. రాయలసీమకు నీరు అందించామన డానికి పట్టిసీమే ప్రత్యక్ష ఉదాహరణ. పట్టిసీమ ద్వారా రాయలసీమపై మాకున్న చిత్తశుద్ధిని చాటుకున్నాం. అందుకే ప్రజలు మా పాలన కోరుకున్నారు. పట్టిసీమ వల్లే రాయలసీమలో ఉద్యానరంగం అభివృద్ధి పూర్తి చేయకుండా 2020లోనే నిలిపివేశారు. రాయలసీమ లిఫ్ట్ పేరుతో స్వార్థ రాజకీయాలు చేస్తున్నారు. కేవలం మట్టి పనులు చేసి రూ.900 కోట్లు బిల్లులు క్లయిమ్ చేసుకున్నారంటే ఆ ప్రభుత్వంలో దోపిడి ఏ విధంగా జరిగిందన్న విషయం ప్రజలు గమనించారు. రాయలసీమను రత్నాల సీమగా మార్చే సత్తా మాకుంది. తెలంగాణతో మాకు ఉన్న సమస్యలు పరిష్కరించుకుంటాం. రాజకీయాల కోసం సెంటిమెంట్లు రెచ్చగొట్టం' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

## ఆలయాల భూముల

# దోపిడీకి కుట్ర

మొదటి పేజీ తరువాయి

టీడీపీ కూటమి ప్రభుత్వంలో అడుగడుగునా హిందూ ధర్మాన్ని, ఆలయ పవిత్రతను మంట కలిపేస్తున్నారని గుర్తు చేశారు. తప్పులన్నీ వారు చేస్తూ ఆధ్యాత్మిక విధ్వంసం చేస్తున్నారని జగన్‌గారిని నిందించడం సిగ్గుచేటు అని దుయ్యబట్టారు. సీఎం చంద్రబాబుకు దమ్ముంటే ఈ 18 నెలల్లో ఆలయాల్లో జరిగిన అపశృతులు, దారుణాలు, అపవిత్రమైన ఘటనలు, ఆలయాల ముసుగులో జరుగుతున్న దోపిడీ వ్యవహారాలపై సీబీఐ దర్యాప్తు జరిపించాలని డిమాండ్ చేశారు. అందుకు సీఎం సిద్ధమా? అని పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన కారుమూరి వెంకట్‌రెడ్డి సవాల్ చేశారు.

**ప్రెస్‌మీట్‌లో కారుమూరి వెంకట్‌రెడ్డి ఇంకా ఏమన్నారంటే :**

**అందుకోసమే జీఓ నెం-15:** దేవాదాయ శాఖ భూములను అప్పనంగా టీడీపీ నాయకులకు దోచిపెట్టడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం జీవో నెంబర్:15 జారీ చేసింది. అంతకు ముందున్న జీవో నెం:426 ప్రకారం ఆలయ భూములు లీజుకు ఇవ్వాల్సి వస్తే వేలం ద్వారా మాత్రమే దక్కించుకోవాల్సి ఉంటుంది. కానీ సింగిల్ దరఖాస్తుతో ధార్మిక సంస్థల పేరుతో వేలాది ఎకరాల భూములను అప్పనంగా కట్టబెట్టడం కోసం కూటమి ప్రభుత్వం జనవరి 9న జీఓ నెం:15 జారీ చేసింది. తనకు తాను సనాతన ధర్మ పరిరక్షకుడిగా చెప్పుకునే డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ కూడా హాజరైన క్యాబినెట్ దానికి ఆమోదం తెలిపింది.

దేవాదాయ శాఖకు రాష్ట్రంలో 4.67 లక్షల ఎకరాల భూమి ఉంది. వాటిలో పట్టణ ప్రాంతాల్లో ఎకరం రూ.40 కోట్ల నుంచి రూ.50 కోట్ల విలువ చేసే అత్యంత ఖరీదైన భూములు 4,244 ఎకరాలు ఉండగా, వాటిని తన వారికి దోచిపెట్టడం కోసమే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. 4,244 ఎకరాలంటే 2,05,40,960 చదరపు అడుగుల స్థలాలు. వీటిలో 1.55 కోట్ల చదరపు అడుగుల స్థలాలు ఖాళీగా ఉన్నాయి. 50 వేల చదరపు అడుగుల భవనాల రూపంలో ఉన్నాయి. వీటన్నింటినీ వారికి సంబంధించిన వ్యక్తులకు పప్పు బెల్లాలకు ఇచ్చేందుకు ప్రభుత్వం సిద్ధమైంది.

**బహిరంగ వేలం నిర్వహించకుండా! :** దేవదాయ శాఖ ఆధీనంలోని వివిధ ఆలయాలు, సత్రాలు, మఠాలు, ఇతర ధార్మిక సంస్థల పేరిట ఉన్న విలువైన వ్యవసాయేతర భూములు, స్థలాలను ఎలాంటి బహిరంగ వేలం లేకుండా లీజుకివ్వడం, ఇప్పటికే ఉన్న



లీజులను పొడిగించేందుకు అనుమతిస్తూ కూటమి ప్రభుత్వం నిన్న (9వ తేదీ, శుక్రవారం) ఆదేశాలు జారీ చేసింది. లాభాపేక్ష లేకుండా 20 ఏళ్ల పాటు ధార్మిక కార్యక్రమాలు నిర్వహించిన సంస్థలు కేవలం దరఖాస్తు చేసుకుంటే చాలు.. ఐదేళ్ల వరకు లీజుకివ్వడం లేదంటే పాత లీజులు పొడిగించే అధికారాన్ని దేవదాయ శాఖ కమిషనర్‌కు కల్పించింది. లీజు ఐదేళ్లకు మించితే ఆ అధికారాన్ని దేవదాయ శాఖ మంత్రి చైర్మన్‌గా ఉండే ధార్మిక పరిషత్‌కు కల్పించింది. దేవాదాయ శాఖ గతంలో జారీ చేసిన జీఓ:426 ప్రకారం ఆలయాలకు చెందిన వ్యవసాయేతర భూములను కేవలం బహిరంగ వేలం ద్వారా మాత్రమే లీజుకు ఇవ్వాల్సి ఉంది. కానీ, ఇప్పుడు జారీ చేసిన జీఓ:15 అందుకు పూర్తి విరుద్ధంగా, అవినీతికి తెర ఎత్తేలా ఉంది.

**అదే ఒబెరాయ్ గ్రూప్‌నకు ఇంకా విలువైన భూమి :**
తిరుపతిలో దాదాపు రూ.3 వేల కోట్ల విలువ చేసే టీటీడీకి చెందిన భూమిని బీఆర్ నాయుడు ఛైర్మన్‌గా ఉన్న బోర్డు.. కేవలం రూ.25 కోట్లకే స్వర హోటల్ ప్రైవేట్ లిమిటెడ్‌కి ధారాదత్తం చేసింది. రిజిస్ట్రేషన్ విలువ ప్రకారం చూసినా ఆ భూమి విలువ రూ.350 కోట్లకు పైనే.కాగా, ప్రజలను మభ్యపెట్టడానికి మాత్రం ఒబెరాయ్ గ్రూప్‌నకు చెందిన ముంతాజ్ హోటల్‌కు గతంలో పేరూరులోని సర్వే నెం:604 లో ఇచ్చిన 24.68 ఎకరాల భూమిని రద్దు చేస్తున్నట్లు, గత ఆగస్టు 7న ఆదేశాలు జారీ చేశారు. హోటల్ పేరు ముంతాజ్ అనేది తిరుమల ఆధ్యాత్మిక భావనకు విరుద్ధం కాబట్టి, ఆ నిర్ణయం తీసుకున్నట్లు అప్పుడు ప్రకటించారు. కానీ, ఇప్పుడు మళ్లీ అదే ఒబెరాయ్ గ్రూప్‌నకు అంతకన్నా విలువైన ప్రాంతంలో, అలిపిరి దగ్గరలో, శ్రీవారి దివ్యముఖ ద్వారానికి దగ్గరలో, తిరుపతి అర్బన్ పరిధిలో, సర్వే నెం:588/ఏ లో ఉన్న 25 ఎకరాల భూమిని కేటాయించారు.

**ఆలయాల్లో అడుగడుగునా అపవిత్రత :**
హిందూ ధర్మాన్ని పరిరక్షిస్తామని ప్రచారం చేసుకుని అధికారంలోకి వచ్చిన కూటమి నాయకులు ఆలయ భూములను విచ్చలవిడిగా దోచుకుంటున్నారు. చంద్రబాబు సీఎం అయ్యాక ఆలయాల ప్రతిష్టను మంట కలిపేస్తున్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాక దేవాలయాల్లో అపశృతులు జరగడం నిత్యకృత్యమైపోయింది. విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో గడిచిన 15 రోజుల్లో నాలుగు అపచారాలు జరిగాయి.
డిసెంబర్ 27న దుర్గమ్మ గుడికి నాలుగున్నర గంటలపాటు కరెంట్ కట్ చేశారు. ఆ సమయంలో 70 వేల మంది భక్తులు ఆలయంలో ఉన్నారు. జనవరి 9న, అమ్మవారికి శ్రీచక్ర నవ వర్ణ అర్చనలో వాడిన పాలలో పురుగులు దర్శనమిచ్చాయి. అదే రోజు ఆలయ మహామండపంలో ఐదో అంతస్తులో కేకు కట్ చేయబోయారు. మీడియా ప్రతినిధులు చూసి దాన్ని అడ్డుకున్నారు. ఇంకా ఈరోజు (శనివారం) ఉచిత ప్రసాదం కౌంటర్ వద్ద భక్తులకు కరెంట్ షాక్ తగిలింది.
కాగా, ఇటీవలే సింహాచలం ఆలయ పులిహోర ప్రసాదంలో భక్తులకు నత్త కనిపించింది. దీనిపై భక్తులు అధికారులను వివరణ అడిగితే తిరిగి వారి మీదనే కేసు పెట్టి వేధించారు. తిరుమలలో ఖాళీ మద్యం సీసాలు కనిపించాయని వెలుగులోకి తెచ్చినందుకు కోటి అనే వ్యక్తి మీదనే దేశద్రోహం కేసు పెట్టి దారుణంగా హింసించారు. అంతకు ముందు ఒక వ్యక్తి మద్యం మత్తులో పోలీసుల కళ్లుగప్పి తిరుపతిలోని గోవిందరాజస్వామి ఆలయం గోపురం ఎక్కాడు. ఆలయాల్లో ఇన్ని దారుణాలు జరుగుతున్నా, కూటమి ప్రభుత్వంలో కనీసం చలనం కనిపించడం లేదు.

**సీబీఐ దర్యాప్తునకు సిద్ధమా? :**
జగన్‌గారు రాష్ట్రంలో ఆధ్యాత్మిక కుట్ర, విధ్వంసానికి తెరలేపారని మాట్లాడుతున్న సీఎం చంద్రబాబు.. ముందుగా తాము అధికారంలోకి వచ్చిన తర్వాత ఆలయాల్లో జరుగుతున్న దారుణాలపై దృష్టి పెట్టాలి. ఆయనకు దమ్ముంటే కూటమి ప్రభుత్వ హయాంలో గత 18 నెలలుగా ఆలయాల్లో జరుగుతున్న దాడులు, విధ్వంసాలు, అపశృతులు, అపచారాలు, అపవిత్ర ఘటనలపై సీబీఐ దర్యాప్తు జరిపించాలని కారుమూరు వెంకట్‌రెడ్డి సవాల్ చేశారు.




## ఎస్‌బీఐ ఖాతాదారులకు

# షాక్..

- పెరిగిన ఏటీఎం ఛార్జీలు.. కొత్త నిబంధనలు ఇవే!
- ఎస్‌బీఐ ఏటీఎం లావాదేవీల ఛార్జీల పెంపు
- ఉచిత పరిమితి దాటిన తర్వాత అదనపు భారం
- నగదు విత్‌డ్రాయల్‌పై రూ. 23, ఇతర లావాదేవీలపై రూ. 11 (జీఎస్టీ అదనం)
- శాలరీ ఖాతాదారులకు ఉచిత లావాదేవీల సంఖ్యపై పరిమితి
- కొత్త ఛార్జీలు 2025 డిసెంబర్ 1 నుంచే అమల్లోకి వచ్చినట్టు ప్రకటన

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : దేశంలోని అతిపెద్ద ప్రభుత్వ రంగ బ్యాంకు అయిన స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) తమ ఖాతాదారులకు షాకిచ్చింది. ఏటీఎం లావాదేవీలపై ఛార్జీలను పెంచుతూ కీలక నిర్ణయం తీసుకుంది. ఇంటర్‌ఛేంజ్ రుసుములు పెరగడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్టు బ్యాంకు తెలిపింది. పెంచిన ఈ కొత్త ఛార్జీలు 2025 డిసెంబర్ 1 నుంచే అమల్లోకి వచ్చినట్లు ఒక ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ మార్పుల ప్రభావం ప్రధానంగా సేవింగ్స్, శాలరీ ఖాతాదారులపై పడనుంది. సవరించిన నిబంధనల ప్రకారం.. ఎస్‌బీఐ ఖాతాదారులు ఉచిత పరిమితి దాటిన తర్వాత ఇతర బ్యాంకుల ఏటీఎంలలో చేసే నగదు విత్‌డ్రాయల్‌పై ఇకపై రూ. 23తో పాటు జీఎస్టీ చెల్లించాల్సి ఉంటుంది. గతంలో ఈ ఛార్జీ రూ. 21 ( జీఎస్టీ అదనం)గా ఉండేది. అలాగే, బ్యాలెన్స్ చెకింగ్, మినీ స్టేట్‌మెంట్ వంటి నాన్-ఫైనాన్షియల్ లావాదేవీలపై ఛార్జీని రూ. 10 నుంచి రూ. 11కి (జీఎస్టీ అదనం) పెంచారు. సేవింగ్స్ ఖాతాదారులకు ఇతర బ్యాంకుల ఏటీఎంలలో నెలకు 5 ఉచిత లావాదేవీల పరిమితిలో మాత్రం ఎలాంటి మార్పు లేదు.
ముఖ్యంగా శాలరీ ప్యాకేజీ ఖాతాదారుల విషయంలో ఎస్‌బీఐ కీలక మార్పులు చేసింది. గతంలో వీరికి ఏ ఏటీఎంలోనైనా అపరిమిత ఉచిత లావాదేవీల సౌకర్యం ఉండగా, ఇప్పుడు దానిని నెలకు 10కి పరిమితం చేసింది. ఈ 10 లావాదేవీలు దాటిన తర్వాత చేసే ప్రతి ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్‌కు రూ. 23, నాన్-ఫైనాన్షియల్ ట్రాన్సాక్షన్‌కు రూ. 11 (జీఎస్టీ అదనం) చెల్లించాలి. అయితే, కొన్ని ఖాతాలపై ఈ పెంపు ప్రభావం ఉండదని బ్యాంకు స్పష్టం చేసింది. ఎస్‌బీఐ బేసిక్ సేవింగ్స్ బ్యాంక్ డిపాజిట్ ఖాతాల సర్వీస్ ఛార్జీల్లో ఎలాంటి మార్పులు లేవు. అలాగే, ఎస్‌బీఐ డెబిట్ కార్డుతో ఎస్‌బీఐ ఏటీఎంలలో చేసే లావాదేవీలపై ఛార్జీలు యథతథంగా ఉంటాయి. కార్డు లేకుండా చేసే క్యాష్ విత్‌డ్రాయల్స్‌పైనా కొత్త ఛార్జీలు వర్తించవు.

## హార్వర్డ్ వర్సిటీ కాన్ఫరెన్స్‌కు కెటిఆర్‌కు

# ఆహ్వానం

**హైదరాబాద్** : ఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో అంతర్జాతీయ ఆహ్వానం అందింది. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరగబోయే 23వ ఎడిషన్ ఇండియా కాన్ఫరెన్స్‌లో ప్రసంగించాలని ఆహ్వానం లభించింది. హైదరాబాద్, తెలంగాణపై అంతర్జాతీయ స్థాయిలో ఆసక్తిని పెంపొందించడంలో కేటీఆర్ కీలక కృషికి గానూ ఈ ఆహ్వానం అందినట్లుగా నిర్వాహకులు తెలిపారు. హార్వర్డ్ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఫిబ్రవరి 14, 15వ తేదీల్లో ఈ కాన్ఫరెన్స్ జరగనుంది. ది ఇండియా వి ఇమాజిన్ అనే థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు భారత్, దక్షిణాసియా దేశాలకు చెందిన విద్యార్థులు, ప్రొఫెసర్లు, వ్యాపారవేత్తలు, పాలసీ మేకర్స్, సాంస్కృతిక రంగ నిపుణులు హాజరుకానున్నారు. గతంలో ఈ సదస్సుల్లో నీతా అంబానీ, నితిన్ గడ్కరీ, జైరాం రమేశ్, అజీమ్ ప్రేమ్‌జీ వంటి ప్రముఖులు హాజరై ప్రసంగించారు. తాజాగా కేటీఆర్‌కు కూడా ఈ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించాలని ఆహ్వానం అందడం విశేషం. తెలంగాణను టెక్నాలజీ, ఇన్నోవేషన్ హబ్‌గా నిలబెట్టడంలో కేటీఆర్ చేసిన కృషికి గుర్తింపుగా ఈ ఆహ్వానం అందిందని నిర్వాహకులు ప్రెస్‌నోట్‌లో తెలిపారు. హార్వర్డ్ కెన్నెడీ స్కూల్‌లో తొలి రోజు జరగబోయే సదస్సులో పాలన, అభివృద్ధి, పబ్లిక్ పాలసీలపై చర్చ జరగనుంది. ఇక రెండో రోజు హార్వర్డ్ బిజినెస్ స్కూల్‌లో బిజినెస్, అంతప్రెన్యూర్‌షిప్, గ్లోబల్ ఎకానమీ అంశాలపై చర్చ జరగనుంది. రెండో రోజు జరిగే ఈ సమావేశంలోనే కేటీఆర్ ప్రసంగించనున్నారు.

# చూడముచ్చటగా మూడో రోజు ఆవకాయ్..

- సంప్రదాయ కళల సోయగంతో అలరిస్తున్న ఉత్సవాలు
- వినోదంలో విజ్ఞానాన్ని రంగరించి అందించిన కార్యక్రమాలు
- కళాకారులకు జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అభినందనలు



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
సినిమా, సంస్కృతి, సాహిత్యాల సమ్మేళనంగా కొనసాగుతున్న ఆవకాయ్.. అమరావతోత్స వాల్లో భాగంగా మూడో రోజు శనివారం ఉదయం నుంచి భవానీ ద్వీపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ కళలకు వేదికగా నిలిచిన ఈ వేడుకలు సందర్శకులకు కళా రుచితో పాటు జ్ఞానాన్నీ పంచాయి. కార్యక్ర మంలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ కూడా పాల్గొని.. కళాకారులను అభినందించారు.ఈ సందర్భం గా నిర్వహించిన 'కథా కాలక్షేపం – స్టోరీ అవర్' కార్యక్రమం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అదేవిధంగా తెలుగు కథ చెప్పే కళ, భావవ్యక్తీక రణ, శ్రవణానందంతో పాటు ఆలోచనలకు పదును పెట్టే విధానం ప్రేక్షకులను మంత్ర ముగ్ధులను చేసింది. కథ చెప్పడం అనేది కేవలం వినోదం మాత్రమే కాకుండా, తరతరాలకు సంస్కృతి, విలువలు, జీవన తత్వాన్ని అందించే శక్తివంతమైన మాధ్యమమని ఈ కార్యక్రమం మరోసారి నిరూపించింది. బాలల నుంచి పెద్దల వరకు అందరికీ ఆసక్తికరంగా రూపొం దించిన కథనాలు విజ్ఞానాన్ని అందించాయి. అదేవిధంగా మార్షల్ ఆర్ట్స్ శిక్షణ కార్యక్రమాలు, నగాడా శిక్షణ శిబిరం నిరంతర ఉత్సాహంతో సాగి ప్రేక్షకుల్లో అపూర్వమైన ఉల్లాసాన్ని నింపాయి. భారతీయ సంప్రదాయ వాయిద్యాలలో నగాడాకు ఓ ప్రత్యేక స్థానం ఉంది. ఉత్సవాలు, జాతరలు వంటి కార్యక్రమాల్లో నగాడా వాయిద్యం శుభారంభానికి, శౌర్యానికి ప్రతీకగా వినిపిస్తుంది. గట్టిగా, గంభీరంగా మార్మోగే దీని ధ్వని ప్రజల్లో ఉత్సాహాన్ని, ఐక్యతను పెంపొందిస్తుంది. నగాడా వాయిద్యం, నైపుణ్యంతో కూడిన తాళబద్ధమైన లయతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. తరతరాలుగా కొనసాగుతున్న ఈ వాయిద్య సంప్రదాయం భారతీయ సాంస్కృతిక వారసత్వ సంపదలో ఓ భాగం.*ఉత్సవాల్లో భాగంగా పపెట్ మేకింగ్ చిన్నారులకు వినోదపు విందును అందించింది. ఈ బొమ్మల చరిత్ర, ప్రాధాన్యత, ముడి పదార్థాల ఎంపిక, డిజైన్ తయారీ, రంగుల వినియోగం, కదలికల అమరిక వంటి అంశాలపై నిపుణులచే సమగ్ర శిక్షణ అందించారు. సంప్రదాయ కళారూపమైన బొమ్మల కళను పరిరక్షిస్తూ, భవిష్యత్ తరాలకు పరిచయం చేయడమే ఈ శిక్షణ కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యమని నిర్వాహ కులు తెలిపారు.ఈ కళాత్మక కార్యక్రమాలు మన చారిత్రక వారసత్వ సంపద ఔన్నత్యాన్ని చాటిచె ప్పడమే కాకుండా, సంప్రదాయ కళల పరిరక్ష ణలో యువత భాగస్వామ్యాన్ని చాటిచెప్పాయి. సంస్కృతి, సాహిత్యం, కళల సమన్వయంతో సాగుతున్న ఆవకాయ్ ఉత్సవాలు పర్యాటకులకు, నగర ప్రజలకు సరికొత్త అనుభవాన్ని అందించాయి.



## రీసర్వేకు ఆక్వా రైతులు సహకరించాలి

జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ


ప్రజాభూమి ప్రతినిధి,అనమనపూడి(నందివాడ):
భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం చేపట్టిన రీసర్వేకు ఆక్వా రైతులు సహకరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ కోరారు.శనివారం సాయంత్రం జిల్లా కలెక్టర్ నందివాడ మండలం అనమనపూడి గ్రామ రెవెన్యూ అధికారి కార్యాలయం వద్ద గుడివాడ ఆర్డీవో జి బాలసుబ్రమణ్యంతో కలిసి ఆక్వా భూముల రీసర్వే సమస్యలపై అనమనపూడి, దండిగనపూడి, గండేపూడి గ్రామాల రైతులతో సమావేశమై చర్చించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నందివాడ మండల పరిధిలో ఆక్వా సాగు అధికమని, వ్యక్తిగతంగా కాకుండా ఒకే చెరువు కింద అనేక మంది రైతులకు చెందిన భూములు సాగులో ఉన్నాయన్నారు. వాటికి రీసర్వే చేసే క్రమంలో పలు సమస్యలు తలెత్తుతున్నా యని, వాటి సరిహద్దులు, అదేవిధంగా సబ్ డివిజన్ చేసే క్రమంలో సమస్యలు తలెత్తుతున్నాయ న్నారు. ఉమ్మడి భూముల విషయంలో సరిహద్దులు, అదేవిధంగా భూవిస్తీర్ణం సరిపోని వాటికి సబ్ డివిజన్ చేసి ఎల్ పీ ఎం (ల్యాండ్ పార్సెల్ మ్యాప్) సంఖ్య కేటాయింపు జరుగుతుందన్నారు. అలా కాకుండా ఉమ్మడి భూములకు జాయింట్ ఎల్ పి ఎం కేటాయిస్తే భవిష్యత్తులో ఆయా భూముల రైతులకు సమస్యలు తలెత్తే అవకాశం ఉందని, ఈ విషయంలో సమస్యను పరిష్కరించడానికి రైతులు సహకరించాలని కోరారు. ఉమ్మడి భూముల విస్తీర్ణం హెచ్చుతగ్గుల విషయంలో రైతులు ఏకాభిప్రా యంతో ముందుకు వస్తే చాలావరకు సమస్యలు పరిష్కారం అవుతాయని, ఆ దిశగా రైతులు ఆలోచన చేయాలని కలెక్టర్ కోరారు.అనంతరం ఆయా గ్రామాల మహిళలు కలెక్టర్ ను కలిసి గుడివాడ నుంచి తమ గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని కోరుతూ, ప్రస్తుతం కేవలం విద్యార్థుల కోసం మాత్రమే ఉదయం సాయంత్రం రెండు ట్రిప్పులు వస్తున్నాయని, గ్రామంలోని ప్రజల కోసం అదనంగా బస్సులు వచ్చే విధంగా ఏర్పాటు చేయాలని కలెక్టర్ ను కోరారు, అందుకు తగిన చర్యలు తీసుకుంటామని ఆయన వారికి భరోసా ఇచ్చారు. నందివాడ మండల తహసీల్దారు గురునాథ్ మూర్తి, గ్రామ సర్పంచి అనుసూమల్లి సీతామహాలక్ష్మి, మండల, గ్రామ సర్వేయర్లు, ఇతర రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

## విద్యార్థులు విద్యార్థి దశలోనే సరైన నిర్ణయాలతో మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

వాగ్దేవి కళాశాల వార్షికోత్సవంలో శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య)



జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి విద్యార్థిని విద్యార్థులు చదువుకునే దశలోనే సరైన నిర్ణయాలు తీసుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకో వాలని శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ సూచించారు.జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీ కొత్త వెంకటేశ్వర స్వామి వారి కళ్యాణ మండపంనందు, వాగ్దేవి కళాశాల ప్రిన్సిపాల్ బుస్సా సురేష్ , కరస్పాండెంట్ బుస్సా సరిత ల ఆధ్వర్యంలో నిర్వహించిన కళాశాల వార్షికోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ వాగ్దేవి కళాశాల వార్షికోత్సవానికి హాజరుకావడం ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థిని విద్యార్థులు చదువుకునే దశలోనే సరైన నిర్ణయాలు తీసుకొని మంచి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. పేదరికాన్ని ఎప్పుడూ అడ్డంకిగా భావించవద్దని, కష్టపడి చదివితే ఎవరైనా ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని అన్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అత్యంత సాధారణ నేపథ్యం నుంచి దేశ అత్యున్నత పదవికి ఎదిగిన విషయాన్ని ఉదాహరణగా పేర్కొంటూ, అటువంటి మహనీయులను ఆదర్శంగా తీసుకొని విద్యార్థులు తమ జీవితాల్లో గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.విద్య సమాజాభివృద్ధికి పునాది అని పేర్కొంటూ, నేటి పోటీ ప్రపంచంలో చదువుతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు ఎంతో అవసరమని అన్నారు. గురువులను గౌరవిస్తూ వారి మార్గనిర్దేశనలో ముందుకు సాగితే తప్పకుండా విజయం సాధించగల రని విద్యార్థులకు హితవు పలికారు.ప్రభుత్వం విద్యారంగానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, పేద విద్యార్థులు కూడా ఉన్నత విద్యను అభ్యసించేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలో విద్యా సంస్థల అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ కొనసాగుతుందని హామీ ఇచ్చారు.కళాశాల వార్షికోత్సవంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతో ఆకట్టుకున్నాయని, ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.2024 – 25 ఇంటర్మీడియట్ ఎంపీసీలో జగ్గయ్యపేట టౌన్ ఫస్ట్ వచ్చినటువంటి విద్యార్థిని కొండా శ్రీరమ్య కి 10,000 రూపాయలు నగదు బహుమతిని అందజేసి శాలువాతో సత్కరించారు. ఆయా సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు కూడా ప్రత్యేకమైన బహుమతులను ఎమ్మెల్యే రాజగోపాల్ చేతుల మీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో పట్టణ



10వ వార్డ్ కౌన్సిలర్ కన్నెబోయిన రామలక్ష్మి, పెనుగంచిప్రోలు శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం ఉత్సవ కమిటీ చైర్మన్ చుంచు రమేష్, మాజీ కౌన్సిలర్ కాకులపాటి కృష్ణమోహన్, కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కిడ్నీ వ్యాధి సమస్య శాశ్వత పరిష్కారం వైపు అడుగులు వేస్తున్నాం

- బాధితులకు నెఫ్రాలజిస్టు సేవలను అందుబాటులోకి తీసుకొచ్చాం
- వ్యాధి బాధితులకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నాం..
- 624 మందికి మెరుగైన పౌష్టికాహారపు కిట్లను అందిస్తున్నాం..
- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, ఎంపీ కేశినేని శివనాథ్



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
జిల్లాలోని తిరువూరు నియోజకవర్గంలోని తిరువూరు, ఎ.కొండూరు, గంపలగూడెం పరిసర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధిని శాశ్వతంగా నివారించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందని, జనవరి మాసాంతం నాటికి కృష్ణా జలాలను అందుబాటులోకి తీసుకురానున్నామని, వ్యాధిగ్రస్తులను గుర్తించి నెఫ్రాలజిస్టు సేవల ద్వారా మెరుగైన వైద్య సేవలందించడంతో పాటు పౌష్టికాహారపు కిట్లను పంపిణి చేస్తున్నామని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ (చిన్ని) తెలిపారు. జిల్లాలో తిరువూరు నియోజకవర్గం పరిధిలోని ఎ.కొండూరు పరిసర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న రోగులకు కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో పౌష్టిహారం కిట్ల పంపిణీ కార్యక్రమాన్ని ఎ.కొండూరు మండలం, జిల్లా పరిషత్ పాఠశాలలో కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, పార్లమెంటు సభ్యులు కేశినేని శివనాథ్ ప్రారంభించి పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తిరువూరు నియోజకవర్గంలోని ఎ.కొండూరు పరిసర ప్రాంతాల్లో కిడ్నీ వ్యాధి సమ స్యను శాశ్వతంగా పరిష్కరించేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో చర్యలు తీసుకోవడం జరిగింద న్నారు. ఇందులో భాగంగా కృష్ణా జలాలను ప్రజలకు అందుబాటు లోకి తీసుకొచ్చి స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు చేపట్టిన ప్రాజెక్టు పనులు పూర్తయ్యాయని.. జనవరి మాసాంతానికి కృష్ణా జలాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు.

కృష్ణా జలాల సరఫరాకు సంబంధించి కొండపల్లి రైల్వేగేటు వద్ద ఏర్పడిన లీకేజ్ సమస్య, ఇతర ప్రాంతాల్లో మరమ్మత్తుల పనులకు రూ. 350 కోట్లు అదనపు నిధులతో పనులు శరవ ేగంతో జరుగుతున్నాయని.. పనులను పూర్తిచేసి జనవరి చివరినాటికి ప్రతిఇంటికీ కృష్ణా జలాలను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. నెఫ్రాలజిస్టు సేవలను మరింత విస్తృతం చేశామని.. మెరుగైన వైద్య సహాయంతో పాటు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వ్యాధి లక్షణాలతో ఉన్నవారిని గుర్తించి వైద్య పరీక్షలు నిర్వహించేం దుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేశామన్నారు. ప్రభుత్వం తీసుకున్న చర్యలకు ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. ముఖ్యంగా గిరిజనుల్లో వారి ఆహారపు అలవాట్లలో మార్పులు, క్రమశిక్షణాయుత జీవనశైలిని అలవరుచుకోవాలని కోరారు. కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11 రకాలతో కూడిన పౌష్టికాహార కిట్లను ప్రతినెలా వ్యాధిగ్రస్తులకు అందించి, తద్వారా వ్యాధి తీవ్రతను తగ్గించేందుకు ముందుకు రావడం అభినందనీయమని తెలిపారు. ఎ.కొండూరు పరిసర ప్రాంతంలో ప్రస్తుతం 23 మంది కిడ్నీ వ్యాధిగ్రస్తులకు డయాలసిస్ సేవలు అందిస్తున్నామని సీరం క్రియాటిన్ 2 శాతంతో 175 మంది, 1.5 శాతంతో 81 మంది చికిత్స పొందుతున్నారని, వ్యాధిగ్రస్తులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు స్పష్టమైన ఆదేశాలిచ్చినట్లు జిల్లా కలెక్టర్ లక్ష్మీశ వివరించారు.ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని) మాట్లాడుతూ ఎంతోకాలంగా కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న ఎ.కొండూరు పరిసర ప్రాంత ప్రజలకు త్వరలో పరిష్కార మార్గం లభించనుందన్నారు.

ఇందుకోసం కృష్ణాజలాల పంపిణీకి సంబంధించిన పనులు పూర్తయ్యాయని.. ఈ మాసాంతానికి స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు అధికారులు కృషిచేస్తున్నారన్నారు. చిరకాల సమస్య అయిన గంపలగూడెం మండలం, కట్టలేరుపై వంతెన నిర్మాణం పనులను ఈ ఏడాది ఏప్రిల్ నెలలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటున్నామని... ఇందుకు సంబంధించిన డీపీఆర్‌లు పూర్తయ్యాయన్నారు. సాగర జలాలను అందుబాటులోకి తీసుకొచ్చేందుకు గతంలో తమ ప్రభుత్వం చింతలపూడి పిట్టవానిపాలెం ఎత్తిపోతల పథకాలను శ్రీకారంచుట్టడం జరిగిందని.. గత ప్రభుత్వం వాటిని పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. తిరిగి మళ్లీ పనులు పూర్తిచేసి సాగర జలాలను అందుబాటులోకి తీసుకొస్తామని తెలిపారు. తిరువూరులో నవోదయ పాఠశాల నుత్వరలో ప్రారంభించేందుకు కృషిచేస్తామన్నారు. ఇబ్రహీంపట్నం నుంచి తిరువూరు వరకు జాతీయ రహదారిపై సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. తిరువూరు మున్సిపాలిటీ పరిధిలో తాగునీటి సరఫరా వ్యవస్థను మెరుగుపరిచేందుకు రూ. 140 కోట్లు మంజూరయ్యాయని.. త్వరలో పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు.

తిరువూరు నియోజకవర్గం పరిధిలో రోడ్ల అభివృద్ధికి రూ. 32 కోట్లు ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, పనులు పూర్తిచేయడం ద్వారా రోడ్లను అభివృద్ధి చేయనున్నట్లు కేశినేని శివనాథ్ తెలిపారు.కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిడ్నీ వ్యాధిగ్రస్తులకు 11 రకాల పౌష్టికా హారంతో కూడిన కిట్లను తయారుచేసి ప్రతినెలా సుమారు 650 మందికి పంపిణీ చేయనున్నామన్నారు. ఇందుకోసం ప్రతి గ్రామంలోనూ ముగ్గురు సభ్యులతో కమిటీని ఏర్పాటుచేసి ప్రతినెలా ప్రభుత్వం ఎలా అయితే పింఛను పంపిణీ చేస్తుందో అదే విధంగా ప్రతి వ్యాధిగ్రస్తుని ఇంటికి వెళ్లి పౌష్టికాహార కిట్లను పంచి, వారి ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో భాగస్వామ్యం కల్పించనున్నామన్నారు.కార్యక్రమంలో తిరువూరు ఆర్‌డీవో కె.మాధురి, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, ఆర్‌డబ్ల్యూఎస్ ఎస్ఈ తిరుమల కుమార్, స్థానిక తహసీల్దార్ అరవింద్, ఎంపీడీవో డి.శ్రీనివాసరావు, స్థానిక నాయకులు ఎ.రమేష్ రెడ్డి, బి.పీక్లా నాయక్, భీమా నాయక్, రాంప్రసాద్‌రెడ్డి, పి.శ్రీనివాస్‌రావు, చెరుకూరి రాజేశ్వరావు, ఆర్.వీరారెడ్డి, ఆర్.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో దుర్గగుడిలో వరుసగా అపచారాలు

❖ శ్రీ చక్ర నవార్చనలో ఎందుకు ఆవు పాలకు బదులుగా టెట్రా ప్యాకెట్లు తెచ్చారు ❖ అమ్మవారి ఆలయ పవిత్రతను దిగజారుస్తున్న దుర్గగుడి అధికారులు ❖ వరుస అపచారాలపై ఈవో సమాధానం చెప్పాలి ❖ దేవాదాయ శాఖ కమిషనర్ గా ఐఏఎస్ ని నియమించాలి

దేవస్థానానికి టెట్రా ప్యాకెట్లు సప్లై చేసే కాంట్రాక్టర్ ఎవరు ❖ ఆయన కీ కమిషనర్ కి వున్నా సంబంధం ఏమిటి ❖ దుర్గగుడిలో జరుగు తున్న వరుసపచారాలపై ప్రభుత్వ పెద్దలు స్పందించాలి ❖ దుర్గా ఘాట్లో జల్లు స్థానం తొలగించి నదీ స్థానం ఏర్పాటు చేయాలి - కామరాజ్ హరీష్



ప్రజాభూమి ప్రతినిధి విజయవాడ
దుర్గగుడిలో వరసగా జరుగుతున్న అపచారాలపై స్పందిస్తూ ఎన్టీఆర్ జిల్లా వైఎస్ఆర్సిపి అధికార ప్రతినిధి కామరాజ్ హరీష్ కుమార్ శనివారం నాడు ఒక ప్రకటన విడుదల చేశారు ఈ సందర్భంగా హరీష్ మాట్లాడుతూరాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక,విజయవాడలో పేరుగాంచినటువంటి రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల్లో ఒక దేవాలయమైనటువంటి శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో వరుసగా అపచారాలు జరుగుతూ ఉన్నాయన్నారు. మొన్న అమ్మవారికి భవానీలు సమర్పించేటువంటి బంధాలల్లో ఈవో గారు,అదేవిధంగా పాలక మండలి చైర్మన్ గారు చేతులు పెట్టి దాంట్లో ఉన్న అమ్మవారికి సమర్పించేటువంటి పూజా సామా న్లు తీయడం బాధాకరం అన్నారు. వెనువెంటనే మరి వేలాది లడ్డూలు మిగిలిపోయి ఆ లడ్డూ ల్ని భక్తులకు పంచుతున్నాం అని చెప్పే మరి ఆ లడ్డూలు కూడా బూజు పట్టేసినటువంటి పరిస్థితిని చూసాం అన్నారు.మరి నిన్నటి రోజున హిందువులు ఎంతో పవిత్రంగా చేసుకునేటు వంటి శ్రీ చక్ర నవార్చనకి వాడాల్సినటువంటి ఆవు పాలు టెట్రా ప్యాకెట్ తేవడమేంటని ప్రశ్నించారు. అమ్మవారి పవిత్రతను,అమ్మవారి యొక్క దేవస్థాన పవిత్రతను కాపాడాల్సినటు వంటి ఈవో సీనా నాయక్ గారు ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.వైదిక కమిటీ ఏం చేస్తుంద న్నారు. టెట్రా ప్యాకెట్ ఆవు పాలు తేవడం వల్ల మరి అమ్మవారి శ్రీ చక్ర నవార్చన కార్యక్రమం కూడా ఒక అరగంట లేటుగా పూజా కార్యక్రమం ప్రారంభమైనటువంటి పరిస్థితి కూడా చూసామన్నారు. మరి దేవాలయానికి టెట్రా ప్యాకెట్లు సప్లై చేస్తున్నటువంటి కాంట్రాక్టర్ ఎవరు ఆయనకి దేవాలయ శాఖ కమిషనర్ కి ఉన్నటువంటి సంబంధం ఏమిటో తెలియపరచాలని డిమాండ్ చేశారు.వరుసగా అమ్మవారి దేవాలయంలో ఇటువంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయన్నారు.దేవాలయంలో ప్రసాదం కౌంటర్ వద్ద షాక్ కొడుతుందంటే మరి ఈవో గాని అధికారులు గాని ఎంత నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారో దేవస్థానంలో దీనిబట్టి అర్థమవుతా ఉందన్నారు.ప్రసాదం కొనుక్కునే దగ్గరికి వెళ్తుంటే షాక్ కొడుతున్నటువంటి వైనాన్ని కూడా మనం చూస్తా ఉన్నామన్నారు.అంటే అమ్మవారి గుడికి వచ్చేటువంటి భక్తుల పట్ల గాని,అమ్మవా రికి చేసేటువంటి పూజల పట్ల గాని ఈఓ బాధ్యత లేదన్నారు.ఎందుకని నిన్న శ్రీ చక్ర నవార్చనలో ఆవు పాలతో జరగాల్సినటువంటి అభిషేకానికి పాలు తేకుండా టెట్రా ప్యాకెట్ పాలు ఎందుకు తెచ్చారో దీని మీద ఆలయ ఈవో వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు.మొన్న చూసాం అమ్మవారికి నివేదన సమయంలో మరి కరెంటు బిల్లు కట్టలేదని మరి గంటలపాటు కరెంటుని నిలిపి వేసినటువంటి సందర్భం చూసామన్నారు.వరుసగా ఇప్పుడున్న టువంటి ఈవో ఎప్పుడైతే వచ్చారో అప్పటి నుంచి ఈ వరుస కథనాలు జరుగుతూనే ఉన్నాయన్నారు.అంటే అమ్మవారి మీద, అమ్మవారి పవిత్రతను కాపాడేటువంటి విధానం ఈఓ గారికి విలువ లేదన్నది అర్థమవుతుందన్నారు.

కేవలం కాంట్రాక్టర్లకి కొమ్ము కాయడం కోసమే పని చేస్తున్నారన్నారు. మీకు సపోర్టుగా పాలకమండలి చైర్మన్ గారు పని చేస్తున్నారా అని ప్రశ్నించారు.వృధాగా లక్ష నుంచి లక్షా ఎనభై వేల రూపాయల వరకు కరెంటు బిల్లు కడుతూ దుర్గా ఘాట్ లో జల్లు స్నానాలు పెట్టారు.ఎంతోమంది భక్తులు అమ్మవారి గుడికి వచ్చిన వారు నదీ స్నానం చేసి అమ్మవారి గుడికి వద్దామనుకుంటూ ఉంటారు.ఆ జల్లు స్నానాలు తీయండి మొర్రో అని చెప్పేసి ఎంతోమంది భక్తులు Iదాని మీద మిమ్మల్ని విన్నవించుకున్నటువంటి పరిస్థితి కూడా ఉంది. కానీ ఆ జల్లు స్నానాలు అలా కొనసాగిస్తూనే ఉంటారు. అంటే అమ్మవారికి గుడికి వచ్చేటువంటి భక్తులకి నదీ స్నానం కూడా కల్పించలేనటువంటి దౌర్భాగ్య పరిస్థితిలో మరి దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థాన అధికారులు పని చేస్తున్నారన్నారు.అంటే హిందువులంటే ఈ కూటమి ప్రభుత్వంలో మీకు చులకనగా కనబడుతున్నారా అని ప్రశ్నించారు.హిందూ దేవాలయాలపైన దాడులు విపరీ తంగా పెరిగిపోయాయన్నారు.దుర్గామల్లేశ్వర స్వామి వారి దేవస్థానంలో ఇటువంటి ఇన్ని అపచారాలు జరిగినా ప్రభుత్వం ఎందుకు స్పందించట్లేదో ప్రభుత్వం పెద్దలు సమాధానం చెప్పాలన్నారు.దాని వెనక ఉన్నటువంటి దాగున్న రహస్యం ఏంటి తెలపాలన్నారు.ఇప్పటికి వచ్చి దేవాదాయ ధర్మాదాయ శాఖకు సంబంధించినటువంటి కమిషనర్ పదవిని ఎందుకని ఒక ఐఏఎస్ ను కేటాయించలేకపోయారు అని ప్రశ్నించారు.అంటే ఈ రాష్ట్రంలో ఐఏఎస్ ల కొరత ఉందా అని ప్రశ్నించారు. ఒక నాన్ ఐఏఎస్ కేడర్ రామచంద్రమోహన్ గారిని మరి కమిషనర్ గా కొనసాగించడం వెనుక ఉన్నటువంటి దాగున్న రహస్యం ఏంటో ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు.దేవాలయాల పైన,దేవాలయాల పరిరక్షణ గురించి మేము గళం విప్పుతూనే ఉంటాం అని తెలిపారు.అమ్మవారి దేవస్థానానికి సంబంధించినటువంటి పవిత్రతను దిగజార్చవద్దని ఈ సందర్భంగా తెలియజేస్తున్నట్లు తెలిపారు.

## మైనర్లకు వాహనాలను నడపటానికి ఇస్తే ప్రమాదం జరిగితే పెద్దలే శిక్షార్హులౌతారు

-జగ్గయ్యపేటలో జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలలో

యం వి ఐ యంవియన్ నారాయణ రాజు

జగ్గయ్యపేట, ప్రజాభూమి ప్రతినిధి
మైనర్లకు వాహనాలను ఇవ్వరాదని మైనర్లు వాహనాలను స్పీడుగా నడిపేటప్పుడు ప్రమాదాల జరిగితే వారికి వాహన ఇచ్చిన వారే శిక్షార్హులవుతారని ఎం వి ఐ. ఎం వి ఎన్ నారాయణ రాజు అన్నారు.జగ్గయ్యపేట రవాణా శాఖ ఆధ్వర్యంలో 37 వ జాతీయ రోడ్డు భద్రతా వారోత్సవాల జగ్గయ్యపేట పట్టణం, చిల్లకల్లు కేంద్రం గా ప్రచారాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ యంవియన్ నారాయణ రాజు మాట్లాడుతూ ద్విచక్ర వాహనాలను నడిపేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలన్నారు.వాహనాలకి సంబంధించిన కాగితాలన్ని ఫోర్స్ లో ఉండేలా చూసుకోవాలని, డ్రైవింగ్ చేసే వారికి తప్పని సరిగ లైసెన్స్ ఉండాలన్నారు.మైనర్లకి వాహనాలను ఇవ్వదని,మైనర్లు వాహనాలను స్పీడ్ గా నడిపేటప్పుడు ప్రమాదాలు జరిగితే, వారికి వాహనం ఇచ్చిన వారే శిక్షార్హులన్నారు.ఆటో నడిపే వారు తప్పని సరిగా కాకి చొక్కాను వేసుకొని అన్ని కాగితాలను,ఫోర్స్ లో ఫిట్నెస్ ఉంచుకోవాలన్నారు.కార్లు నడిపే వారు తప్పని సరిగా సీట్ బెల్ట్ పెట్టుకోవాలన్నారు.ప్రమా దాలు నివారించడానికి తప్పని సరిగా ట్రాఫిక్ నిబంధనలను పాటించి,సేఫ్టీగా ఇంటికి చేరుకో వాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మోటర్ వెహికల్ కార్యాలయ సిబ్బంది,ప్రజలు పాల్గొన్నారు.



# రహదారి బంగ్లా నుండి ఉప్పలపాడు పెట్రోల్ బంక్ వరకు ఇరువైపుల రోడ్లు ఆక్రమణ!

- మురుగు నీటిలోనే కామవరపుకోట !
- 30 ఏళ్ల నిరీక్షణ.. మురుగులోనే కామవరపుకోట జీవనం!
- అధికారుల నిర్లక్ష్యానికి ప్రజల బలి – రోడ్లపైనే ప్రవహిస్తున్న మురుగు!

**ప్రజా భూమి ప్రతినిధి–కామవరపుకోట**

పాలకులు మారుతున్నా, ప్రభుత్వాలు మారుతున్నా కామవరపుకోట ప్రజల కష్టాలు మాత్రం తీరడం లేదు. ఏలూరు జిల్లా కామవరపుకోట మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుంచి చెక్‌పోస్ట్ వరకు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం అధికారుల ఘోర నిర్లక్ష్యనికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా, సంబంధిత శాఖాధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్ల ఆక్రములతో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వాడకం మీరే రోడ్డుపైన వెళుతూ అందరి పైన బురద నీరు పడుతుంది. దుర్గంధ భరితంతో ప్రయాణాలు కూడా మానివేసిన సందర్భంగా అనేకం ఉన్నాయి.

**పాలన వైఫల్యానికి సాక్ష్యం**

గ్రామంలోని మురుగునీరు బయటకు వెళ్లే దారి లేక నేరుగా రోడ్డుపైకి వదలాల్సిన దుస్థితి నెలకొంది. ఇది పాలనా యంత్రాంగం యొక్క వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది.ప్రమాదాల నిలయంగా రహదారి: రోజూ రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీటి వల్ల ద్విచక్ర వాహనదారులు, పాదచారులు నరకయాతన అనుభవిస్తున్నారు. బురదలో జారిపడి అనేక మంది ప్రమాదాలకు గురవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు.

**గుంతలమయమైన రోడ్లు**

నిత్యం నీరు నిలవ ఉండటంతో కోట్ల రూపాయలతో వేసిన రహదారి కాస్తా గుంతలమయమై భీతిని గొల్పుతోంది.

**ముప్పై ఏళ్ల ఆవేదన**

ఇది నిన్నటి సమస్య కాదు.. గత 30 ఏళ్లుగా ప్రజలు మొరపెట్టుకుంటున్నా అధికార యంత్రాంగం కన్నెత్తి చూడకపోవడం దారుణమని గ్రామస్తులు మండిపడుతున్నారు. "డ్రైనేజీ పనులకు నిధులు లేవా? లేక మా కష్టాలు మీకు కనిపించడం లేదా?" అని స్థానికులు అధికారులను నిలదీస్తున్నారు.



**తక్షణమే స్పందించాలి**

ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించి కామవరపుకోటలో శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే గ్రామస్తులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు.

## ఎన్నారై కళాశాలలో సంక్రాంతి సంబరాలు



**ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి గ్రామ సమీపంలోని ఎన్‌ఆర్‌ఐ ఇంజనీరింగ్ కళాశాలలో మకర సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఏలూరు ఆర్‌టీఓ ఎస్. బాలేందు శేఖర్, అగిరిపల్లి మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణా వేనీ, అన్నపూర్ణ హాజరై విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రత, హెల్మెట్ వినియోగం, డ్రైవింగ్ లైసెన్స్ ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ రావి వెంకట్ రావు, సీఈఓ ఎం. తేజ సాయి, ప్రిన్సిపాల్ సి. నాగ భాస్కర్, డైరెక్టర్ జి. సాంబ శివ రావు పాల్గొని సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. రంగవల్లులు, సంప్రదాయ వస్త్రధారణ, భోగి పండుగ విశేషాలు, సంప్రదాయ ఆటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. చివరగా కళాశాల యాజమాన్యం అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ కార్యక్రమం విజయవంతంగా ముగిసిందని తెలిపింది.

## అక్రమ మద్యం నియంత్రణకు విస్తృత తనిఖీలు



**ప్రజా భూమి ప్రతినిధి–ఆగిరిపల్లి**

ఏలూరు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఇతర రాష్ట్రాల నుండి నూజివీడు, అగిరిపల్లి, ముసునూరు, చాట్రాయ్ మండలాలకు ప్రజల రాకపోకలు పెరిగిన నేపథ్యంలో అక్రమ మద్యం రవాణా, నిల్వలు, విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేక బృందాలతో విస్తృత తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా చేపట్టిన చర్యల వివరాలను నూజివీడు ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో వెల్లడించారు. ఇతర రాష్ట్రాల నుంచి మద్యం తీసుకురావడం నిషేధమని, ఒక్క సీసా ఉన్నా చట్టపరమైన చర్యలు తప్పవని ప్రజలకు హెచ్చరించారు. రాష్ట్రంలో లైసెన్సు ఉన్న దుకాణాల్లోనే మద్యం అందుబాటులో ఉందని స్పష్టం చేశారు. అనంతరం నూజివీడు పట్టణ పరిధిలో కార్లు, పార్సెల్ వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు.

## అంగన్వాడి కేంద్రాల్లో టీకా సేవల పరిశీలన



**ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**

ఆగిరిపల్లి మండల పరిధిలోని ఆడవినెక్కలం--1 అంబేద్కర్ కాలనీ మరియు ఆడవినెక్కలం--2 హరిజనవాడ అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహిస్తున్న టీకాల కార్యక్రమాలను సందర్శించిన ఏలూరు జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ శోభ . గర్భిణులు, చిన్నారులకు అందిస్తున్న టీకాల సేవల అమలు, టీకాల భద్రపరచడం, రికార్డుల నిర్వహణ వంటి అంశాలను పరిశీలించి తగిన సూచనలు చేశారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి కుటుంబ రిజిస్టర్లు, సిబ్బంది హాజరు వివరాలను తనిఖీ చేశారు. పెండింగ్‌లో ఉన్న ఆన్‌లైన్ సేవలను త్వరితగతిన పూర్తి చేయాలని, ముఖ్యంగా 18 ఏళ్ల లోపు యువత, గర్భిణులు మరియు ప్రసూతి అనంతరం మహిళలకు సంబంధించిన ఆరోగ్య గుర్తింపు సంఖ్యల నమోదు పూర్తిచేయాలని సిబ్బందికి సూచించారు. ప్రజలకు సమయానుకూలంగా నాణ్యమైన ఆరోగ్య సేవలు అందేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## పోలీస్ ఆధ్వర్యంలో వాలీబాల్ టోర్నమెంట్ ప్రారంభం



**ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**

సంక్రాంతి పండగ సందర్భంగా పోలీస్ శాఖ వారు ఏర్పాటు చేసినటువంటి వాలీబాల్ టోర్నమెంట్ను ప్రారంభోత్సవ కార్యక్రమం శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఎస్సై నవీన్ కుమార్ మాట్లాడుతూ, సాంప్రదాయ క్రీడలు యువతను సన్మార్గం వైపు మళ్ళిస్తాయని, జూదాలకు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటారని పేర్కొన్నారు. ఆ ఉద్దేశంతోనే పోలీస్ శాఖ ఈ క్రీడా పోటీలను నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా రానున్న సంక్రాంతి పండుగను పురస్కరించుకొని యువత కోడిపందాలు జోధాల వైపుకు వెళ్లి ఆర్థికంగా ఆరోగ్యపరంగా నష్టపోకూడదని పేర్కొన్నారు. అతిక్రమించి ఎవరైనా ఆ వైపు వెళ్తే చట్టపరమైన చర్యలకు బాధ్యులు కావలసి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు అమరవరపు అశోక్, సీనియర్ నాయకులు శాఖమూరి సంజీవులు, కరటూరి రాధాకృష్ణ, కట్టం రాంబాబు, పసుపులేటి లక్ష్మయ్య, నూపా శ్రీరాములు, పెంటారావు, చాపర్ల శ్రీను, కుకునూరు రాంబాబు, సత్తిబాబు, సలీం,అనిల్, దొరబాబు, పాయం రమేష్ పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలో అక్రమాలకు పాల్పడిన అధికారులు... మాటు వేసి పట్టుకున్న జనసైనికులు



**ప్రజాభూమి ప్రతినిధి – వేలేరుపాడు**

వేలేరుపాడు మండలంలోని శివకాశి పురం బాలికల ఆశ్రమ పాఠశాలలో నిర్వాహకులే చోరులుగా మారి, పిల్లలకు అందాల్సిన తినుబండారాలను అర్ధరాత్రి చాటుమాటుగా అక్రమంగా తరలిస్తుండగా మాటు వేసి కాపు కాశి పట్టుకొన్న జన సైనికులు అధికారులకు అప్పగించిన సంఘటన శనివారం జరిగింది. ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు పండుగ సెలవులకు శుక్రవారం సాయంత్రం వారి వారి గృహాలకు తరలివెల్లగా అదే అదునుగా భావించిన అధికారులు రెండు కార్లు పురమాయించుకొని అందులో బియ్యం నూనె గుడ్లు తదితర తినుబండారాలను క్వింటాళ్లలో తరలించే ప్రయత్నం చేశారు. ఈ విషయం గమనించిన జన సైనికులు కాపు కాశి పట్టుకొని అధికారులకు అప్పగించడంతో వారు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. అక్రమాకులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఎస్టి కమిషన్ నెంబర్ కాకి లక్ష్మ. శివకాశీపురం బాలికల ఉన్నత పాఠశాలలో అక్రమ బియ్యం వివిధ రకాల సామాగ్రి తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్టీ కమిషన్ నెంబర్ కాకి లక్ష్మ ప్రభుత్వానికి సిఫారస్ చేశారు. ఏలూరు జిల్లా వేలేరుపాడు మండలం కాశీపురం గ్రామంలోని బాలికల ఉన్నత పాఠశాల హాస్టల్ పరిధిలో జరిగిన ,అక్రమ కార్యకలాపం తీవ్ర కలకలం రేపింది. పాఠశాల ప్రాంగణం నుంచి రాత్రి వేళ అక్రమంగా బియ్యం, రైసు గుడ్లు, నూనె తదితర సరుకులు రవాణా చేస్తున్న కారును పట్టుకొని తనిఖీ చేయగా సుమారు నాలుగు క్వింటాళ్ల రైస్ గుడ్లు, నూనెతో పాటు ఇతర ప్రభుత్వ సరుకులు అక్రమంగా తరలిస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయమై హాస్టల్ వార్డెన్ భూక్య పోచమ్మని ప్రశ్నించగా, తనకు ఈ వ్యవహారంపై ఏమీ తెలియదని సమాధానం ఇవ్వడం అనుమానాలకు దారితీసింది. దీంతో జనసేన నాయకులు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వగా, వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి సీజ్ చేయడం జరిగింది. అనంతరం సీజ్ చేసిన సరుకులను సంబంధిత సివిల్ సప్లై అధికారులకు అప్పగించారు. ఈ ఘటనపై సమాచారం అందుకున్న ఏపీ ఎస్టీ కమిషన్ సభ్యురాలు కాకి లక్ష్మ స్వయంగా సంఘటన స్థలానికి చేరుకుని విస్తృతంగా విచారణ చేపట్టారు. పాఠశాల హాస్టల్ నిర్వహణలో తీవ్రమైన నిర్లక్ష్యం, బాధ్యతారాహిత్యం ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించిన కమిషన, వార్డెన్‌తో పాటు హై స్కూల్ హెచ్‌ఎమ్‌ను సస్పెండ్ చేయాలని ఉన్నతాధికారులకు సిఫార్సు చేశారు. ప్రభుత్వం బాలికల సంక్షమం కోసం కేటాయించిన సరుకులను అక్రమంగా తరలించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆమె పేర్కొన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. ఈ ఘటనతో ప్రభుత్వ హాస్టళ్లలో పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాల్సిన అవసరం స్పష్టమైందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## గర్భిణీ స్త్రీలకు. టీబీ వ్యాధిగ్రస్తులకు పోషకాహారం అందించుట అభినందనీయం

### డిప్యూటీ ఎంపీడీవో.టీ. మూర్తి బాబు

**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ ఎం. నవ్య జీవన్ ఆధ్వర్యంలో టిబి ముక్తి భారత్ కార్యక్రమంలో భాగంగా రోటరీ క్లబ్ ఆఫ్ పాలకొల్లు అధ్యక్షులు నిక్షయ మిత్ర డాక్టర్ కోసూరి రామకృష్ణ ఆనందరాజు మరియు రోటరీ క్లబ్ సభ్యులు సహకారంతో 20 మంది టీబీ మందులు వాడు వారికి పోషకాహారం కిట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డిప్యూటీ ఎంపీడీవో తాళ్ల మూర్తి బాబు మాట్లాడుతూ 20 మంది టీబీ మందులు వాడు వారికీ. అలాగే ప్రధానమంత్రి సురక్షత మాతృత్వ అభియాన్ కార్యక్రమంలో 35మంది గర్భిణీ స్త్రీలకు ప్రతినెల పోషకాహారం కిట్లు అందించుటలో రోటరీ సేవలు అభినందనీయమని అన్నారు.. డాక్టర్ నవ్య జీవన్ మాట్లాడుతూ లంకలకోడేరు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో క్షయ వ్యాధి లక్షణాలు గల వారిని గుర్తించి వారికి టీబీ యూనిట్ నందు పరీక్షలు చేయించి వ్యాధి నిర్ధారణ అయిన వారికి ఆరు నెలలకు మందులు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని. వాటితో పాటు నెలకు వెయ్యి రూపాయలు చొప్పున ఇవ్వడం జరుగుతుందని. ఈ మందులను



ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని తెలియజేశారు. అలాగే ప్రతి నెల 35 మంది గర్భిణీ స్త్రీలకు అన్ని పరీక్షలు చేసి సలహాలు సూచనలు ఇస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రోటరీ అధ్యక్షులు కోసూరి రామకృష్ణ ఆనందరాజు. రోటరీ కార్యదర్శి పోతబత్తుల సత్యనారాయణ. కోశాధికారి గన్న బత్తుల శ్రీనివాస్ రావు. పంచాయతీ కార్యదర్శి రాజేష్ కుమార్.ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు. పి హెచ్ ఎన్ పి. ఎలిజిబెత్. సీనియర్ అసిస్టెంట్ రమేష్ బాబు.ఫార్మసిస్ట్ పీవీ స్వామి. ఎస్ టి ఎస్ కే. సత్తిబాబు. సూపర్వైజర్ జి ఉదయ చందర్. ఎస్.కె అమలేశ్వర రావు. స్టాఫ్ నర్స్ లు ముత్యవల్లి. సౌజన్య. ప్రియాంక. ఎల్ టి లు కే వరప్రసాద్. సిహెచ్ ప్రసాద్ లు. ఏఎన్ఎంలు. హెల్త్ అసిస్టెంట్లు. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## జై భీమ్ యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేత



**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**

జై భీమ్ యువసేన ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రమం తప్పకుండా ప్రతి నెల చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగాలి లిఈ 2026 జనవరి నెలలియలమంచిలి మండలం, దొడ్డిపట్ల గ్రామపంచాయతీ బండి వారి గొట్టు గ్రామానికి చెందిన గెద్దడ రాజేష్ వయసు 28. నవంబర్ 30వ తేదీన గ్రామస్తులు చాలామంది కలిసి గుడికి వెళ్లి వచ్చే దారిలో ప్రమాదవశాత్తు మినీ వ్యాన్ బోల్తా పడి గెద్దాడ రాజేష్ అక్కడక్కడే మృతి చెంది యున్నాడు. అతనికి ఇద్దరు పిల్లలు . అబ్బాయి వయసు 10. పాప వయసు 8 . అతి చిన్న వయసులోనే భర్తను పోగొట్టుకున్న భార్య చాలా వేదనలో ఉంది. భర్త సంపాదన మీదే కుటుంబం ఆధారపడి ఉన్నది ఇప్పుడు భర్త లేకపోవడంతో దిక్కుతోచని స్థితిలో ఉంది ఆ కుటుంబం. మన జై భీమ్ యువసేన ఫౌండేషన్ ద్వారా సహాయం చేయమని అడగడం జరిగింది . ఈనెల విరాళంలో 17వేల రూపాయలు . ఈరోజు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జై భీమ్ యువసేన ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు గెద్దం సునీల్ గవాస్కర్ మాట్లాడుతూ కష్టాల్లో ఉన్న వాళ్ళను గుర్తించి ప్రతి నెల రెండు కుటుంబాలకి సహాయం చేస్తున్న పౌండేషన్ సభ్యులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. భర్తను పోగొట్టుకుని ఉన్న భార్యకు, తండ్రినీ పోగొట్టుకున్న పిల్లలకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత రాయపూడి భవాని ప్రసాద్ గారు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు చేస్తున్న అందరిని అభినందించారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ బుద్ధ యువజన గ్రామ సంఘం మాజీ ఉపాధ్యక్షులు కొంబత్తుల చిన్న వెంకటేశ్వర్లు, ఫౌండేషన్ సెక్రటరీ గడ్డం సందీప్,కొంబత్తుల వరప్రసాద్, పుల్లూరు నాగరత్నం, చిరంజీవి గెద్దం సుమంత్ కుమార్ మొదలైన వారు పాల్గొన్నారు

## సంక్రాంతి పండుగ వేళ కోడి పందేలపై పోలీసుల హెచ్చరిక



**ప్రజా భూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**

రానున్న సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని కోడి పందేలు, పేకాట వంటి అక్రమ జూద క్రీడలను అరికట్టేందుకు పోలీస్ శాఖ చర్యలు చేపట్టింది. ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎన్.వి. ప్రసాద్ ఆదేశాల మేరకు, ఆగిరిపల్లి మండలం చొప్పారమెట్ల గ్రామంలో కోడి పందేలు నిర్వహించే అవకాశం ఉన్న ప్రాంతాల్లో నూజివీడు రూరల్ ఇన్‌స్పెక్టర్ కె. రామకృష్ణ ఆధ్వర్యంలో, ఆగిరిపల్లి ఎస్ఐ శుభశేఖర్ తన సిబ్బందితో కలిసి హెచ్చరిక బ్యానర్లు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పండుగ పేరుతో కోడి పందేలు, పేకాటలు నిర్వహించడం చట్టరీత్యా నేరమని, ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎవరైనా అక్రమ జూద క్రీడలు నిర్వహిస్తున్నారని తెలిసిన వెంటనే డయల్ 112 లేదా 9440796444 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చినవారివివరాలు గోప్యంగా ఉంచుతామనిపోలీసులు తెలిపారు.

## రోటరీ సేవలు అభినందనీయం : డీఎస్పీ ప్రసాద్



**ప్రజాభూమిప్రతినిధి – ఆగిరిపల్లి**

రోటరీ క్లబ్ ద్వారా చేపడుతున్న సామాజిక సేవలు అభినందనీయమని నూజివీడు డీఎస్పీ కె.వి.వి.ఎస్.?న్. ప్రసాద్ అన్నారు. శనివారం నూజివీడు రోటరీ ఆడిటోరియంలో రోటరీ క్లబ్ ఆఫ్ నూజివీడు మామిడి టౌన్ ఆధ్వర్యంలో, రోటరీ క్లబ్ ఆఫ్ ఖమ్మం సహకారంతో 40 మందికి కృత్రిమ కాళ్లు అందజేశారు. అలాగే నూజివీడు ఏరియా ఆసుపత్రికి స్టీల్ కుర్చీలు, ట్రై సైకిల్, వీల్‌చైర్లు అందించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న డీఎస్పీ ప్రసాద్ మాట్లాడుతూ, కృత్రిమ కాళ్లు అందించడం ద్వారా దివ్యాంగులకు కొత్త జీవితం లభిస్తుందన్నారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ సభ్యులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ కె. పీరయ్య, రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ డా. వై. కల్యాణ్ చక్రవర్తి, రోటరీ ప్రతినిధులు, సభ్యులు పాల్గొన్నారు.

## యువత చెడు వ్యసనాల బారిన పడకుండా క్రీడల పోటీలు

### మండల తెలుగు రైతు అధ్యక్షుడు అంజిబాబు



**ప్రజాభూమి ప్రతినిధి – పాలకొల్లు**

సంక్రాంతి సెలవల్లో యువత చెడు వ్యసనాల బారిన పడకుండా ఉండేందుకే అడవిపాలెం గ్రామంలో కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఎలమంచిలి మండలం తెలుగు రైతు అధ్యక్షుడు చెరుకూరి రామాంజనేయులు (అంజిబాబు) తెలిపారు. అడవి పాలెం గ్రామంలో కబడ్డీ పోటీలు నిర్వహిస్తున్న నేపథ్యంలో పాలకొల్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోడి విజయభాస్కర్ సమక్షంలో అంజిబాబు మాట్లాడారు. మంత్రి నిమ్మల రామానాయుడు నేతృత్వంలో ఆయన స్ఫూర్తితోనే కబడి పోటీలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నాలుగు దశాబ్దాలు క్రితం వరకు గ్రామంలో పెద్దలు కబడ్డీ పోటీలు నిర్వహించేవారు అని ఆయన వివరించారు. కబడ్డీ పోటీల్లో ప్రథమ బహుమతి రూ. 50 వేలు దాతల సహకారంతో ఇస్తున్నట్టు తెలిపారు. పోటీలు నిర్వహణకు సహకారం అందిస్తున్న బహుమతి ప్రధాని దాతలకు ఈ సందర్భంగా ఆయన కృతజ్ఞతలు తెలిపారు. కొడవటి వరబాబు, కాపిసెట్టి ప్రసాద్ నాయుడు, విగ్నేశ్వర రావు, తదితరులు పాల్గొన్నారు.

## స్వయం విశ్లేషణతో లక్ష్య సాధన



**ప్రజాభూమి ప్రతినిధి – ఆగిరిపల్లి**

స్వయం విశ్లేషణ ద్వారా విద్యార్థులు తమ లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ లయన్ ఏ. కోటిరెడ్డి తెలిపారు. ఆగిరిపల్లి మండలం కోటపల్లి గ్రామంలోని హీల్ పారడైజ్ స్కూల్‌లో పదవ, ఇంటర్మీడియట్ విద్యార్థులకు నిర్వహించిన కెరీర్ గైడెన్స్ సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు తమ ఆసక్తులు, నైపుణ్యాలు, బలాలు--బలహీనతలను గుర్తించి అవసరమైన కోర్సులు, నైపుణ్యాలపై అవగాహన పెంపొందించుకుని భవిష్యత్‌లో డిమాండ్ ఉన్న వృత్తులను లక్ష్యంగా పెట్టుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హీల్ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు డా. కోనేరు సత్య ప్రసాద్, సీఈఓ కూరపాటి అజయ్ కుమార్, ప్రిన్సిపాల్ యార్లగడ్డ లతా చౌదరి, వైస్ ప్రిన్సిపాల్ మిక్కిలినేని హరీష్ పాల్గొన్నారు.

ప్రజాభూమి
కాకినాడ, తూర్పుగోదావరి 5
ఆదివారం 11, జనవరి 2026

# తెలుగు వారికి పెద్ద పండుగ సంక్రాంతి

- ఆత్రేయపురం ఉత్సవంతో కోనసీమ కీర్తి దశ దశలా వ్యాప్తి.
- టూరిజం అభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న కూటమి ప్రభుత్వం.
- మహాత్మా గాంధీ జూనియర్ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాల్లో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.





ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

ఆత్రేయపురం – దేశంలో, ప్రపంచంలో ఎక్కడెక్కడో స్థిరపడి ఉన్నా కుటుంబ సభ్యులు అందరూ ఒక చోట చేరి జరుపుకునే పండుగ సంక్రాంతి అని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మహాత్మా గాంధీ జూనియర్ కళాశాలలో శనివారం జరిగిన సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఆత్రేయపురం వైభవాన్ని ప్రపంచవ్యాప్తం చేయడానికి కృషి చేస్తున్నామన్నారు. ఆదివారం నుంచి ఆత్రేయపురంలో జరగనున్న సంక్రాంతి ఉత్సవం గురించి మాట్లాడుతూ కోనసీమను పర్యాటకంగా అభివృద్ధి చేయడానికి ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. పవిత్రమైన గోదారమ్మపై సర్ ఆర్థర్ కాటన్ మహాశయుడు ఆనకట్ట కట్టి నీటి పారుదల వ్యవస్థ ఏర్పాటు చేసారు కాబట్టే మన రైతులు పంటలు పండించి మనం అన్నం తినగలుగుతున్నామని, మహనీయుడు కాటన్ చేసిన సేవలను విద్యార్థులకు గుర్తు చేశారు. ఆయన పేరు మీద జరుగుతున్న ఈ పోటీలతో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటుతాయన్నారు. ఆదివారం ఈత పోటీలు, రంగవల్లుల పోటీలు ప్రారంభం కానున్నాయన్నారు. ఎల్లుండి డ్రాగన్ పడవల పోటీలు జరగనున్నాయన్నారు. లొల్ల లాకుల దగ్గర ఫుడ్ ఫెస్టివల్ జరగనుందన్నారు. ఆత్రేయపురం తాడిపూడి వారధి వద్ద ఉత్సవాలు ప్రారంభమై మూడు రోజుల పాటు ఉత్సవం జరగనుందన్నారు. మహాత్మా గాంధీ జూనియర్ కళాశాల ప్రాంగణం అనేక పోటీలకు వేదిక కానున్నదని తెలిపారు. ఆత్రేయపురం పూతరేకు అంటే ప్రపంచ ప్రసిద్ధి చెందిందన్నారు. అలాగే ఆత్రేయపురం ఉత్సవం కూడా అందరూ చెప్పుకునేలా ఉంటుందన్నారు. శతమానం భవతి హీరో శర్వానంద్ రానున్నారని తెలిపారు. స్పీడ్ బోటులు నేడు రాబోతున్నాయని, రేపు వాటర్ బైక్ లు ప్రారంభం కాబోతున్నాయని అన్నారు. లొల్ల లాకుల వద్ద వాటర్ ఫౌంటైన్ లు చూడబోతున్నారని, డ్రోన్ షో జరగనుందన్నారు. వాడపల్లి వెంకన్న కీర్తి దశదిశలా వెలుగొందుతున్న రీతిలో ఇక్కడ ప్రజలు అభివృద్ధి చెందే విధంగా చేస్తున్నామన్నారు. ప్రధాని మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో ఎన్డీఏ కూటమి ప్రజలు ఏది కోరుకుంటున్నారో అది చేస్తున్న ప్రభుత్వమన్నారు. అందరూ ఉత్సవాలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వాడపల్లి దేవస్థానం చైర్మన్ ముదునూరి వెంకటరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, కొసంపూడి రామకృష్ణరాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు నియోజవర్గ సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తా..

జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొంగూరు నారాయణ



ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ

కాకినాడలో జిల్లా అభివృద్ధిపై సమీక్ష సమావేశం ఇంచార్జి మంత్రి పొంగూరు నారాయణ శనివారం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న జిల్లాలోని ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలతో కలిసి ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్తిపాడు శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా జిల్లా ఇంచార్జి మంత్రి నారాయణ ని కలిసి నియోజకవర్గంలోని ప్రధాన సమస్యలైన రమణయ్యపేట జె.అన్నవరం రహదారి నిర్మాణము, ఏలేశ్వరం – అప్పన్నపాలెం బ్రిడ్జి నిర్మాణం అంతే కాక నియోజకవర్గం లోని అనేక సమస్యల పై వినతిపత్రం అందించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించ వలసినదిగా కోరారు. ఇంచార్జ్ మంత్రి వంగూరు నారాయణ ప్రత్తిపాడు నియోజకవర్గంలో ఉన్న సమస్యలను ప్రతిదీ ఎమ్మెల్యే సత్య ప్రభ రాజాని అడిగి తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు అందుకు సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే సత్య ప్రభ ఈ సందర్భంగా స్థానిక విలేకరులకు తెలిపారు.

## మినీ అంగన్వాడీ టీచర్లు కి మెయిన్ అంగన్వాడి టీచర్లుగా పదోన్నతి పత్రాలను అందజేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల



ప్రజా భూమి ప్రతినిధి–ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం, పెద శంకర్లపూడిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజాని మర్యాద పూర్వకంగా అంగన్వాడీ శనివారం కలిశారు. ప్రత్తిపాడు మండలంలోని తోట పల్లి, కె. బౌరువాక, కె.అచ్చంపేట మరియు ఏలేశ్వరం మండలంలోని మార్కండేయపురం గ్రామాల లోని మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ అంగన్వాడీ కేంద్రాలుగా అప్ గ్రేడ్ చేయడంతో ప్రస్తుతమున్న మినీ అంగన్వాడీ టీచర్లను మెయిన్ అంగన్వాడీ టీచర్లుగా పదోన్నతి నియామక పత్రాలను ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా వారికీ అందించారు. ఈ సందర్భంగా శంఖవరం సిడిపిఓ అంగన్వాడీ కార్యకర్తలు ఆమెకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ అధికారిణి అంగన్వాడీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మతాల మధ్య చిచ్చు పెట్టాలని చూసే శక్తుల పట్ల అప్రమత్తత అవసరం

- శాంతి భద్రతల పరిరక్షణలో రాజీపడొద్దు
- కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్





ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ

శాంతి భద్రతల పరిరక్షణ వ్యవహారంలో కఠినంగా వ్యవహరించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచించారు. లా అండ్ ఆర్డర్ నిర్వహణ పకడ్బందీగా ఉంటూ నిబంధనలు కచ్చితంగా అమలు చేయాలని ఉల్లంఘనలకు పాల్పడే వారు ఎంతటి వారైనా ఉపేక్షించవద్దని తెలిపారు. కులాల మధ్య మతాల మధ్య చిచ్చుపెట్టాలని చూసే శక్తుల పట్ల అప్రమత్తతతో వ్యవహరించాలని స్పష్టం చేశారు. నిబంధనలకు అనుగుణంగా పని చేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని చెప్పారు. శనివారం మధ్యాహ్నం కాకినాడ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. కమాండ్ కంట్రోల్ రూం, ఆఫీసర్స్ జిమ్ తదితర విభాగాలను పరిశీలించారు. కమాండ్ కంట్రోల్ రూంలో డయల్ 100 పనితీరుపై ఆరా తీశారు. అత్యవసర పరిస్థితుల్లో బాధితులు ఫోన్ చేసినప్పుడు సాంకేతికత సాయంతో వారి లొకేషన్ ఎలా గుర్తిస్తారౌదగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ సిబ్బందికి సమాచారం ఎలా చేరవేస్తారు.తదితర అంశాలను పోలీస్ అధికారులు పవన్ కళ్యాణ్ కి వివరించారు. స్నేహపూర్వక సేవలు అందిస్తూ పోలీస్ వ్యవస్థను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు కృషి చేయాలని ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ సూచించారు.ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ బిందు మాధవ్,జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్ పలువురు పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

## కోట్లాది రూపాయలు వెచ్చించి పేదలకు సహాయం చేస్తున్న కూటమి ప్రభుత్వం

- వైద్య ఖర్చులు భారమైన ప్రతి కుటుంబాన్ని ఆదుకునేందుకు కృషి చేస్తున్నాం...
- 32 మంది లబ్ధిదారులకు 29,07,845 లక్షల రూపాయలు సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే గోరంట్ల...



ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

కోట్లాది రూపాయలు వెచ్చించి పేదలకు సహాయం చేసేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు. శనివారం ఉదయం గోరంట్ల వారి కార్యాలయం నందు రూరల్ నియోజకవర్గానికి చెందిన 32 మంది లబ్ధిదారులకు 29,07,845 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ వైద్య ఖర్చులు భారమైన ప్రతి కుటుంబాన్ని ఆదుకునేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ఉదారంగా వ్యవహరిస్తూ రాష్ట్రవ్యాప్తంగా కోట్లాది రూపాయలు పేదలకు అందిస్తున్నారని తెలిపారు. కూటమి ప్రభుత్వం విద్య వైద్య విధానాలలో అనేక నూతన మార్పులతో ముందుకు వెళుతుందని ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరే విధంగా సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. రూరల్ నియోజకవర్గం లో ఇప్పటి వరకు 307 మంది లబ్ధిదారులకు 3,28,78,104 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి అందించామని వైద్య ఖర్చులు పెనుభారమై ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న అనేక కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతో భరోసా కల్పిస్తుందని అత్యవసర వైద్య సేవలకు కూడా ఎల్ఓసి రూపంలో తక్షణమే వారికి కావలసిన నిధులు మంజూరు చేస్తున్నారని తెలిపారు. పేదల పట్ల ఇంత ఉదారంగా సహాయాన్ని అందిస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కి ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి మంత్రి నారా లోకేష్ కి కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏ.ఎం.సీ చైర్మన్ మార్ని వాసుదేవ్ రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్ రాష్ట్ర టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు ఏఎంసీ వైస్ చైర్మన్ బోడపాటి గోపి డైరెక్టర్ కర్రీ అప్పలస్వామి గంగిన హనుమంతరావు పిన్నమ్మరెడ్డి ఈశ్వరుడు కురుకూరి కిషోర్ దండమూడి ప్రసాద్ అడ్డాల శ్రీను, దండమూడి తేజ ఉండవల్లి బంగార్రాజు తాడేపల్లి నాగరాజు పిల్ల తనూజ మట్ట శ్రీను కామినేని భాస్కర్ బొప్పన నాగేశ్వరరావు గారపాటి అమర్నాథ్ మర్రెడ్డి రమేష్ నాగిరెడ్డి రామకృష్ణ వాసంశెట్టి నాగబాబు భీమరశెట్టి రమేష్ సురపరెడ్డి జానకి రామయ్య పుక్కళ్ళ రాజు నిచ్చెన కోళ్ల సత్తిబాబు శీలం గోవిందు రొంపిచర్ల అంటూని వరగోగుల వెంకటేశ్వరరావు సత్తి వెంకటగిరి ఎమ్మెస్సార్ శ్రీను లాజర్ తదితరులు పాల్గొన్నారు.

## కరిబండి కళాశాలలో సంక్రాంతి సంబరాలు

ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

భారత దేశ సాంస్కృతి, సాంప్రదాయాలు తరవాతి తరాలు కి తెలియ చేయాలనే ఉద్దేశ్యతో తమ కరిబండి కళాశాలలో సంక్రాంతి వేడుకలు, ముగ్గుల పోటీలు, వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని కరిబండి కళాశాల డైరెక్టర్ త్రినాథ్ స్వామి పేర్కొన్నారు. కళాశాల కరెస్పాండెంట్ కరిబండి గనిరాజు, రామకృష్ణ సర్వారాయుడు విద్యార్థులకు సంక్రాతి శుభాకాంక్షలు తెలిపారు. సాయి స్ఫూర్తి ఆస్పత్రి, సర్వరాయ సుగర్స్ కోకో కోలా కంపెనీలు సహకారం తో ప్రయిజ్ లు అంధ చేశారు. శనివారం వాలీబాల్, క్రికెట్, షెటిల్ బ్యాడ్మింటన్ సంక్రాంతి ముగ్గుల పోటీల విజేతలకు బహుమతులు అంది చే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమం లో ప్రిన్సిపాల్ మురళి, మాధవరావు, సిబ్బంది, సాయి స్ఫూర్తి సి.ఈ.ఓ గూడా విజయరాజు, ఎం.డి ఎల్.సుధీర్, డా.మౌనిక, తదితరులు, సర్వారాయ సుగర్స్ ప్రతినిధి వి.శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందమే నిజమైన సంక్రాంతి...

- లబ్ధిదారులకు టిడ్కో గృహాలు మంజూరు పత్రాలు పంపిణీ...
- పేదలకు మరెన్నో సంక్షమ పథకాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి...
- బొమ్మూరు టిడ్కో గృహాల వద్ద సంక్రాంతి సంబరాలు కార్యక్రమంలో పాల్గొన్న...
- ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి



ప్రజా భూమి ప్రతినిధి–రాజమహేంద్రవరం

ప్రతి పేదవాడి కళ్ళల్లో ఆనందమే నిజమైన సంక్రాంతి అని పేదలకు మరెన్నో సంక్షమ పథకాలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని రూరల్ శాసనసభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి పేర్కొన్నారు.శనివారం రూరల్ మండలం బొమ్మూరు గ్రామం టిడ్కో గృహాల వద్ద ఏపీ టిడ్కో మరియు మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మన ఇల్లు మన సంక్రాంతి అనే కార్యక్రమానికి ఎమ్మెల్యే గోరంట్ల బుచ్చయ్య చౌదరి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆ సందర్భంగా ఎమ్మెల్యే గోరంట్ల మాట్లాడుతూ తెలుగు వారందరికీ అతి పెద్ద పండుగ సంక్రాంతి అని రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని రాష్ట్రం అభివృద్ధి పథంలో ఇంకా వేగంగా ముందుకు సాగాలని కోరుకుంటున్నాను అని అన్నారు. గత ప్రభుత్వం టిట్కో గృహాల వద్ద కనీస మౌలిక సదుపాయాలు కల్పించకుండా లబ్ధిదారులకు అందించకుండా రంగులు మాత్రం వేసి వదిలేశారని అన్నారు. రూరల్ మండలానికి సంబంధించి బొమ్మూరు సింహా చల నగర్ తొర్రేడు హుకుంపేట డి.బ్లాక్ ధవలేశ్వరం వడ్డెర కాలనీ నామవరం నందు 6304 టిట్కో గృహాలు నిర్మించడం జరిగిందని, ఒక్కొక్కటిగా మౌలిక సదుపా యాలు కల్పిస్తూ పెండింగ్ పనులు పూర్తి చేస్తూ లబ్ధిదారులకు గృహాలను అందించడం జరుగుతుందని తెలిపారు. పనులు పూర్తి అయిన కొన్ని గృహాలను మంజూరు పత్రాలతో లబ్ధిదారులకు అందించారు. అనంతరం సంక్రాంతి సంబరాల్లో భాగంగా వివిధ పోటీ ల్లో పాల్గొని విజయం సాధించిన వారికి బహు మతులు అందించారు. ఈ కార్యక్రమంలో రూరల్ మండల తెదేపా అధ్యక్షులు మత్సేటి ప్రసాద్ టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ వాసిరెడ్డి రాంబాబు రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి మజ్జి పద్మావతి కుమ్మరి శాలివాహన కార్పొరేషన్ డైరెక్టర్లు పండూరి అప్పారావు దాలిపర్తి వేమన డైరెక్టర్ యానాపు యేసు పుక్కళ్ల రాజు తలారి మూర్తి ఆళ్ల ఆనందరావు టిట్కో మరియు మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురం భాష్యం స్కూల్లో సంక్రాంతి సంబరాలు



ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమజిల్లా అమలాపురం భాష్యం స్కూల్లో సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. కోనసీమ శాఖ జోనల్ ఇంచార్జ్ జవ్వాది వెంకట శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. స్కూల్లో విద్యార్థులు వేసిన రంగవల్లులు, బోగిమంటలు, బొమ్మలకొలువు చూస్తుంటే స్కూల్ సంక్రాంతి శోభతో పూర్తిగా నిండిపోయింది. విద్యార్థులు వివిధ వేషాధారణలతో చూపరులకు కనువిందు చేశారు. గాలిపటాలను ఎగరేస్తూ విద్యార్థులు తెగ సంబరపడిపోయారు. ఈ సంబరాల్లో ప్రిన్సిపల్ సిహెచ్ రవి, చాంప్స్ ఇంచార్జ్ కె నాగ శ్రీ, కె రాజేశ్వరి ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యా బాల మందిర్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు




ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

కొత్తపేట – డా.బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట మండలం కొత్తపేటలోని విద్యా బాల మందిర్ హైస్కూల్‌లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ రామోజు అనురాధ మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. విద్యార్థినీ విద్యార్థులు సంప్రదాయ వస్త్రాలు ధరించి పండుగ వాతావరణాన్ని సృష్టించారు. పాఠశాల ప్రాంగణం అంతా రంగవల్లులు, గొబ్బెమ్మలతో అలంకరించగా, అందులో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. సంక్రాంతి సంప్రదాయ పాటలకు విద్యార్థులు నృత్యాలు, కోలాటాలు చేసి ప్రేక్షకులను అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నూకపేయి శివరత్నం, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సంబరాలను విజయవంతం చేశారు.

## స్పీడ్ బోట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట



ఆత్రేయపురం – ఆత్రేయపురం సంక్రాంతి ఉత్సవాల్లో భాగంగా లొల్ల లాకుల వద్ద ఏర్పాటు చేసి న స్పీడ్ బోట్లను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా లొల్ల లాకుల నుంచి తాడిపూడి వారధి వరకు ఎమ్మెల్యే స్వయంగా స్పీడ్ బోట్‌లో ప్రయాణిస్తూ సందడి చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ఈ ఉత్సవాలు కేరళ తరహాలో పర్యాటకాభివృద్ధికి దోహదపడతాయని ఎమ్మెల్యే తెలిపారు. పడవల పోటీలు ఎప్పుడు ప్రారంభమవుతాయా అనే ఉత్సుకతను రేకెత్తించేలా స్పీడ్ బోట్ ప్రయాణం ఆద్యంతం ఆసక్తికరంగా సాగిందని ఆయన వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో ముదునూరి వెంకటరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, కొసంపూడి రామకృష్ణరాజు తదితరులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.ద

## శ్రీ విజేతలో ఘనంగా సంక్రాంతి సంబరాలు.




ప్రజాభూమి ప్రతినిధి–తాళ్లపూడి

తాళ్లపూడి శ్రీ విజేత హై స్కూల్ నందు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ సంప్రదాయ దుస్తులు ధరించి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. పిల్లలు రంగవల్లుల పోటీలో ఉత్సాహం గా పాల్గొన్నారు. 5 వ తరగతి విద్యార్థి తేజష్ హరిదాసుని గా వేషం ధరించి అలరించాడు. పాఠశాల ప్రాంగణం మొత్తం మామిడి తోరణాల, అరటి చెట్లు, చెరుకు గడలతో అలకరించి బోగి మంటలు, సంక్రాంతి పాటలతో విద్యార్థులు సంతోషంగా గడిపారు. అనంతరం విద్యార్థుల చే ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు ఆకర్షనీయంగా ఉంది. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు డా ప్రమోద్, అధ్యాపక బృందం విద్యార్థులు పాల్గొన్నారు.

## గుండెపోటుతో కలెక్టరేట్ ఉద్యోగిని బి.పద్మావతి మృతి

ప్రజా భూమి ప్రతినిధి–కాకినాడ



కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సబార్డినేట్గా పనిచేస్తున్న బొక్కా పద్మావతి (51) శనివారం తెల్లవారు జామున గుండెపోటుతో మృతి చెందారు. శుక్రవారం కలెక్టరేట్లో విధులను ముగించుకుని వెళ్ళగా అర్ధరాత్రి గుండెల్లో నొప్పి రావడంతో కుటుంబ సభ్యులు ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. కొద్దిసేపటికి ఆమె మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారని కుటుంబ సభ్యులు తెలిపారు. ఏపీఎస్పీ దగ్గర్లో నివాసం ఉంటున్న పద్మావతికి ఇద్దరు కుమారులు ఒక కుమార్తె ఉన్నారు ఆమె మృతి పట్ల కలెక్టరేట్ సిబ్బంది తీవ్ర విచారం వ్యక్తం చేశారు.

# ముదిగుబ్బలో జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

• ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించిన అధికారులు • రోడ్డు భద్రతపై ప్రజా చైతన్య ర్యాలీ
• గోల్డెన్ అవర్ ప్రాధాన్యతపై ప్రజలకు అవగాహన కల్పించిన వరప్రసాద్

ప్రజాభూమి, ముదిగుబ్బ





జాతీయ రహదారి భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా శనివారం ముదిగుబ్బలో రవాణా శాఖ, ముదిగుబ్బ పోలీసులు సంయుక్తంగా విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. రహదారి ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన ఈ కార్యక్రమాలు ప్రజల నుంచి విశేష స్పందన పొందాయి. ఈ సందర్భంగా కదిరి మోటార్ వాహన తనిఖీ అధికారి వరప్రసాద్ ఆధ్వర్యంలో ఆటోలు, మ్యాజిక్ వాహనాలు, ఇతర రవాణా వాహనాల డ్రైవర్లు, యజమానులతో కలిసి హైస్కూల్ సర్కిల్ నుంచి ఎన్టీఆర్ సర్కిల్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో పాల్గొన్న వాహనదారులు రోడ్డు భద్రతా నినాదాలు చేస్తూ ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యతను ప్రజలకు చాటిచెప్పారు. ర్యాలీ అనంతరం బస్టాండ్ ప్రాంతంలో మానవహారంగా ఏర్పడి రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా కదిరి మోటార్ వాహన తనిఖీ ఇన్స్పెక్టర్ వరప్రసాద్ మాట్లాడుతూ... ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నియమాలను తెలుసుకొని కచ్చితంగా పాటించాల్సిన బాధ్యత ఉందన్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో అధిక వేగం, నిర్లక్ష్యం కారణంగా ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని, హెల్మెట్, సీట్‌బెల్ట్ వినియోగం తప్పనిసరిగా ఉండాలన్నారు. “రహదారి భద్రత -- మన అందరి బాధ్యత” అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని వారు పేర్కొన్నారు. పాఠశాల బస్సులు నడిపే డ్రైవర్లు తప్పనిసరిగా మంచి నైపుణ్యం కలిగి ఉండాలని, విద్యార్థుల భద్రతపై ఎలాంటి నిర్లక్ష్యం తగదని స్పష్టం చేశారు. చట్టాలపై ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండి, చట్టాలను గౌరవించడం ద్వారానే ప్రమాదాలను తగ్గించగలమని తెలిపారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదాలు జరిగితే బాధితులను చూసి వెళ్లిపోకుండా వెంటనే సమీప ఆసుపత్రికి తరలించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిదని వివరించారు. ముఖ్యంగా “గోల్డెన్ అవరులో (ప్రమాదం జరిగిన మొదటి గంటలో) బాధితులను ఆసుపత్రికి చేర్చితే ప్రాణాలను కాపాడే అవకాశం ఎక్కువగా ఉంటుందని, అలా సహాయం చేసిన వారికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అందించే ప్రోత్సాహకాలను కూడా అధికారులు వివరించారు. ఈ కార్యక్రమాల ద్వారా ప్రజల్లో రోడ్డు భద్రతపై చైతన్యం పెంచి, ప్రమాదాలను గణనీయంగా తగ్గించడమే లక్ష్యమని అధికారులు తెలిపారు. ట్రాఫిక్ నియమాల పాటనతోనే సురక్షిత ప్రయాణం సాధ్యమవుతుందని, ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వారు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఏఎస్సై నాగభూషణం, హెడ్ కానిస్టేబుల్ సౌఖత్ వలి సిబ్బంది పాల్గొన్నారు.

# రాయలసీమ ఉద్యమకారునికి ఘన సన్మానం!

ప్రజాభూమి, అనంతపురం ప్రతినిధి



వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక ఆధ్వర్యంలో అనంతపురం నగరంలోని జి.ఆర్ ఫంక్షన్ హాల్లో, భూమన్ కరుణాకర్ రెడ్డి ప్రచురించిన ఇమాం ప్రస్థానం పుస్తక ఆవిష్కరణ ఇమామ్ దంపతులకు ఘన సన్మానం జరిగింది. పుస్తకావిష్కరణను వై.విశ్వేశ్వర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే



ఆవిష్కరించగా, వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధి వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీ రమణ, జిల్లా అధ్యక్షులు జి నారాయణరెడ్డి, ఉపాధ్యక్షులు కృష్ణ, నాయకత్వంలో ఘన సన్మానం చేశారు. ఈ సందర్భంగా నేడు కూటమి ప్రభుత్వం రాయలసీమను నిర్లక్ష్యం చేస్తున్న కారణంగా గతంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి, ఎం.వి. రమణారెడ్డి, మైసూరా రెడ్డి, నాయకత్వంలో నిర్వహించిన పోతిరెడ్డిపాడు పాదయాత్ర తరహాలో రాయలసీమ మహాసభ ను అనంతపురంలో నిర్వహించాలని, అలాగే అత్యంత కరువు పీడిత ప్రాంతమైన అనంతపురం జిల్లా పేద ప్రజలకు అండగా నిలబడిన ఆర్డిటికి ఎఫ్ సి ఆర్ ఏ ను పునరుద్ధరిఘచాలని తీర్మానించడం జరిగిందన్నారు. లాంగ్ లీవ్ ఇమామ్, లాంగ్ లీవ్ ఇమామ్, వెనుకబడిన ప్రాంతాలను అభివృద్ధి చేయాలి మా వాటా మాకు ఇవ్వాలి నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ తలారి రంగయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు వై. మధుసూదన్ రెడ్డి, నగరపాలక సంస్థ మేయర్ వసీం సలీం, డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డి, ఎర్రి స్వామి రెడ్డి, వైయస్సార్సీపి పంచాయతీరాజ్ విభాగం రాష్ట్ర అధ్యక్షులు వెన్నపూస రవీంద్రారెడ్డి, బుక్కచెర్ల నల్లపురెడ్డి, మాజీ రజక కార్పొరేషన్ చైర్మన్ మీసాల రంగన్న, మాజీ యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్, ఆత్మా రామిరెడ్డి, ప్రముఖ రచయితలు బండి నారాయణస్వామి, శాంతి నారాయణ, అభ్యుదయ రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు ఈశ్వర్ రెడ్డి, ప్రముఖ న్యాయవాదులు ఉమాపతి, సత్యనారాయణ రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు ఆజాద్, కె పి కుమార్, సాంబి రెడ్డి, శాంత మూర్తి, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ గోవిందరాజులు, రెడ్స్ స్వచ్ఛంద సంస్థ సీఈవో భానూజ, కుల్లాయి స్వామి, ఎస్ టి, ఎస్ సి, జేఏసీ నాయకులు సాకే హరి, విద్యార్థి నాయకులు చంద్రశేఖర్ యాదవ్, మానవత సలీం మాలిక్, ఆలంబన జనార్ధన, కదలిక పత్రిక సంపాదకులు ఇమామ్ కుటుంబ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో సంక్రాంతి సంబరాలు

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణం కొత్తపేటలో గల శ్రీ ఉషోదయ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలను కన్నుల పండుగగా జరిగాయి. ముఖ్యఅతిథిగా



పాఠశాల కరస్పాండెంట్ చాంద్ భాషా పాల్గొన్నారు. సంక్రాంతి విశిష్టతను విద్యార్థులందరికీ కరస్పాండెంట్ చాంద్ భాషా చక్కగా వివరించారు. విద్యార్థులు రంగవల్లుల మధ్య రంగురంగుల ముగ్గులతో, రక రకాల పూలతో, గొబ్బెమ్మలు, అందంగా అలంకరించారు. పాఠశాల ఆవరణంలో విద్యార్థిని విద్యార్థులు ముగ్గుల పోటీలలో నిర్వహించారు. ముగ్గుల పోటీలలో సీనియర్స్ లో ప్రథమ బహుమతి కుసుమ, వర్షిత, ద్వితీయ బహుమతి లక్ష్మీదేవి, నందిని, తృతియ బహుమతి కీర్తన,యాస్మిన్, జూనియర్స్ లో మొదటి బహుమతి కీర్తన, కవిత, ద్వితీయ బహుమతి సాయివైష్ణవి, లోక్షిత, తృతీయ బహుమతి కారుణ్యారామ్, ఆదర్స్ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడమాస్టర్ పి. నాగ భూషణం, ఇంచార్జ్ బినోయ్ ఫ్రాన్సిస్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## అక్షర స్కూల్ లో ముందస్తు సంక్రాతి సంబరాలు

ప్రజాభూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని అక్షర స్కూల్ నందు ముందస్తు సంక్రాంతి సంబరాలు జరుపుకున్నారు. పాఠశాల ఆవరణమంతా రంగురంగుల ముగ్గులతో,



రక రకాల పూలతో, గొబ్బెమ్మలు అందంగా అలంకరించారు. విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో అందంగా మెరిసి పోయారు.. చిన్నపిల్లలకు భోగి పళ్ళు పోశారు. విద్యార్థులకు రంగవల్లుల పోటీ నిర్వహించారు. సంక్రాంతి విశిష్టతను పాఠశాల కరస్పాండెంట్ హెడ్మాస్టర్ ఆర్ జయరాం విద్యార్థులందరికీ చక్కగా వివరించారు. రంగవల్లుల మధ్య విద్యార్థుల నృత్యాలు హరిదాసు వేషధారణ అందరిని ఆకర్షింప చేశాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల హెడ్మాస్టర్ ఆర్. జయరాం, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు..

## “సంక్రాంతి సంబరాలు - క్రీడలతో సంప్రదాయ వేడుకలు” క్రీడా పోటీల పోస్టర్ లను విడుదల చేసిన ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి




జిల్లాలో క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న “సంక్రాంతి సంబరాలు – క్రీడలతో సంప్రదాయ వేడుకలు” క్రీడా పోటీలకు సంబంధించిన పోస్టర్‌ను ఇంచార్జి జిల్లా కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సంబంధిత అధికారులతో కలిసి నగరంలోని తన క్యాంపు కార్యాలయం నందు ఆదివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో క్రీడలను ప్రోత్సహించే దిశలో భాగంగా సంక్రాంతి సంబరాలు – క్రీడలతో సంప్రదాయ వేడుకలు” క్రీడా పోటీల ద్వారా యువతలో శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, సమన్వయ భావన పెంపొందించేలా చేపట్టడం జరుగుతుందని అన్నారు. ఈ క్రీడా పోటీలు సోమవారం ఉదయం 8.00 గంటల నుండి అనంతపురం జిల్లా పీటీసీ మైదానంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. పోటీల వివరాలు ఈ విధంగా ఉన్నాయి అన్నారు. తాడాట మహిళలకు, తొక్కుడు బిళ్ళ మహిళలకు, కర్రసాము పురుషులకు ఎడ్ల పెంకులాట–పురుషులకు తాడు లాగుడు పురుషులు / మహిళలకు గాలిపటాలు, పురుషులకు కావున జిల్లాలోని ఆసక్తి గల క్రీడాకారులు ప్రకటనలో పేర్కొన్న సూచనలను అనుసరించి పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఇతర వివరాలకు 08554-315632 నంబర్‌ను సంప్రదించవలసిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడా అభివృద్ధి అధికారిణి ఎస్.ఎమ్ మంజుల, జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బాలకొండయ్య, క్రీడా ప్రాధికార సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చట్టం ప్రకారమే భూ సేకరణ జరపాలి

### -ఆర్.డి.ఓ.కు విన్నవించిన రైతుసంఘం నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పరిశ్రమల స్థాపన కోసం హిందూపురం ప్రాంతంలోని మలుగూరు, బాలంపల్లి, చలివెందల పంచాయితీ గ్రామాలలో భూ సేకరణను చట్టం మేరకే నిర్వహించాలని రైతు సంఘం నాయకులు కోరారు. ఈ మేరకు శనివారం పెనుకొండ ఆర్.డి.ఓ. ఆనంద్ కుమార్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, భూ సేకరణ కోసం సచివాలయాలలో రెవెన్యూ అధికారులు నోటీసులు పెట్టడం భూ సేకరణ చట్టానికి విరుద్ధమని పేర్కొన్నారు. 2013 భూసేకరణ చట్టం ప్రకారం, భూ సేకరణ కార్యక్రమం చేపట్టాలని విజ్ఞప్తి చేశారు. గతంలో నోటీసులు జారీ చేసి నెల లోపల రైతులు తమ అభ్యంతరాలను తెలియజేశారని, పట్టా ఫారం, పట్టాదారు పాసుపుస్తకం, బ్యాంక్ ఖాతా తదితర వివరాలను హిందూపురం రెవెన్యూ కార్యాలయంలో తెలియజేయాలని నోటీసులు పెట్టడం జరిగిందన్నారు. అధికారులు తీసుకున్న చర్యలు భూసేకరణ చట్టానికి విరుద్ధమని, భూసేకరణ చట్టం ప్రకారం సామాజిక సర్వే నిర్వహించి గ్రామ సభలు జరిపి, ప్రజాభి ప్రాయ సేకరణ జరపాలని, ఇందుకు సంబంధించిన నోటీసులు ప్రతి రైతుకు ఇవ్వాలని, ప్రజాభిప్రాయం ప్రకారం భూ సేకరణ కార్యక్రమం చేపట్టాలని ఆర్డీఓ కోరారు. దీనిపై ఆర్డీవో స్పందిస్తూ భూసేకరణకు సంబంధించి గ్రామసభలు జరిపి, ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చిన్నారెడ్డి, రవీంద్రారెడ్డి ,జయరంగప్ప, శ్రీ రామరెడ్డి, రాజారెడ్డి, రైతు సంఘం నాయకులు సిద్ధారెడ్డి, చలపతి, జలసాధన సమితి నాయకులు గంగిరెడ్డి, తిప్పేస్వామి, ఓపిడిఆర్ నాయకులు శ్రీనివాసులు ఆయా రైతులు పాల్గొన్నారు.

# ధర్మవరం సంక్రాంతి సంబరాలకు సినీ నటుడు సాయి కుమార్, గజల్ శ్రీనివాస్ రాక

• సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్మవరంలో సంక్రాంతి సంబరాలు
•• మన సంస్కృతి -- మన భవిష్యత్ నినాదంతో ధర్మవరం లో ఘనంగా సంక్రాంతి సంబరాలు
• ధర్మవరంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు -- జనవరి 14,15 తేదీల్లో సాంస్కృతిక మహోత్సవం
• సినీ నటుడు సాయి కుమార్, గజల్ శ్రీనివాస్ తో సంక్రాంతి సంబరాలు మరింత ఆకర్షణగా

ప్రజా భూమి, ధర్మవరం



మన సంస్కృతి -- మన భవిష్యత్ అన్న సంకల్పంతో, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో ధర్మవరం పట్టణం కాలేజ్ గ్రౌండ్‌లో జనవరి 14 మరియు 15 తేదీల్లో నిర్వహించనున్న సంక్రాంతి సంబరాలు కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ నటుడు సాయి కుమార్, ప్రముఖ గాయకులు గజల్ శ్రీనివాస్, మరికొందరు ప్రముఖులు కూడా హాజరై ప్రజలను ఉత్సాహపరచనున్నారని మంత్రి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ వేడుకలో వీరు పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలవబోతుందన్నారు. ఈ సందర్భంగా గాలిపటాల పోటీలు, గోలీలు, బొంగరాలు వంటి సంప్రదాయ ఆటలు, జిల్లా కోడి ప్రదర్శనలు, గంగిరెద్దులు, హరిదాసు వంటి ప్రజా కళారూపాలు, ముగ్గుల పోటీలు, పల్లెటూరు ప్రత్యేక పిండి వంటల ప్రదర్శనలు నిర్వహించబడతాయని వివరించారు. ఈ అన్ని కార్యక్రమాలు నేటి తరానికి మన సంప్రదాయాల గొప్పతనాన్ని పరిచయం చేయడంతో పాటు గ్రామీణ కళాకారులు, క్రీడాకారులకు ప్రోత్సాహం అందించేలా రూపొందించబడినవని తెలిపారు. సంక్రాంతి సంబరాలు కేవలం పండుగగా మాత్రమే కాకుండా, మన సంస్కృతి, పరంపరలను రాబోయే తరాలకు అందించే ఒక సామాజిక బాధ్యతగా ఈ కార్యక్రమం నిర్వహించబడుతోందని ఆయన పేర్కొన్నారు. కావున ధర్మవరం పట్టణం మరియు నియోజకవర్గ ప్రజలందరూ కుటుంబ సభ్యులతో కలిసి ఈ సంక్రాంతి సంబరాలలో పాల్గొని ఈ మహత్తర సాంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, మన సంస్కృతి పరిరక్షణకు తమ వంతు సహకారం అందించాలని హరీష్ బాబు విజ్ఞప్తి చేశారు.

# ఆర్ఎస్ఎస్ భావజాలంతో పథకాల పేరు మార్పు

• కులమతాల నడుమ చిచ్చు పెడుతున్న బిజెపి ప్రభుత్వం
• రాష్ట్ర ప్రభుత్వాలపై అదనపు భారం
• శ్రీ సత్యసాయి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు షానవాజ్



ప్రజాభూమి, హిందూపురం టౌన్

ఆర్ఎస్ఎస్ భావజాలంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం పథకాల పేర్లు మార్చి చిచ్చు పెడుతోందని శ్రీ సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ షానవాజ్ అధ్యక్షులు పేర్కొన్నారు. గత 2005లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదలకు ఉపయోగపడే విధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని చట్టం రూపంలో తీసుకురావడం జరిగిందన్నారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం కూలీలకు ఉపాధి పనులను కల్పించడం హక్కుగా గ్రామీణ ఉపాధి పథకాన్ని రూపొందించడం జరిగిందన్నారు. అయితే అందుకు విరుద్ధంగా బిజెపి ప్రభుత్వం పథకం అమలులో మార్పు చేసిందన్నారు. దీనివల్ల రాష్ట్రాలపై 40 శాతం వరకు అదనపు భారం పడుతుందన్నారు. భారతదేశ స్వాతంత్రం కోసం పోరాడిన జాతిపిత మహాత్మా గాంధీ పేరును తొలగించి పథకాన్ని అమలు చేసేందుకు బిజెపి పూనుకోవడం తగదన్నారు. దీనిపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ నేతృత్వంలో దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. భారతదేశంలో నిరుపేదలు సొంత గ్రామాల నుండి ఇతర రాష్ట్రాలకు కూలి పనుల కోసం వలసలు వెళుతున్న క్రమంలో అప్పటి ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి గొప్ప ఆలోచన విధానంతో ఉపాధి హామీ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. అయితే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి ఆహార పథకాన్ని పేరు మార్పు చేస్తు ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. పథకాన్ని మరింత బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం నిర్వీర్యం చేసే విధంగా చర్యలు తీసుకోవడం శోచనీయమన్నారు. ఈ పథకాన్ని నిర్వీర్యం చేసిన కూటమి ప్రభుత్వంపై ప్రతి గ్రామ గ్రామాలకు వెళ్లి ప్రజలకు బలోపేతం చేసి పెద్ద ఎత్తున జిల్లా, మండలాలు, నియోజకవర్గాల స్థాయిలో కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నించే విధంగా ప్రజలను మమేకం చేస్తామని తెలిపారు. ప్రతియేటా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులో దాదాపు లక్షన్నర కోట్లు రూపాయలు ఈ పథకానికి వెచ్చిస్తున్న క్రమంలో ఈ పథకానికి తూట్లు పొడిచాలని ముఖ్య ఉద్దేశంతో లోటు బడ్జెట్ లో ఉన్న మన రాష్ట్రానికి 40% కేటాయించుకోవాలని తెలపడంతో రాష్ట్ర ఆర్థిక భారం పడి తీవ్ర నష్టం జరిగే అవకాశముందని తెలిపారు. ప్రజల బాగోగుల కోసం బిజెపి ప్రభుత్వం ఏమాత్రం కృషి చేయడం లేదన్నారు. చివరకు బిజెపి ప్రభుత్వ పథకాలకు సావర్కర్, గాడ్సేల పేర్లు పెట్టిన ఆశ్చర్య పోవాల్సిన పని లేదన్నారు. ఇప్పటికైనా బీజేపీ ప్రభుత్వం పేరు మార్పు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం తొలిసారిగా హిందూపురం కి వచ్చిన జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షానవాజ్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షాహిన్, శ్యామ్ కిరణ్, మధుసూదన్ రెడ్డి, సమీవుల్లా, జమీల్, యూనస్, ఆసీఫ్, అంజి తదితరులు పాల్గొన్నారు.

## జాతిపిత మూలాలను చెరేపే కుట్ర --బిజెపి చర్యలను నిరసిస్తూ గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ నిరసన


ప్రజాభూమి, హిందూపురం టౌన్



జాతిపిత మహాత్మా గాంధీ మూలాలను చెరిపేసే కుట్ర సాగుతోందని శ్రీ సత్యసాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షానవాజ్ ఆందోళన వ్యక్తం చేశారు. మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేస్తూ శనివారం స్థానిక గాంధీ విగ్రహం ముందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం డిసిసి అధ్యక్షులు మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన కోసం 2006 లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం అనంతపురం జిల్లాలో పథకాన్ని అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్, యూపీఏ చైర్ పర్సన్ సోనియా గాంధీ, ముఖ్యమంత్రి దివంగత మహానేత డా. వైఎస్ రాజశేఖర్ రెడ్డి కలిసి ప్రతిష్టాత్మకమైన ఈ పథకాన్ని ప్రారంభించారన్నారు. కేంద్రం 90 శాతం, 10 శాతం రాష్ట్ర ప్రభుత్వ వాటాతో ఉపాధి హామీ పథకం దిగ్విజయంగా కొనసాగిందన్నారు. అలాంటి పథకానికి పేరు మార్చి పథకాన్ని నీరుగార్చే కుట్ర చేస్తున్నారని మండిపడ్డారు. దేశం కోసం పోరాడిన మహాత్మా గాంధీ, జవహర్ లాల్ నెహ్రూ లను చరిత్ర నుండి తుడిచి వెయ్యడమే ధ్యేయంగా మోదీ నేతృత్వంలోని బీజేపీ పనిచేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా 100 రోజుల నుండి 120 రోజులకు పని దినాలు పెంచి రోజూ వారి వేతనం రూ.600 ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పుట్టపర్తి నియోజకవర్గం ఇంచార్జి దాదిరెడ్డి మధుసూదన్ రెడ్డి, కాంగ్రెస్ నేతలు సమద్ షాహీన్, శ్యాం కిరణ్, జమీల్, కాశీం, హనుమంతరాయప్ప, షఫీ, జియా, అంజి, సలాం, రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# న్యాయస్థానాలు -- ప్రజల ఆశా కిరణమా?

## - అభ్యుదయవేదిక కడప జిల్లా ఉపాధ్యక్షులు కుప్పం వాసుదేవాచారి



ప్రజాభూమి, (తొండూరు):
అన్యాయం ఎదురైనప్పుడు సామాన్యుడికి చివరి ఆశ న్యాయస్థానమే. ధనవంతుడైనా, పేదవాడైనా చట్టం ముందు అందరూ సమానమేనన్న నమ్మకమే ప్రజలను కోర్టుల దాకా తీసుకొస్తుంది. కానీ నేటి పరిస్థితుల్లో న్యాయానికి చేరుకునే మార్గం సులభంగా లేదు. ఆలస్యం, ఖర్చులు, అవినీతి ఆరోపణలు, వ్యవస్థ లోపాలు ప్రజల విశ్వాసాన్ని కుదిపేస్తున్నాయి. న్యాయస్థానం అంటే బాధితులకు ఆశ. అన్యాయం జరిగినప్పుడు చివరి ఆశగా సామాన్య ప్రజలు కోర్టుల తలుపు తడతారు. కానీ నేటి పరిస్థితుల్లో ఆ ఆశ క్రమంగా మసకబారుతోందనే భావన ప్రజల్లో పెరుగుతోంది. ఆలస్యమైన తీర్పులు, పెండింగ్ కేసులు, అవినీతి ఆరోపణలు, వ్యవస్థలోని లోపాలు న్యాయ వ్యవస్థపై విశ్వాసాన్ని దెబ్బతీస్తున్నాయి.

**ఆలస్యం -- న్యాయానికి అడ్డంకి**

దేశవ్యాప్తంగా లక్షలాది కేసులు సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉన్నాయి. చిన్న కేసు కూడా కోర్టుల్లో తిరుగుతూ ఏళ్ల పాటు సాగుతుంది. బాధితులు డబ్బు, సమయం, మానసిక శాంతిని కోల్పోతున్నారు.
"న్యాయం ఆలస్యం అయితే అది న్యాయం కాద"న్న మాట ఈ పరిస్థితికి అద్దం పడుతోంది.

**సామాన్యుడికి భారమైన న్యాయం**

న్యాయ పోరాటం అంటే న్యాయవాది ఫీజులు, కోర్టు ఖర్చులు, ప్రయాణ వ్యయాలు -- ఇవన్నీ సామాన్యుడికి భారంగా మారుతున్నాయి. ధనవంతులు, ప్రభావశీలులు తమ శక్తి, డబ్బుతో కేసులను లాగడం, తీర్పులను ప్రభావితం చేయడం జరుగుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**అవినీతి ఆరోపణలు**

కొన్ని చోట్ల న్యాయ వ్యవస్థలో అవినీతి ఉందన్న ఆరోపణలు ప్రజల నమ్మకాన్ని మరింత కుదిపేస్తున్నాయి. న్యాయం డబ్బుకు అమ్ముడుపోతుందన్న భావన కలిగితే, ప్రజాస్వామ్యానికి అది ప్రమాదకరం.

**న్యాయమూర్తుల నియామకాల్లో పారదర్శకత అవసరం**

న్యాయమూర్తుల నియామక ప్రక్రియపై కూడా ప్రశ్నలు తలెత్తుతున్నాయి.

**అర్హతే ప్రమాణమా?**

లేదా రాజకీయ, వ్యక్తిగత ప్రభావాలే పైచేయి సాధిస్తున్నాయా? ఈ సందేహాలకు స్పష్టమైన సమాధానాలు రావాలి. నియామకాల్లో పూర్తిస్థాయి పారదర్శకత ఉండాలి.

డిజిటల్ మార్పులతో వేగం న్యాయ వ్యవస్థను ఆధునికీకరించడవే కాలం కోరుతున్న అవసరం. ఈ-ఫైలింగ్, వీడియో కాన్ఫరెన్స్, డిజిటల్ రికార్డులు, ఆన్‌లైన్ విచారణలు వంటివి కేసుల వేగాన్ని పెంచగలవు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు కూడా న్యాయం సులభంగా అందుబాటులోకి వస్తుంది. సంస్కరణలే పరిష్కారం న్యాయ వ్యవస్థ బలోపేతానికి కేసుల వేగవంతమైన విచారణ న్యాయమూర్తుల నియామకాల్లో పారదర్శకత అవినీతి నివారణకు కఠిన చర్యలు డిజిటల్ వ్యవస్థల పూర్తి వినియోగం అత్యవసరం. న్యాయం అనేది కేవలం చట్ట పుస్తకాలలో ఉండే మాట కాదు -- అది ప్రజల జీవితాలను మార్చే శక్తి. బాధితుడికి సమయానికి, నిష్పక్షపాతంగా న్యాయం అందినప్పుడే న్యాయస్థానాలు నిజంగా ఆశా కిరణాలుగా మారుతాయి. ఆలస్యం, అవినీతి, వ్యవస్థ లోపాలు కొనసాగితే ప్రజల విశ్వాసం క్రమంగా క్షీణిస్తుంది. న్యాయ వ్యవస్థలో పారదర్శకత, వేగవంతమైన విచారణ, ఆధునిక సాంకేతిక వినియోగం, కఠిన నియమాలు అమలైతేనే ప్రజలకు న్యాయం నిజంగా అందుతుంది. అప్పుడే సామాన్యుడికి కోర్టు ఒక భయంకరమైన స్థలంగా కాకుండా, భద్రతనిచ్చే ఆశ్రయంగా మారుతుంది.

న్యాయం ప్రజల కోసం ఉండాలి -- శక్తివంతుల కోసం కాదు.
అప్పుడే న్యాయస్థానాలు నిజంగా ప్రజల ఆశా కిరణం అవుతాయి.

# ఇది ఒక భవనం మాత్రమే కాదు.. సేవలకు నిలయం

## రేపటి తరాలకు వెలిగించే సేవా దీపం -చిన్న సాయం సేవా స్వప్నానికి సహకారం

### సేవల ప్రయాణానికి చేయూతనిద్దాం

ప్రజాభూమి,పులివెందుల టౌన్
మూడు దశాబ్దాలుగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అనాధలు, అభాగ్యులు, ఆపన్నహస్తం కోరుకునే వారి జీవితాల్లో ఆశ వెలుగునిస్తోంది. సమాజం పట్టించుకోని అనేక సమస్యలకు ఈ సమితి తన సేవలతో పరిష్కార మార్గం చూపింది. నిరంతర సేవలే ధ్యేయంగా ముందుకు సాగుతున్న ఈ సంస్థకు ఇప్పుడు శాశ్వతమైన ఆశ్రయం అవసరమైంది. ఈ లక్ష్యంతో చేపట్టిన నూతన భవన సముదాయం నిర్మాణానికి కొంతమంది దాతలు ముందుకు వచ్చి చేయూతనిచ్చారు. వారి సహకారంతో భవనం ప్రస్తుతం 50 శాతం వరకు పూర్తయింది. అయితే మిగిలిన నిర్మాణం పూర్తి కావాలంటే ఇంకా మరిన్ని దాతల సహకారం అత్యవసరం. ఇది కేవలం ఒక భవనం కాదూ సేవలకు నిలయంగా మారే ఆశ్రమం. రేపటి తరాలకు సేవా దీపం వెలిగించే కేంద్రం. ఒక్కొక్కరి చిన్న సహాయం కలిసివస్తే, పెద్ద సేవా స్వప్నం సాకారం అవుతుంది. సమాజ శ్రేయస్సు కోరుకునే ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి స్నేహిత అమృత హస్తం సేవాసమితి



భవన నిర్మాణానికి చేయూత నిచ్చితే, సేవల ప్రయాణం మరింత బలంగా కొనసాగుతుంది.

**విరాళాల కోసం పిలుపు :** మూడు దశాబ్దాలుగా నిశ్శబ్దంగా సేవల దీపం వెలిగిస్తూ సమాజానికి అండగా నిలుస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితికి ఇప్పుడు మీ చేయూ త అవసరం. అనాధలు, అభాగ్యులు, ఆపన్నహస్తం కోరుకునే వారిని ఆదుకుంటూ సాగుతున్న ఈ సేవా ప్రయాణం నిరంతరం కొనసాగాలంటే, శాశ్వత సేవా కేంద్రంగా నిలిచే నూతన భవన సముదాయం అత్యవసరమైంది. ఇప్పటికే కొంతమంది దాతల సహకారంతో భవనం 50 శాతం వరకు పూర్తయిం ది. కానీ మిగిలిన నిర్మాణం పూర్తవ్వాలంటే ఇంకా మరిన్ని మంచి మనసులు ముందుకు రావాల్సి ఉంది. ఇది ఇటుకలు, సిమెంటుతో కట్టే భవనం మాత్రమే కాదు. ఇది ఆశకు చిరునామా, సేవకు నిలయం, మానవత్వానికి సాక్ష్యం. మీ విరాళం చిన్నదైనా సరే, ఆ సహాయం పెద్ద జీవితానికి ఆశనిస్తుంది. మీ చేయూతతో ఒక సేవా స్వప్నం సాకారం అవుతుంది. రండి స్నేహిత అమృత హస్తం సేవాసమితి భవన నిర్మాణంలో భాగస్వా ములు అవుదాం. సేవా దీపాన్ని తరతరాలకు వెలిగిద్దాం. సాయం చేయాల నుకున్నవారు స్నేహిత అమృత సేవాసమితి అకౌంట్ నెంబర్. 31055459 607 ఐఎఫ్ ఎస్ సి ఎస్ బి ఐ ఎన్0000989 పులివెందుల మెయిన్ బ్రాంచ్ లో వేయాలన్నారు. వివరాల కొరకు 9966509364, 98667 27534. నంబర్లను సంప్రదించాలన్నారు.

## వైయస్ అభిషేక్ రెడ్డి ఘాట్ వద్ద నివాళులర్పించిన ఎంపీ అవినాష్ రెడ్డి కుటుంబ సభ్యులు



ప్రజాభూమి,పులివెందుల
వైకాపా పార్టీ మాజీ రాష్ట్ర కార్యదర్శి,వైయస్సార్సీపి వైద్యుల విభాగ ప్రధాన కార్యదర్శి డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా పట్టణం లోని డిగ్రీ కళాశాలకు వెళ్లే సమీపంలో ఉన్న వైఎస్సార్ ఘాట్ లో వైయస్ అభిషేక్ రెడ్డి ఘాట్ కు ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, వైయస్ ప్రకాష్ రెడ్డి, వైయస్ మదనమోహన్ రెడ్డి, పులివెందుల వైకాపా ఇన్చార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ చైర్మన్ చిన్నప్ప లు ఆయన ఆయన సమాధికి పూలమాలలు వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూఒక చిరుదీపం ఆరిపోయింది, కానీ వెలుగు మాత్రం మిగిలిపోయింది... ఒక యువతరం ఆశలు, కలలు, సేవలుమా గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయి ఉంటాయి అన్నారు. వైయస్ అభిషేక్ రెడ్డి మరణించినా, ఆయన చేసిన సేవలు. ఆయన మాటలు, ఆయనచిరునవ్వు,ఎప్పటికీ మా మనసుల్లో కలకాలం గుర్తు ఉంటుంది అన్నారు. ఈ కార్యక్రమంలో రెడ్డెం వెంకటసుబ్బారెడ్డి, బయప రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, చెన్నూరు కార్తీక్, పోరెడ్డి జస్వంత్ రెడ్డి, తదితర వైకాపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వైయస్ అభిషేక్ రెడ్డి సమాధి వద్ద నివాళులర్పించిన వైయస్ భారతి రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల
మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి రెడ్డి, సుగుణమ్మలు శనివారం వైయస్ అభిషేక్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా ఆయన సమాధికి పూలమాలవేసి పుష్ప గుచ్చాలు ఉంచి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వైయస్ అభిషేక్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్ధనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైయస్ అభిషేక్ రెడ్డి చిన్నతనంలోనే మా కుటుంబ సభ్యులకు దూరము కావడం చాలా బాధాకరమన్నారు. అభిషేక్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసి కీలక బాధ్యతలు చేపట్టారన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన గ్రంధాలయ చైర్మన్ భానుప్రకాష్



ప్రజాభూమి,పులివెందుల
కడప జిల్లా గ్రంథలయ చైర్మన్‌గా విద్యాధరి పాఠశాల అధినేత దాసరి భానుప్రకాష్ ఎన్నికకు విశేషంగా కృషి చేసిన శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ని ,పులివెందుల విద్యాధరి పాఠశాల యాజమాన్యం, చైర్మన్ భాను ప్రకాష్ శనివారం ఆయన నివాస ప్రాంగణంలో మర్యాదపూర్వకంగా కలిసి దుష్యాల్వాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ విద్యారంగ అభివృద్ధికి గ్రంథాలయాల పాత్ర కీలకమని ఆయన అన్నారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులకు ఉపయోగపడే విధంగా గ్రంథలయ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని తెలిపారు. గ్రంథలయాల అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు కూడా అందిస్తానని చైర్మన్ కు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ, ఉపాధ్యాయినిలు తదితరులు పాల్గొన్నారు.

## పండుగలు సంప్రదాయానికి ప్రతీకలు

### - కరస్పాండెంట్ బిఎస్. రమణా రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె
పండుగలుహొసంప్రదాయానికి ప్రతీకలని, సంస్కృతి సంప్రదాయాలను కాపాడుకోవడం మనందరి బాధ్యతహొఅని ఉషాకిరణ్ ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ బి.ఎస్. రమణారెడ్డి అన్నారు. శుక్రవారం సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పాఠశాలలోని విద్యార్థినులకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. పాఠశాల పూర్వ విద్యార్థిని, స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ డిప్యూటీ సివిల్ సర్జన్ వి.సుభాషిని ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ పాఠశాలలోనే చదువుకుని ఉన్నత స్థాయికి వెళ్లానని, మీరు కూడా బాగా చదువుకుని అనుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలని ఉద్బోధించారు. 200 మందిహొ విద్యార్థినులు ఈ పోటీలలో పాల్గొని అందంగా రంగవల్లులను తీర్చిదిద్దారు. ప్రతి తరగతిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పాల్గొన్న వారందరికీ కూడా ప్రోత్సాహక బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సతీమణి బిఎస్.విజయలక్ష్మి, పాఠశాల ఉపాధ్యాయ బృందము, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్....



ప్రజా భూమి బ్యూరో అన్నమయ్య జిల్లా
అన్నమయ్య జిల్లా సంయుక్త కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్... శనివారం ఉదయం.. చిన్నమండెం మండలం మల్లూరు మరియు వండాడి గ్రామాలు, లక్కిరెడ్డిపల్లి మండలం పందిళ్ళపల్లి గ్రామాలలో నిర్వహిస్తున్న పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ సంబంధిత మండలాల తాసిల్దారులతో... పట్టాదారు పాసుపుస్తకాల గురించి లబ్ధిదారులకు వివరిస్తున్నారా లేదా ఇప్పటివరకు ఎన్ని పాసుపుస్తకాలు పంపిణీ చేశారు వంటి పలు ప్రశ్నలు అడిగి తగు సూచనలు చేశారు. లబ్ధిదారులకు క్యూఆర్ కోడ్ పై సమగ్ర సమాచారం అందించి దానిని వాడుకుని వారంతట వారు భూమిని గుర్తించేలా తెలియజేయాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా సంయుక్త కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ...పట్టాదారు పాస్ పుస్తకాలలో పొందుపరిచిన వివరాలు సరిగా ఉన్నాయా లేదా అని అడిగి ఏమైనా తప్పులుంటే, అర్జీ పెట్టుకొని పరిష్కరించుకోవచ్చని సూచించారు ఈ కార్యక్రమంలో సంబంధిత మండలాల తాసిల్దారులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు

## వైయస్ అభిషేక్ రెడ్డి వర్ధంతి సందర్భంగా అంధులకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ



ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని శ్రీనివాస థియేటర్ సమీపంలో ఉన్న అంధుల ఆశ్రమంలో డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి ప్రథమ వర్ధంతి సందర్భంగా అంకాలమ్మ తల్లి దేవస్థానం చైర్మన్ బ్యాటరీల ప్రసాద్ ఆధ్వర్యంలో అంధులకు బ్రెడ్, పండ్లు పంపిణీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చంద్రమౌళి, జిల్లా కార్యదర్శి కనక లు హాజరై వైఎస్ అభిషేక్ రెడ్డి చిత్రపటానికి పూలమా ల వేసి నివాళులర్పించారు. అనంతరం అంధులకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ వైయస్ అభిషేక్ రెడ్డి చిన్న వయసులోనే మరణించడం చాలా బాధాక రమన్నారు. ఆయన మరణించిన ఆయన జ్ఞాపకాలు మా కళ్ళల్లో మెదులుతూనే ఉన్నాయి అన్నారు. ఆయన లేని లోటు స్పష్టంగా కనిపిస్తోం దన్నారు. ఈ కార్యక్రమంలో మెకానిక్ శేఖర్, ఆశ్రమ నిర్వాహకులు అనిమెల రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ సైకిల్ పోలో ఛాంపియన్‌షిప్ పోటీలు




ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని జేఎన్‌టీయూ కళాశాల క్రీడా మైదానంలో ఘనంగా జాతీయ సైకిల్ పోలో ఛాంపియన్ పోటీలు శనివారం ప్రారంభమయ్యా యి. ఈ జాతీయ స్థాయి పోటీల ప్రారంభోత్సవానికి శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి,తులసి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యా రు. క్రీడాకారులను ఉద్దేశించి ఎమ్మెల్సీ మాట్లాడు తూ క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని, ముఖ్యంగా మహిళా క్రీడాకారులు జాతీయ, అంత ర్జాతీయ స్థాయిలో రాణించేందుకు ఇటువంటి పోటీ లు ఎంతో దోహదపడతాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి కూడా ప్రతిభావంతులైన క్రీడా కారులు వెలుగులోకి రావాల్సిన అవసరం ఉందని, అందుకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు తాము కృషి చేస్తామని తెలిపారు. ఈ పోటీల్లోఆంధ్రప్రదేశ్, తెలంగాణ, ఢిల్లీ, జమ్మూ కాశ్మీర్, ఉత్తరప్రదేశ్, ఒడిశా, వెస్ట్ బెంగాల్, కర్ణాట క, కేరళ తదితర దాదాపు 17 రాష్ట్రాల నుంచి 37 జట్లు పాల్గొనడం విశేషం అన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న మహిళా సైకిల్ పోలో క్రీడాకారులు ఈ పోటీ ల్లో తమ ప్రతిభను ప్రదర్శించనున్నారు. అంతకు ముందుగా వివేకానందుని విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ దినేష్, చైర్మన్ చంద్రశేఖర్ రావు, చైర్మన్ ఎం ఎల్ నాయక్, గ్రంధాలయ చైర్మన్ దాసరి భాను ప్రకాష్, స్టేట్ ప్రెసిడెంట్ రామకృష్ణారావు, ఆర్గనైజర్ రేవంత్, క్రీడా సంఘ ప్రతినిధులు, కోచ్ లు, రిఫరీలు, క్రీడాకారు లు, క్రీడాభిమానులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గజలక్ష్మి దేవిగా దర్శనమిచ్చిన శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి



ప్రజాభూమి, వేంపల్లె
స్థానిక పట్టణంలోని శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానం అనుసంధానంలో గల శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ధనుర్మాసం రెండవ శనివారం సందర్భంగా శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామివారు గజలక్ష్మి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారని ఆలయ ఈఓ సుభాష్ తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానంలో ఆలయ ప్రధాన అర్చకులు హరిప్రవీణ్ నేతృత్వంలో శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి వారికి సూర్యోదయానికి ముందు



ప్రాతఃకాల ఆరాధన, సహస్ర నామార్చన, ధూప దీప నైవేద్యం, నక్షత్ర హారతి, కుంభహారతి, రథ హారతి, శాత్తుముర్రై, మహా మంగళహారతి తదితర విశేష పూజలు నిర్వహించామన్నారు. పూజల్లో భాగంగా భక్తుల సహకారంతో కర్నాటక నుండి తెప్పించిన గజమాలలతో, తామర పుష్పాలతో శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామివారిని గజలక్ష్మి దేవిగా అలంకరించి భక్తులకు దర్శనభాగ్యం కల్పించామన్నారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో స్వామివారికి తామర పుష్పాలతో మహిళలచే సామూహిక లక్షార్చన పూజా కార్యక్రమం నిర్వహించారు. భక్తులతో ఆలయ ప్రాంగణం శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి గోవింద నామస్మరణంతో మారుమ్రోగింది. ఆలయ పాలకమండలి చైర్మన్ వెంకటరమణ పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు కొనసాగాయన్నారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## లయోలా డిగ్రీ కళాశాలలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

ప్రజాభూమి,పులివెందుల
పులివెందుల పట్టణంలోని లయోలా డిగ్రీ కళాశాల లో ప్రిన్సిపల్ ఫాదర్ జోజిరెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ వనా, ముందస్తు సంక్రాంతి సంబరాలు శనివారం ఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఫాదర్ ఫిలోమినాన్ రాజు హాజరై విద్యార్థులతో భాగమై సంబరాలు సంతోషంగా నిర్వహించారు. భోగి మంటలు వేసి, కళాశాల ఆవరణలో ముగ్గులు, గొబ్బెమ్మలు,తోరణాలతో కళాశాలను ముస్తాబు చేసి, జానపద గేయాలతో , ఆట పాటలతో సంప్రదాయాన్ని గుర్తు చేసుకున్నా రు. యాజమాన్యం, అధ్యాపక సిబ్బంది , విద్యార్థు లు అందరూ సంక్రాంతి సంబరాలలో పాల్గొని ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల సాంస్కృతిక కార్యక్రమాల ఇంచార్జ్ శివ , అధ్యాప క, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

## తిరుపతి,చిత్తూరు 8

ఆదివారం 11 జనవరి 2025


## సీనియర్ జర్నలిస్ట్ లకు పెన్షన్ మంజూరు కు కృషి చేస్తా.

### వెటరన్ జర్నలిస్ట్ అసోసియేషన్ కు తిరుపతి ఎంపీ భరోసా



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి

దేశ వ్యాప్తంగా వెటరన్ జర్నలిస్ట్ లకు జాతీయ పెన్షన్ సాధన కోసం తన వంతు కృషి చేస్తా నని తిరుపతి యంపి డా.మద్దెల గురుమూర్తి పేర్కొన్నారు. శనివారం తిరుపతిలో ఆయన కార్యాలయంలో సీనియర్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులు డా.టి.జనార్ధన్, ఎపి వెటరన్ జర్నలిస్ట్ అసోసియేషన్ ఉమ్మడి చిత్తూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యం.నరేంద్ర రెడ్డి, ఆర్.చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు పి.వి.రవికుమార్ లు కలసి ఎంపీకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశ వ్యాప్తంగా 18 రాష్ట్రాలు సీనియర్ జర్నలిస్ట్ లకు పెన్షన్ అందజేస్తూ పలు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తున్నాయని పేర్కొన్నారు. గత సంవత్సరం ఆగష్టులో కేరళ రాష్ట్ర రాజధాని త్రివేండ్రంలో జరిగిన సీనియర్ జర్నలిస్ట్స్ ప్రథమ జాతీయ మహా సభలో వెటరన్స్ కు సామాజిక భద్రత క్రింద ఆదుకోవాలని దానికై జాతీయ సమగ్ర పెన్షన్ విధానం అమలు చేస్తూ నెలకు కనీసం ?25 వేలు మంజూరు చేయాలని తీర్మానం చేసినట్లు వారు తెలిపారు. కరోనా సమయంలో రద్దుచేసిన రైల్వే పాసులు పునరుద్ధరించడంలో జరుగుతున్న జాప్యాన్ని నివారించి సత్వరం గతంలో లాగా రాయితీ పాసులు అందజేయాలని కోరారు. జర్నలిస్ట్ కుటుంబ సభ్యులకు ఆరోగ్య బీమా వర్తింప చేసి వైద్య ఖర్చులు ప్రభుత్వమే భరించేలా తగు చర్యలు తీసుకోవాలని వారు కోరారు. దేశ వ్యాప్తంగా జర్నలిస్ట్ లను ఆదుకొనేందకు మీడియా కమిషన్ ఏర్పాటు చేసి వేజ్ బోర్డు సిపార్సులు పటిష్టంగా అమలుకు కృషి చేయాలని తెలిపారు. ఈ డిమాండ్స్ పట్ల ఎంపీ సానుకూలంగా స్పందించి రాబోయే పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలలో జర్నలిస్ట్ ల సమస్యలు సభదృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు...

## ముఖ్యమంత్రి సహాయ నిధి ఆర్థిక సహాయం



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల.సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి ద్వారా చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి, బొజ్జల.రిషిత రెడ్డి, అనారోగ్యంతో బాధపడుతూ..ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న మన శ్రీకాళహస్తి మండల బాధిత కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన ఆర్థిక సహాయాన్ని నేడు నేరుగా వారి ఇళ్ల వద్దకే వెళ్లి అందజేశారు. ఇందులో భాగంగా 22 మంది లబ్ధిదారులకు సంబంధించి మొత్తం రూపాయలు 14,17,916/- విలువైన చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. లబ్ధిదారుల వివరాలు - మంగళగుంట గ్రామం, కిలారి మధుసూదన్ నాయుడు, 89,928/- రూపాయలు, కిలారి.జ్యోతి, 1,10,558/- రూపాయలు, ఎగువవీధి గ్రామం, పి. గురునాథం, 30,000/- రూపాయిలు, కే. భక్తవత్సలయ్య, 56,309/- రూపాయలు, ఓబులాయపల్లి, ఆర్.నాగభూషణమ్మ, 45,800/- రూపాయలు, ఎర్రమరెడ్డిపల్లి, పి. బంగారమ్మ, 40,350/- రూపాయలు, జింగిలిపాలెం ఎస్.టీ కాలనీ, పోనాలమ్మ, 52,884/- రూపాయలు, ఇనగలూరు, సి. సాయమ్మ, 35,000/- రూపాయలు, పెంకులపాడు, జి.భాగ్యలక్ష్మి, 41,870/- రూపాయిలు, గంగలపూడి, ఒంటరి శ్రీనివాసులు, 1,65,521/- రూపాయలు, ఎగువ వీధి, ఎమ్. పోలమ్మ, 20,000/- రూపాయలు, ఉడమల పాడు, షైక్.అబ్దుల్ ఆషిక్, 40,000/- రూపాయలు, వాంపల్లి, పి.రవి, 40,541/- రూపాయలు, పెనుబాక, తాళ్లూరు.రమణ, 79,770/- రూపాయిలు, ఉడమలపాడు, కృష్ణ యాదవ్, 37,795/- రూపాయలు, కలుజుమిట్ట, టీ.వెంకటమ్మ, 58,734/- రూపాయలు, అరవకొత్తూరు, ఎం.ముని కౌషిత్, 32,041/- రూపాయలు, పోలి. సీతారామయ్య, 30,541/- రూపాయలు, చల్లపాలెం, వి.రామచంద్రారెడ్డి, 40,000/- రూపాయిలు, ఆక్కుర్తి, పెంచలయ్య , 2,35,285/- రూపాయలు, గంగలపూడి, వి.అనుదీప్, 51,309/- రూపాయలు, ఎర్రగుడిపాడు, కంది. సుబ్బమ్మ, 83,650/- రూపాయలు, ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు అక్షింతల.కృష్ణ యాదవ్, ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ రెడ్డి, పాపి రెడ్డి, కృష్ణారెడ్డి, రమేష్ నాయుడు, సుబ్రహ్మణ్యం నాయుడు, చరణ్ నాయుడు, దుత్తలూరి.కుమారి, సుదర్శన్, సత్రవాడ.సతీష్, మండల తెలుగు యువత అధ్యక్షులు పవన్ రాయల్, తెలుగు యువత నాయకులు సుబ్బు రాయల్, వెంకట్ గౌడ్, నవీన్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

## ఉపాధి హామీ ముద్దు జి రామ్ జి వద్దు




ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చి ఆ పథకాన్ని నీరుగార్చే విధంగా ఉన్నదని గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పునకు వ్యతిరేకంగా ఏ.ఐ.సి.సి, పి.సీ.సీ, పిలుపు మేరకు తిరుపతి జిల్లా అధ్యక్షులు బాలగురవం బాబు అధ్యక్షతన శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా.దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక మహాత్మా గాంధీ విగ్రహం వద్ద కాంగ్రెస్ పార్టీ తరపున నిరసన కార్యక్రమం చేయడం జరిగినది. డి.సీ.సీ అధ్యక్షులు బాలగురవం బాబు మాట్లాడుతూ..కేంద్రం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరుతో పాటు నిబంధనలూ మార్చిందని ఈ చర్యలను నిరసిస్తూ మహాత్మా గాంధీ నరేగా బచావో సంగ్రామం ప్రారంభిస్తున్నట్లు వెల్లడించారు, రాష్ట్రంలో కొత్త చట్టం కారణంగా దాదాపు 75 లక్షల మంది ఉపాధి కోల్పోతారన్నారు. దేశ వ్యాప్తంగా ఉపాధి హామీ పథకం ద్వారా 13 కోట్ల మంది పని చేస్తున్నారని వీరందరినీ ఉపాధికి దూరం చేసేందుకే కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టాన్ని తెచ్చిందని తెలిపారు. శ్రీకాళహస్తి నియోజకవర్గ సమన్వయకర్త తలపా. దామోదరం రెడ్డి మాట్లాడుతూ..కొత్తం చట్టం, పాత ఉపాధి హామీ చట్టానికి పూర్తి విరుద్ధంగా ఉందని కేంద్రం నిర్ణయించిన గ్రామాల్లోనే ఈ పథకం అమలు చేస్తారని చెప్పారు. నిధుల విడుదల విషయంలో ఇబ్బందులు ఉన్నాయన్నారు. లోటు బడ్జెట్ కలిగిన ఆంధ్రప్రదేశ్ వంటి రాష్ట్రాల పై 40 శాతం ఆర్థిక భారాన్ని వేయడం వల్ల పథకం సక్రమంగా అమలయ్యే అవకాశం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రమేష్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి, రేణిగుంట మండల అధ్యక్షులు రాహుల్ రాయల్, శ్రీకాళహస్తి పట్టణ యువజన అధ్యక్షులు ఆంటోనీ, శ్రీకాళహస్తి మండల యువజన అధ్యక్షులు నవీన్, నాగరాజు, మాస్, అరుణ్, చరణ్, మహేష్, అల్లావుద్దీన్ తదితరులు పాల్గొన్నారు...

## జిల్లా ఇన్చార్జి మంత్రి ఆనగాని సత్యప్రసాద్ ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన మండల టిడిపి అధ్యక్షులు పి గిరిబాబు



ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం

నారాయణవనం మండల టిడిపి మండల అధ్యక్షులు పి గిరిబాబు శనివారం తిరుపతి జిల్లా ఇన్చార్జి , రెవెన్యూ శాఖ మంత్రి ఆనగాని సత్యప్రసాద్ కలిసి జన్మదినంను పురస్కరించుకుని సింగర్ కోన శ్రీ లక్ష్మీనరసింహస్వామి ప్రసాదాలను అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పి గిరిబాబు మాట్లాడుతూ ప్రజాసేవ లక్ష్యంగా ప్రజలకు, టిడిపి కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సేవ చేస్తున్న మంత్రి అనగాని సత్యప్రసాద్ సింగర్ కోన శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కృపా కటాక్షం ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నాను అని తెలిపారు.

## దేవసేనమ్మకు అభినందనలు తెలిపిన ప్రగతి సేవాసంస్థ అధ్యక్షుడు కడివేటి.చంద్రశేఖర్





ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

నెల్లూరు జిల్లా గూడూరు పురపాలక సంఘాన్ని ఒక రేంజ్ లో తీర్చిదిద్దిన ఘనత పారిశ్రామిక వేత్త పొనకా.శివకుమార్, రెడ్డిదేనని పట్టణంతో పాటు రాష్ట్ర స్థాయిలో బాధ్యతలు నిర్వహించి అందరి మన్ననలు పొందిన దేవసేనమ్మ అభినందనీయురాలు అని ప్రగతి సేవా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ కొనియాడారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకుని కరణాలవీధిలో ఉన్న నివాసంలో పొనకా దంపతులను సంస్థ ప్రతినిధులు కలిసి ఘనంగా సత్కరించారు. గూడూరులోని కరణాల వీధిలో నివాసముంటున్న పీఎస్ఆర్ నివాసానికి ప్రగతి సేవా సంస్థ ప్రతినిధులు చేరుకుని పారిశ్రామిక వేత్త పొనకా శివకుమార్ రెడ్డి, స్వచ్ఛ ఆంధ్ర సంస్థ మాజీ చైర్ పర్సన్ దేవసేనమ్మలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. దంపతులకు శాలువాలు కప్పి పూలబొకేలు అందజేసి ఘనంగా సత్కరించారు. ప్రగతి కుటుంబ సభ్యులతో వారు కొద్దిసేపు మాట్లాడి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షుడు కడివేటి చంద్రశేఖర్ మాట్లాడుతూ.. పట్టణాన్ని అభివృద్ధి బాటలో నడిపించిన ఘనత దేవసేనమ్మదేనని తెలిపారు. పురపాలక సంఘం కార్పోరేట్ స్థాయిలో ఉందంటే అది పారిశ్రామిక వేత్త శివకుమార్ రెడ్డి ఘనతేనని పేర్కొన్నారు. పార్టీలకు అతీతంగా వారు ఎన్నో కార్యక్రమాలు, అభివృద్ధి పనులు చేపట్టారని గుర్తు చేశారు. రాష్ట్ర స్థాయి పదవిలో కొనసాగిన దేవసేనమ్మ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి మంచి గుర్తింపు తెచ్చుకున్నారని తెలిపారు. కేబుల్ టీవీని నిలబెట్టి ఆపరేటర్లకు జీవితమిచ్చిన వ్యక్తి శివకుమార్ రెడ్డి అని సాయిరాం చారిటీస్ వృద్ధాశ్రమంలో అభివృద్ధి పనులు చేపట్టిన ఘనత కూడా పొనకా దంపతులదేనని కొనియాడారు. గూడూరు పరిసర ప్రాంతాల్లో అభివృద్ధి చేసే అవకాశాలు రావాలని వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పుకుంటున్నామని ఆయన వివరించారు. స్వచ్ఛఆంధ్ర సంస్థ మాజీ చైర్ పర్సన్ దేవసేనమ్మ మాట్లాడుతూ..కొత్త సంవత్సరం సందర్భంగా అందరినీ కలవడం సంతోషంగా ఉందన్నారు. అందరూ ఉన్నతస్థితిలో ఉండాలని అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతున్నామని ఆమె మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు కాటూరు శ్రీనివాసులు, గూడూరు రవి, రాము, యమహా సుబ్రమణ్యం, ధనుంజయ రెడ్డి, రాధయ్య తదితరులు పాల్గొన్నారు...

## కారణిమిట్ట హరిజనవాడకు త్రాగునీటి కష్టాలకు చెక్

### -కూటమి ప్రభుత్వంలో కొత్త పైపు లైన్ పనులు ప్రారంభం





ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని కారణిమిట్ట హరిజనవాడలో ఎన్నో సంవత్సరాలుగా ప్రజలను వేధిస్తున్న త్రాగు నీటి సమస్య శాశ్వత పరిష్కార దిశగా కీలక అడుగులు పడ్డాయి. గ్రామ ప్రజలు తమ సమస్యను స్థానిక సర్పంచ్ కందేరి పద్మమ్మ దృష్టికి, తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంట్ మీడియా కో – ఆర్డినేటర్ కందేరి కార్తీక్ నాయుడు దృష్టికి తీసుకెళ్లగా..వారు వెంటనే స్పందించారు. ప్రజా సమస్యల పై సేవా దృక్పథంతో వ్యవహరిస్తూ.. మీడియా కో – ఆర్డినేటర్ కార్తీక్ నాయుడు సంబంధిత అధికారులతో సమన్వయం చేసి కారణిమిట్ట హరిజనవాడకు కొత్త త్రాగు నీటి పైపు లైన్ ఏర్పాటు పనులను ప్రారంభింపజేశారు. స్వయంగా గ్రామానికి చేరుకుని పనులను దగ్గరుండి పర్యవేక్షిస్తూ అవి వేగంగా మరియు నాణ్యతతో పూర్తయ్యేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఈ పనులు సర్పంచ్ కందేరి.పద్మమ్మ ఆధ్వర్యంలో కొనసాగుతున్నాయని హరిజనవాడ ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యంగా ఈ చర్యలు చేపట్టినట్లు నాయకులు తెలిపారు. ప్రజల సమస్యలను కాగితాలకే పరిమితం చేయకుండా క్షేత్ర స్థాయిలో అమలు చేయడమే తెలుగుదేశం పార్టీ నాయకత్వ ప్రత్యేకత అని గ్రామస్థులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు మునికృష్ణమ నాయుడు, ఐటీడీపి రమేష్, గ్రామ కమిటీ అధ్యక్షుడు కుమార్, ఆయకట్టు ప్రెసిడెంట్ తండా రమణయ్య, వీరాస్వామి, పండయ్య, సన్యాసయ్య, సురేష్, వెంకటేశ్వర చౌదరి, రాధారెడ్డి తదితర నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు...

## చేనేత రంగాన్ని ఆదుకోండి- చేనేత కార్మిక యూనియన్

### ముద్రించిన ఆవిష్కరణ కార్యక్రమంలో మిద్దెల.హరి



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

చేనేత కార్మిక యూనియన్ ఆంధ్ర ప్రదేశ్ వారు ముద్రించిన 2026 సంవత్సరం క్యాలెండర్ ను శ్రీకాళహస్తిలో మాజీ ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్, మాజీ ఆఫర్ డైరెక్టర్, మాజీ శ్రీకాళహస్తి మున్సిపల్ ఫ్లోర్ లీడర్, విద్యాసంస్థల అధినేత మిద్దెల హరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మిద్దెల హరి మాట్లాడుతూ..చేనేత రంగాన్ని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలని కోరారు. చేనేత దినోత్సవ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేనేత కార్మికులకు ప్రకటించిన ఉచిత విద్యుత్, నేతన్న భరోసా, త్రిఫ్ట పండు పథకాన్ని అమలు చేయాలని కోరారు. చేనేత సహకార సంఘాలకు ఎన్నికలు జరిపించి సంఘాలకు ఉన్న బకాయిలు విడుదల చేసి సంఘాలను ఆదుకోవాలని కోరారు. చేనేత కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేసే ఆదుకోవాలని కోరారు. ఈ సందర్భంగా గత 35 సంవత్సరాలుగా చేనేత కార్మికుల కోసం పనిచేస్తున్న చేనేత కార్మిక యూనియన్ నాయకులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఆకుల.వాసు మాట్లాడుతూ..చేనేత కార్మికుల కోసం చేనేత కార్మిక యూనియన్ గత 35సంవత్సరాలుగా పని చేస్తుందని చేనేత లు పార్టీల రహితంగా ఇందులో ఉన్నారని చేనేతల సహకారంతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఉచిత విద్యుత్, తదితర పథకాలు అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న చేనేత కార్మిక యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి.షణ్ముగ వర్మ మాట్లాడుతూ..చేనేత కార్మిక యూనియన్ చేనేత కార్మికుల కోసం పని చేస్తూ వారి సహకారంతో క్యాలెండర్ ఆవిష్కరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న తిరుపతి జిల్లా చేనేత కార్మిక యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం.వెంకట ముని మాట్లాడుతూ..గత 35 సంవత్సరాలగా చేనేత కార్మికుల కోసం ఉద్యమాలు నిర్వహిస్తూ.. చేనేత సంక్షేమం మరియు అభివృద్ధి కోసం పని చేస్తూ ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆకుల.వాసు, జి షణ్ముగవర్మ, ఎం.వెంకట ముని, సి.సుధాకర్, ఎస్.గురునాథం, కే శ్రీనివాసులు, ఎస్.వీరయ్య, వై మునిరాజు, పి.శేషయ్య, బత్తల వాసు, భీ.ముని ప్రభాకర్, సి చెన్నయ్య, ఎస్.లోకయ్య, పి నారాయణ, పి.ముని రాగవులు పద్మశాలిపేట మరియు భాస్కరపేట చేనేత కార్మికులు తదితరులు పాల్గొన్నారు...

## ఆరోగ్యవంతమైన భూమి సేంద్రియ ఎరువులతోనే సాధ్యం-సౌభాగ్య లక్ష్మి




ప్రజా భూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి రూరల్

మండలంలోని అక్కుర్తి గ్రామంలో జిల్లా వరుల కేంద్రం తిరుపతి వారిచే రైతులకు సేంద్రీయ వ్యవసాయంపై శిక్షణా కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం తిరుపతి వ్యవసాయ సహాయ సంచాలకులు సౌభాగ్య లక్ష్మి సేంద్రియ వ్యవసాయం భూమి ఆరోగ్యమును మెరుగుపరిచి నాణ్యమైన



దిగుబడిని అందిస్తుందని తద్వారా ఆహార భద్రతను ఆరోగ్య భద్రతను భావితరాలకు అందించిన వచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్ర వ్యవసాయ అధికారి వేణుగోపాల్ ప్రస్తుతం రైతులు అధికంగా ఎరువులను పురుగుమందులను వాడడం వలన భూమి ఆరోగ్యం క్షీణించిందని తెలిపారు. భూమి ఉత్పాదక శక్తిని కోల్పోయిందని దీనిని మెరుగు పరుచుకోవడానికి సేంద్రీయ వ్యవసాయమే సరైన మార్గమని తెలియజేశారు. అధికంగా రసాయన ఎరువులు వాడకం భూమిని చౌడు చేస్తుందని భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం చేపట్టాలన్నారు. సేంద్రియ ఎరువును విరివిగా వాడుకోవాలని దాని వలన భూమి ఆరోగ్యమే కాక మనకు ఆరోగ్య భద్రత కూడా లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి రవిప్రసాద్ శ్రీకాళహస్తి మండల ఏపీసిఎన్ఎఫ్ ట్రైనర్ ప్రసాద్ సిబ్బంది రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు...

## వడమాల అలంకరణలో శ్రీ కాలభైరవ స్వామి



ప్రజాభూమిప్రతినిధి – నగరి

కాళభైరవ అష్ఠమిని పురస్కరించుకొని పట్టణ పరిధిలో ప్రసిద్ధి చెందిన కామాక్షి సమేత కరకంఠేశ్వర ఆలయంలోని కాలభైరవ స్వామి సన్నిధిలో శనివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి పాలు, పెరుగు, చందనము, పంచామృతం, పన్నీరుతో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అభిషేకానంతరము స్వామివారిని భక్తులు ఇచ్చినా వడమాలలతో అలంకరించారు. ఈ పూజలు ప్రత్యేకం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. పూజల అనంతరము విచ్చేసిన భక్తులందరికీ స్వామివారికి అలంకరించిన వడలను ప్రసాదముగా అందజేశారు.

## చంద్రగిరి నియోజకవర్గంలోని ప్రజలందరికీ ముందస్తు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు -ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి

చంద్రగిరి పట్టణం ప్రఖ్యాత ప్రైవేటు పాఠశాల బ్లూమింగ్ బడ్స్లో ముందస్తు సంక్రాంతి ఉత్సవాలు. ముందస్తు సంక్రాంతి ఉత్సవాలకు ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే పులివర్తి నాని. ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికిన స్కూల్ యాజమాన్యం, విద్యార్థులు.



స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన భోగి పండుగలో పాల్గొన్న ఎమ్మెల్యే. ఈ భోగి మంటలు మీ జీవితంలోని పాత జ్ఞాపకాలను, ఇబ్బందులను తొలగించి సరికొత్త వెలుగులను నింపాలని కోరుకుంటు విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## మూలస్థానమ్మ ఎల్లమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి.

చంద్రగిరి సంక్రాంతి సంబరాలు మూలస్థానం ఎల్లమ్మ తల్లి కొండ చుట్టూ మహోత్సవం పై ఆలయ కమిటీ సభ్యులు, పెద్దలతో చర్చించిన ఎమ్మెల్యే పులివర్తి నాని. ఈ సందర్భంగా పులివర్తి నాని ఆలయ ప్రాంగణంలో ఆయన చేతుల మీదుగా "కొండ చుట్టూ మహోత్సవం" పోస్టర్ ను ఆవిష్కరించారు. అమ్మవారి సంక్రాంతి ఉత్సవాలలో భాగంగా చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ..జనవరి 17వ తేదీన పండుగ నాలుగవ రోజు ప్రసిద్ధ పుణ్య క్షేత్రమైన మూలస్థానం ఎల్లమ్మ తల్లి కొండ చుట్టూ మహోత్సవం గిరి ప్రదక్షిణ అత్యంత వైభవంగా జరగనుంది అని అన్నారు. ఉత్సవాలు గతంలో కంటే మెరుగుగా..భక్తులకు



ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు ఎమ్మెల్యే అధికారులతో కలిసి ఈ క్రింది అంశాల పై దిశానిర్దేశం చేశారు. ఉత్సవాల నిర్వహణలో లోటు పాట్లు లేకుండా వివిధ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. పండుగ ఏర్పాట్ల పై గ్రామ పెద్దలు, భక్తుల నుండి ఈ సూచనలు మరియు సలహాలు స్వీకరించి, అవసరమైన మార్పులు చేర్పులు చేయాలని అధికారులు ఆదేశించారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని భద్రత, తాగునీరు, రవాణా, మరియు విద్యుత్ దీపాల లైటింగ్ ఏర్పాటు పై ప్రత్యేక దృష్టి పెట్టండి అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో, చైర్మన్, కమిటీ సభ్యులు, ప్రజలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు...

ప్రజాభూమి



# ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

## - చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి. చంద్రగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పలువురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే. చంద్రగిరి నియోజకవర్గం పరిధిలోని తిరుపతి రూరల్, రామచంద్రపురం మండలాలకు సంబంధించిన పలువురికి సీఎంఆర్ఎఫ్ ద్వారా 47క్షల 60 వేల 384 రూపాయలను మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. కష్ట కాలంలో మా కుటుంబాలను ఆదుకున్న ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన బాధితులు. తిరుపతి రూరల్ మండలం తనపల్లి రఘునాథ్ రిసార్ట్స్ లోని నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో చంద్రగిరి, పాకాల మండలాలకు సంబందించిన పలువురికి సిఎంఆర్ఎఫ్ సహాయనిధి ద్వారా సుమారు 47 లక్షల 60 వేల 384 రూపాయలు



మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వం. అనారోగ్య ఇతర సమస్యలతో బాధపడుతున్న విషయం స్థానిక ఎమ్మెల్యే పులివర్తి నాని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యే. తక్షణమే స్పందించిన ముఖ్యమంత్రి బాధితులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను మంజూరు చేయాలని ఉన్నత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. వచ్చిన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు పంపిణీ చేశారు. కష్టకాలంలో మా కుటుంబాలను ఆదుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కి ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కి ఎమ్మెల్యే పులివర్తి నానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన భాధిత కుటుంబ సభ్యులు. ఈ కార్యక్రమంలో కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# తల్లి - బిడ్డ సురక్షితానికి ఆసుపత్రి ప్రసవాలే మార్గం

## - వైద్యాధికారి డాక్టర్.మురళీధర్ రెడ్డి




ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారు తల్లి మరియు బిడ్డ ఆరోగ్యంగా..సురక్షితంగా ఉండాలంటే హాస్పిటల్‌లోనే ప్రసవాలు జరగాలని వైద్యులు సూచించారు. ప్రతి నెల 9, 10 తేదీలలో నిర్వహించే ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం కింద బుచ్చినాయుడు కండ్రిగ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండలంలోని సుమారు 80 మంది గర్భవతులకు సమగ్ర వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ మురళీధర్ రెడ్డి, డాక్టర్ ఉదయ్ కుమార్ గర్భవతులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి రక్త పరీక్షలు చేసి వారి ఆరోగ్య పరిస్థితిని బట్టి అవసరమైన వైద్య సలహాలు అందించారు. ప్రసవ సమయంలో ధనుర్వాతం రాకుండా టీకాలు వేయడంతో పాటు, హిమోగ్లోబిన్ స్థాయి పెరగేందుకు ఐరన్ టాబ్లెట్స్, మల్టీ విటమిన్ టాబ్లెట్స్ పంపిణీ చేశారు. ఆరోగ్య అధికారి డీఎన్ వెంకటేశ్వర్లు గర్భవతులకు అవసరమైన ఆరోగ్య సూచనలు, జాగ్రత్తలు వివరించడంతో పాటు, ప్రభుత్వపరంగా అమలవుతున్న మాతా - శిశు సంక్షేమ పథకాలను వివరించారు. ప్రతి గర్భవతి మూడో నెలలోపు తమ సచివాలయ ఏఎన్ఎం లేదా ఆశ కార్యకర్త వద్ద పేరు నమోదు చేసుకొని మాతా శిశు సంరక్షణ కార్డు పొందాలని సూచించారు. ఈ కార్డు ద్వారా గర్భధారణకు సంబంధించిన పూర్తి వివరాలు, పరీక్షల షెడ్యూల్, ఆహార సూచనలు, ప్రమాదకర గర్భధారణను గుర్తించే విధానం నమోదు చేయబడుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "కిల్కారి" పథకం ద్వారా 1600403660 నంబర్ నుంచి గర్భవతికి నాలుగో నెల నుంచి ప్రసవానంతరం బిడ్డకు ఒక సంవత్సరం వయసు వచ్చే వరకు అవసరమైన ఆరోగ్య సూచనలు వాయిస్ కాల్ ద్వారా అందుతాయని తెలిపారు.



ఒకవేళ కాల్ వినలేకపోతే 15423 కు కాల్ చేసి తిరిగి వినవచ్చని వివరించారు. గర్భస్థ సమయంలో ప్రతి గర్భవతి కనీసం నాలుగు సార్లు వైద్య పరీక్షలు చేయించుకోవాలని రెండు ధనుర్వాతపు ఇంజెక్షన్లు, 180 నుంచి 360 ఐరన్ టాబ్లెట్స్ తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. ప్రసవం ఖచ్చితంగా హాస్పిటల్‌లోనే జరగాలని అవసరమైతే 108 వాహనం ద్వారా ఉచిత రవాణా సౌకర్యం, డెలివరీ అనంతరం 102 తల్ల - బిడ్డ ఎక్స్‌ప్రెస్ ద్వారా ఇంటికి సురక్షితంగా చేర్చే సదుపాయం ఉ ందని తెలిపారు. గ్రామాలకు వచ్చే 104 వాహనాల ద్వారా కూడా వైద్య సేవలు పొందవచ్చని పేర్కొన్నారు. మొదటి కాన్పు గర్భవతులకు ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కింద రూ.5,000 వారి ఖాతాలో జమ అవుతుందని ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవమైతే అదనంగా రూ.1,000తో పాటు ఆరోగ్యశ్రీ పథకం కింద మరికొంత మొత్తం లభిస్తుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా గర్భవతులు, బాలింతలకు పోషకాహారం అందిస్తామని చెప్పారు. రక్త పరీక్షలు, రక్తమార్పిడి, మందులు, రవాణా సేవలు అన్నీ పూర్తిగా ఉచితమని స్పష్టం చేశారు. ప్రభుత్వం అందిస్తున్న ఈ ఉ చిత సేవలు, పథకాలను ప్రతి గర్భవతి వినియోగించుకొని తల్లి - బిడ్డ క్షేమాన్ని కాపాడుకోవాలని వైద్యులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు...

# సంస్కృతి సాంప్రదాయాలను కాపాడేందుకే రంగవల్లుల పోటీలు

- లక్ష్మీ ప్రసన్న చారిటబుల్ ట్రస్ట్ అధినేత గుణకల ధనుంజయ రావు
- ఉపాధ్యాయ నగర్ లో సంక్రాంతిని పురస్కరించుకొని రంగవల్లుల పోటీలు
- రంగవల్లుల పోటీల్లో పాల్గొన్న 59 మంది మహిళలు
- ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులతో పాటు పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి చీరలు అందజేసిన ట్రస్ట్ అధినేత




ప్రజా భూమి ప్రతినిధి -వెంకటగిరి పట్టణం

సంక్రాంతి సందర్భంగా వెంకటగిరి పట్టణంలోని ఉపాధ్యాయ నగర్ లో ఉన్న రామ మందిరం వద్ద శనివారం శ్రీ లక్ష్మీ ప్రసన్న చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలను ట్రస్ట్ అధినేత గుణకల ధనుంజయరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రతి సంవత్సరం వెంకటగిరి పట్టణంలో పలుచోట్ల ట్రస్ట్ ఆధ్వర్యంలో సంక్రాంతిని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించడం ఆనవాయితీ. అందులో భాగంగా ఈ సంవత్సరం కూడా రంగవల్లుల పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో మొత్తం 59 మంది పాల్గొనగా అందులో ప్రథమ బహుమతి ఆర్ అనితకు 5000 రూపాయలు చీర, ద్వితీయ బహుమతి కే లక్ష్మి కి మూడు వేల రూపాయల చీర, తృతీయ బహుమతి జి సునీత కుమారికి 2000 రూపాయల చీర ట్రస్ట్ అధినేత మరియు న్యాయ నిర్ణీతల చేతులు మీదుగా అందజేశారు. మిగతా 56 మందికి కన్సిలేషన్ క్రింద చీరలు అందజేశారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధినేత గుణకళ ధనుంజయరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా కాపాడేందుకే ప్రతి ఏటా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. మహిళలు ఈ రంగవల్లుల పోటీల్లో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నందుకు పేరుపేరునా ఆయన వారికి ధన్యవాదాలు తెలియజేశారు. సాంప్రదాయాలు కనుమరుగు కాకుండా ప్రతి ఒక్కరు ముగ్గులను నేర్చుకోవాలన్న లక్ష్యంతోనే ఈ పోటీలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణీతగా వ్యవహరించిన సరళ, హేమలత, విజయ ,ధనలక్ష్మి, విజయలక్ష్మిలకు , పోటీలకు సహకరించిన ట్రస్ట్ సభ్యులకు, మిత్రులకు కూడా ధన్యవాదాలు తెలియజేశారు.

# స్విమ్స్‌లో నిరుపేద రోగికి ఉచితంగా రూ. 18 లక్షల విలువైన వైద్యం

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



తిరుమల తిరుపతి దేవస్థానముల వేంకటేశ్వర ప్రాణదాన పథకం ద్వారా విజయవంతంగా చికిత్స స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్.వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్‌లో అన్నమయ్య జిల్లా కలికిరి మండలం జగిలవాండ్ల పల్లి గ్రామానికి చెందిన కె.హరినాథ్ 35 అనే పేద పేషంట్‌కు ఎస్వీ ప్రాణదానం పథకం క్రింద రూ. 18 లక్షల విలువైన వైద్యాన్ని ఉచితంగా అందించినట్లు స్విమ్స్ సంచాలకులు మరియు ఉ పకులపతి డా.ఆర్.వి.కుమార్ తెలియజేశారు. స్విమ్స్ న్యూరాలజీ విభాగం ద్వారా విజయవంతంగా పలు శస్త్ర చికిత్సలు నిర్వహించి పేషంట్ కోలుకున్న అనంతరం శనివారం డిశ్చార్జ్ చేసారు. ఈ సందర్భంగా రోగి, వారి కుటుంబ సభ్యులు డైరెక్టర్ గారిని కలిసి టిటిడి యాజమాన్యానికి, స్విమ్స్ వైద్య బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్ మాట్లాడుతూ కె.హరినాథ్ అనే రోగికి కంటికి, ముక్కుకు, మెదడుకు సంబంధించి పలు శస్త్ర చికిత్సల ద్వారా మ్యూకోమైకోసిస్, అస్పర్‌జిల్లోసిస్ అనే యాంటీ ఫంగల్ ట్రీట్‌మెంట్లను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. సూపర్‌స్పెషాలిటీ వైద్యులైన డా.నందగోపాల్ న్యూరాలజీ, డా.రమేష్ చంద్ర న్యూరో సర్జరీ, డా.ప్రభంజన్ కుమార్ ఆప్తల్‌మాలజీ, డా. అమర్నాథ్ ఇ.ఎన్.టి, డా.అలోక్ సమంత్ రే అనస్థీషియా, డా. అలోక్ సచన్ ఎండోక్రైనాలజీ సమన్వయంతో ప్రమాదకరమైన బ్రెయిన్ ఇన్ఫెక్షన్‌ను తొలగించేందుకు ఈ శస్త్రచికిత్సలను చేపట్టినట్టు వివరించారు. స్విమ్స్‌లో మల్టీ డిసిప్లీనరీ సూపర్ స్పెషాలిటీ విభాగాలు అందుబాటులో వుండటం, మానవసేవే మాధవ సేవగా భావించి పలువురు దాతలు ఎస్.వి.ప్రాణదాన ట్రస్టుకి విరాళాలు ఇవ్వడం కారణంగానే పేద రోగులకు అత్యుత్తమ వైద్యం అందించేందుకు వీలౌతోందని వెల్లడించారు. స్విమ్స్‌కు ఆర్థిక సహాయం అందించి సహకరిస్తున్న టి.టి.డి. ఛైర్మన్ బి.ఆర్.నాయుడు , ఇ.ఓ. అనిల్‌కుమార్ సింఘాల్, ఇతర అధికారులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలియజేశారు. రోగి, కుటుంబ సభ్యులు మాట్లాడుతూ.. కూలి పని చేసుకుని జీవనం సాగిస్తున్న తమకు రూ. 18 లక్షల విలువైన వైద్యాన్ని, మందులను ఉచితంగా అందించిన టి.టి.డి యాజమాన్యానికి, స్విమ్స్ వైద్యులకు ఎంతో రుణపడి వుంటామన్నారు. మొదట్లో ఒక ప్రైవేట్ ఆసుపత్రికి వెళ్ళామని అక్కడ వారం రోజులు ఉంచుకుని రూ. 2.50 లక్షల బిల్లు వేశారని, అయినా ఎలాంటి ఫలితం లేదని చెప్పారు. ఆ తరువాత స్విమ్స్ గురించి తెలుసుకుని ఇక్కడ అడ్మిట్ అయ్యామని డాక్టర్లు ఎంతో ఓర్పుతో కంటి, ముక్కు, మెదడుకు సంబంధించిన చికిత్సలు విజయవంతంగా అందించారని వివరించారు. ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లుంటే బిల్లులు చెల్లించలేక అప్పులపాలు అయ్యేవాళ్ళమని ఆ వేంకటేశ్వరస్వామి దయతో టి.టి.డి. యాజమాన్యం, స్విమ్స్ యాజమాన్యం తమకు ఉచితంగా ఈ చికిత్స అందించిందని సంతోషం వ్యక్తం చేశారు...

# అసంఘటిత రంగం పనిచేయు వెల్డింగ్ కార్మికును ఆదుకోవాలి


ప్రజాభూమిప్రతినిధి - నగరి



అసంఘటిత రంగం పనిచేయు వెల్డింగ్ కార్మికును ఆదుకోవాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య అన్నారు. శనివారం వెల్డింగ్ కార్మికుల యూనియన్ అధ్యక్షులు వినోద్ అధ్యక్షతన సీపీఐ పార్టీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గృహ నిర్మాణంలో కానీ పరిశ్రమల నిర్మాణంలో ప్రతి పనిలోనూ వెల్డింగ్ కార్మికులు ప్రధాన భూమిక పోషిస్తున్నారు. ఈ రంగంలో పనిచేయు కార్మికులకు కొంతకాలానికి ఆరోగ్యపరంగా అనేక ఇబ్బంది పడుతున్నారన్నారు. వీరికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సహకారం అందడంలేదన్నారు. బిల్డింగ్ సంక్షేమ బోర్డు ఏర్పాటుచేసి వారిని ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ సమావేశంలో వెల్డింగ్ వర్కర్స్ యూనియన్ కార్యదర్శిగా సురేష్, కోశాధికారిగా విజయ్. ఉపాధ్యక్షులుగా మస్తాన్, అరుణగిరి, రాజా, సహాయ కార్యదర్శులుగా ధనపాల్ యూసఫ్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో సంక్రాంతి పండుగ జరుపుకోవాలి --ఎస్సై సునీల్

నాగలాపురం,ప్రజా భూమి ప్రతినిధి



నాగలాపురం మండలంలో శనివారం నుండి విద్యార్థులకు సెలవులు మొదలయ్యాయి. మండలంలోని ప్రజలు ప్రశాంత వాతావరణంలో పండుగలు జరుపుకోవాలని ఎస్ఐ సునీల్ అన్నారు. వరుస పండుగలు రావడంతో కొందరు కుటుంబంతో బయట ప్రాంతాలకు వెళుతూ ఉంటారు. అటు వంటి కుటుంబాలు వారి ఇళ్లలో విలువైన భంగారు ఆభరణాలుగాని, భారీ మొత్తంలో నగదుగాని ఇంట్లో ఉంచుకోరాదని నాగలాపురం ఎస్సై సునీల్ విజ్ఞప్తి చేశారు. బంగారు ఆభరణాలు నగదును బ్యాంకులో భద్రపరచుకోవాలని కోరారు. సంక్రాంతి సందర్భంగా ప్రజలు కోడి పందాలు, పేకాటలు ఆడకూడదన్నారు. ఎవరైన అతిక్రమించి పోలీసులకు పట్టుపడితే ఎంతటివారైన ఉపేక్షించేది లేదని ఆయన అన్నారు. మండలంలోని ప్రజలు భోగి సంక్రాంతి కనుమ పండుగలను కుటుంబ సభ్యులతో ఆనందంగా జరుపుకోవాలని ఎస్ ఐ సునీల్ ఆకాంక్షించారు. అలాగే యువకులు చెడు వ్యసనాలకు బానిసలై నేరాలు చేసి కేసులకు బలి కావద్దన్నారు. ప్రజలు పోలీసులకు సహకరించారించాలని ఎస్సై సునీల్ విజ్ఞప్తి చేశారు.

# ఉయ్యాల సేవలో కళ్యాణ వెంకటేశ్వరుడు



ప్రజాభూమి ప్రతినిధి నారాయణ వనం

మండల కేంద్రమైన నారాయణవనంలో వెలసిన ప్రముఖ ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం టిటిడి ఆలయమైన శ్రీ పద్మావతి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి ఆలయంలో శనివారం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారికి ఘనంగా ఉంజల సేవ నిర్వహించారు. ఉదయం6 గంటలకు తిరుప్పావై సేవతో స్వామి అమ్మవార్లను మేల్కొల్పి, నిత్య పూజా కార్యక్రమాల అనంతరం10 గంటలకు స్వామి అమ్మవార్లకు పాలు పెరుగు నెయ్యి కొబ్బరి నీళ్లు సుగంధ ద్రవ్యాలతో అభిషేకం చేశారు. తర్వాత వివిధ పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.సాయంత్రం శ్రీదేవి భూదేవి సమేత కళ్యాణ వెంకటేశ్వర స్వామి వారిని వివిధ రకాల పుష్పాలతో సు మనోహరంగా అలంకరించి తిరుచ్చి వాహనంపై అధిరోహించి ఆలయ ప్రాంగణంలో ఊరేగించి ఉంజల సేవ వేడుకగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారి నాగరాజు, అర్జిత్ ఇన్స్పెక్టర్ భరత్, ఆలయ అర్చకులుశ్రీధర్ భట్టాచార్యులు, శ్రీనివాస భట్టాచార్యులు, ఆలయ సిబ్బంది, వాహన మోతగాళ్లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనం కార్యక్రమానికి బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ కు ఆహ్వానం

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని శ్రీకాళహస్తీశ్వర దేవస్థాన ప్రాంగణంలోని కళారాదన వేదిక రెండవ గేటు గాలిగోపురం వద్ద జరుగు హిందూ సమ్మేళనానికి శనివారం బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్ ని కార్యక్రమానికి రావాల్సిందిగా ఆర్.ఎస్.ఎస్ కార్యకర్తలు ఆహ్వానాన్ని అందించారు. ఈ సందర్భంగా కోలా.ఆనంద్ హిందూ సమ్మేళనం పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కోలా.ఆనంద్ మాట్లాడుతూ.. హిందూ సమ్మేళనం కార్యక్రమానికి హిందూ బంధువులు వేలాదిగా తరలి రావాలని తెలియజేసారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా శ్రీశ్రీ రమ్యానంద భారతి మహాస్వామి పాల్గొంటారు అని నిర్వాహకులు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సుబ్రమణ్యం రెడ్డి, చేజర్ల.హరి కృష్ణ, సురేష్, భువన్ కిషోర్, శేఖర్, గరికపాటి.రమేష్. తదితరులు పాల్గొన్నారు...

# ప్రజా సమస్యల పై పోరాటమే ప్రజాభూమి లక్ష్యం

## శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా ప్రజా భూమి క్యాలెండర్ ఆవిష్కరణ



ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రజల సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకొస్తున్న ప్రజాభూమి దినపత్రిక క్యాలెండర్‌ను, బొజ్జల.వెంకట్ సుధీర్ రెడ్డి చేతుల మీదుగా గవర్నమెంట్ ఏరియా హాస్పిటల్‌లో ఘనంగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..ప్రజల పక్షాన నిలిచే వార్తలతో ప్రజాభూమి విశ్వసనీయతను సంపాదించుకుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పై బాధ్యతాయుతంగా స్పందిస్తూ జర్నలిజాన్ని కొనసాగిస్తున్న పత్రికగా ప్రజాభూమి ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ప్రజలతో కలిసి, ప్రజల కోసమే పని చేసే ప్రజాభూమి ప్రయాణం మరింత బలపడాలని కార్యక్రమానికి హాజరై పలువురు నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయకుమార్, నాగమల్లి దుర్గాప్రసాద్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేణు, ప్రజాభూమి శ్రీకాళహస్తి నియోజకవర్గ ఇన్చార్జి పెరిమిడి రఘు, సుధీర్, ధన శేఖర్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు...

# చెరువుమట్టి తరలింపుపై జనాగ్రహం

## వాహనాలను అడ్డుకున్న గ్రామస్థులు

## వాహనాల ముందు నిలబడి నిరసన

ప్రజాభూమిప్రతినిధి - నగరి



మున్సిపల్ పరిధి నెత్తం కండ్రిగ వద్ద చెరువు మట్టిని రైల్వే పనుల పేరిట విచ్చలవిడిగా తరలించడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం చెరువులో మట్టి తరలింపును ప్రత్యక్షంగా పరిశీంచిన వారు చెరువులోని రాక్షస గోతులను చూసి ఆగ్రహావేశాలకు లోనయ్యారు. ఇతాచీ, జేసీబీ లాంటి వాహనాలతో సుమారు 40 అడుగుల లోతు గోతులు తీసి మట్టి తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్నారు. వాహనాల వద్ద తమనిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నిరసనకారులు మాట్లాడుతూ ఇంతలా మట్టి తరలిస్తుంటే అధికారులు చోద్యం చూస్తున్నారన్నారు. కాంట్రాక్టరును నిలధీస్తే కలెక్టర్, రెవిన్యూ అధికారులు అనుమతులు ఇచ్చారంటూ తెలుపుతున్నారన్నారు. ఇలా గోతులు తవ్వేస్తే వర్షాలకు చెరువు నిండే సమయంలో గోతులు తెలియక మనుషులుగానీ, పశువులు గానీ దిగితే ప్రమాదాలబారిన పడాల్సిందే అన్నారు. వ్యవసాయానికి చెరువు మట్టి తోలుకోవడానికి కూడా అనుమతి ఇవ్వని అధికారులు వీటికి ఎలా అనుమతిచ్చారన్నారు. ఉపాధి పనుల్లోనే పూడికతీత సమయంలో యంత్రాలు వాడకూడదని తేల్చిచెప్పే అధికారులు ఇప్పుడు ఎందుకు పట్టించుకోవడం లేదన్నారు. ఇరిగేషన్‌శాఖ అధికారులు వెంటనే స్పందించి అక్రమ మట్టితరలింపును ఆపాలన్నారు. ఈ కార్యక్రమంలో రమేష్‌రెడ్డి, ధనపాల్‌రెడ్డి, దేవరాజులు, పురుషోత్తం, కుప్పుస్వామి, పీతాంబరం తదితరులు ఉన్నారు.

ప్రజాభూమి
తిరుపతి, చిత్తూరు 10
ఆదివారం 11 జనవరి 2025

# శ్రీసిటీని సందర్శించిన ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అధికారుల బృందం

### - లలిత్‌పూర్‌లో బల్క్ డ్రగ్ ఫార్మా పార్క్ అభివృద్ధికై శ్రీసిటీ నమూనా అధ్యయనం

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీసిటీ, వరదయ్యపాలెం




ఉత్తరప్రదేశ్ రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి మండలి యుపిఎస్ఐడిఏకి చెందిన తొమ్మిది మంది సభ్యుల ప్రతినిధి బృందం, కే.పి.ఏం.జి ప్రతినిధులతో కలసి శనివారం శ్రీసిటీని సందర్శించింది. యుపిలోని లలిత్‌పూర్‌లో అభివృద్ధి చేస్తున్న బల్క్ డ్రగ్ ఫార్మా పార్క్ నేపథ్యంలో శ్రీసిటీ అభివృద్ధి నమూనా అధ్యయనం కోసం ప్రధానంగా




వీరి పర్యటన సాగింది. ప్రిన్సిపల్ జనరల్ మేనేజర్ రాజీవ్ త్యాగి నేతృత్వంలో విచ్చేసిన బృందానికి శ్రీసిటీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మార్కెటింగ్ ఆర్. శివశంకర్ సాదర స్వాగతం పలికారు. అధికారుల ను స్వాగతించిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, దేశంలోని వివిధ రాష్ట్రాల పారిశ్రామిక సంస్థలు శ్రీసిటీ మోడల్‌ను అధ్యయనం చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ పర్యటనలో వారి పరిశీలనలు, సూచనలు శ్రీసిటీ భవిష్యత్ పారిశ్రామిక అభివృద్ధి కార్యక్రమాలకు మరింత దోహదపడతాయని పేర్కొన్నారు. చర్చల సందర్భంగా శ్రీసిటీ ప్రపంచశ్రేణి మౌలిక వసతులు, బలమైన అనుసంధానం, పెట్టుబడి అవకాశాలు, వ్యాపార అనుకూలతలు, ఐ ఏఎల్ ఏ ప్రయోజనాలు, బయోటెక్ మరియు ఫార్ములేషన్లతో సహా శ్రీసిటీ బహుళ రంగాల తయారీ సామర్థ్యం గురించి వారికి సమగ్ర ప్రెజెంటేషన్ ఇచ్చారు. బృందంలోని ఇన్వెస్ట్ యూపీ – ఇన్వెస్ట్‌మెంట్ ప్రొమోషన్ జనరల్ మేనేజర్ అనురుద్ధ క్షత్రియ సహా పలువురు సీనియర్ అధికారులు చర్చల్లో పాల్గొని ఉత్తమ ఆచరణలు, ప్రభుత్వ సహకారం, సుస్థిరత చర్యలు, పబ్లిక్ – ప్రైవేట్ భాగస్వామ్యం తదితర అంశాలపై పరస్పర అభిప్రాయాలను పంచుకున్నారు. శ్రీసిటీ ప్రణాళిక, అమలు పట్ల సంతృప్తి వ్యక్తం చేసిన రాజీవ్ త్యాగి, శ్రీసిటీ మౌలిక వసతులు, వ్యాపారానుకూల వాతావరణం దేశవ్యాప్తంగా అనుసరించదగిన ప్రమాణాలుగా ప్రశంసించారు. తమ పర్యటనకు సహకరించిన శ్రీసిటీ ఎండీ మరియు యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పర్యటనలో భాగంగా ప్రతినిధి బృందం శ్రీసిటీ పరిసరాలతో పాటు స్థానిక యాక్సలెంట్ ఫార్మా, నిప్పాన్ ఎక్స్ప్రెస్ పరిశ్రమలను సందర్శించారు. పరిశ్రమల అధికారులతో చర్చించి, కార్యకలాపాలను పరిశీలించారు...

# విష్ణు బెరియం ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో 'ఆర్వో' ప్లాంట్ ఏర్పాటు



ప్రజాభూమి ప్రతినిధి – ఏర్పేడు

తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం కందాడ పంచాయతీ కుక్కలవారి కండ్రిగ గ్రామంలో అర్వో వాటర్ ప్లాంట్ విష్ణు బేరియం ప్రైవేట్ లిమిటెడ్ వారి సహకారంతో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల.వెంకట సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పేడు మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పేరం.నాగరాజ నాయుడు సమక్షశీలో ప్రారంభోచ్చవం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పేరం ధనం జయులు నాయుడు, మరియు శివశంకర్ రెడ్డి, సూరినాయుడు, మోహన్ నాయుడు, హేమశ్రీ , బాబు నాయుడు, కేశినేని సుబ్రహ్మణ్యం, రవినాయుడు, సీతాపతి ఆచారి, క్రిష్ణప్ప మొదలియర్, రాఘవేంద్ర, రాచటి సుబ్రహ్మణ్యం, గుణాయాదవ్, కే.కే రమణ, చిరంజీవులు నాయుడు, డాక్టర్ మునెయ్య, భూపతి నాయుడు చంద్రశేఖర్ నాయుడు, అశ్వద్ధామా, హంస, మనోజ్, తేజ, మునెయ్య, బాలాజీ, బాబునాయుడు నరేంద్ర, మునేశ్వర్, సత్యం, సురేష్, రాజా, రాజగోపాల్, ఏర్పేడు మండల టీడీపీ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు...

# కొండేపాటి సత్యనారాయణ చౌదరి చిత్రపటానికి నివాళులర్పించిన .. నేదురుమల్లి

ప్రజా భూమి ప్రతినిధి – వెంకటగిరి టౌన్



వెంకటగిరి నియోజకవర్గ వైయస్సార్సీపి సమన్వయకర్త గౌరవ శ్రీ నేదురుమల్లి రామ్ కుమార్ రెడ్డి ఈరోజు సుళ్ళూరుపేట కు చెందిన నాయకులు కొండేపాటి గంగా ప్రసాద్ అన్నగారు కొండేపాటి సత్యనారాయణ చౌదరి ఇటీవల మరణించినారని తెలుసుకొని సుళ్ళూరుపేట లోని వారి నివాసానికి వెళ్లి వారి యొక్క చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించి వారియొక్క కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు...

# శివయ్య సేవలో ఇస్రో చైర్మన్ కి ప్రత్యేక దర్శనం



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానానికి ప్రస్తుత ఇస్రో చైర్మన్, భారతీయ ఏరోస్పేస్ ఇంజనీర్, క్రయోజెనిక్



ఇంజనీరు, రాకెట్ శాస్త్రవేత్త డాక్టర్ వి.నారాయణన్ శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దర్శనానికి విచ్చేయడం జరిగింది. ధర్మకర్తల మండలి అధ్యక్షుడు కొట్టే సాయి ప్రసాద్ సాదరంగా స్వాగతం పలికి శ్రీ జ్ఞాన ప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. దర్శనం అనంతరం వేదపండితులు వేద మంత్రాలతో ప్రత్యేక ఆశీర్వచనాలు అందించగా.. ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ స్వయంగా వాయులింగేశ్వరుని తీర్థప్రసాదాలు, చిత్రపటం మరియు శేషవస్త్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తల మండలి సభ్యులు గురప్ప శెట్టి, గోపి, పగడాల మురళి, దేవస్థానం ఏ.ఈ.ఓ విద్యాసాగర్ రెడ్డి, ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# అంగరంగ వైభవంగా మొదలైన పక్షులు పండుగ

### - ఏర్పాట్లు పరిశీలించిన జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు

ప్రజాభూమిప్రతినిధి – దొరవారిసత్రం

ఫ్లెమింగో ఫెస్టివల్ మొదటి రోజు మండల పరిధిలోని నేలపట్టు పక్షుల కేంద్రంలో అంగరంగ వైభవంగా మొదలైంది. మొదటి రోజు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో నేలపట్టుకు వచ్చిన పక్షుల వీక్షకులతో నేలపట్టు కళకళలాడింది. ముఖ్యంగా మొదటి రోజు తిరుపతి జిల్లా




ఎస్పీ సుబ్బరాయుడు నేలపట్టుకు విచ్చేసి ఏర్పాట్లును పరిశీలించారు. నేలపట్టు పక్షుల కేంద్రం ఫ్లేమింగో ఫెస్టివల్ ఇన్చార్జి అయిన శ్రీకాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి తో మాట్లాడి ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని సూచించారు. ముఖ్యంగా ఏపీ టూరిజం గెస్ట్ హౌస్ సమీపంలో అధికార యంత్రాంగం ఏర్పాటు చేసిన స్టేజిపై పలు పాఠశాలల విద్యార్థులు నృత్యాలతో అలరించారు. రెవిన్యూ శాఖ శ్రీకాళహస్తి ఆర్డిఓ బాను ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో తాసిల్దార్ సైలాకుమారి వీఐపీ గ్యాలరీలో ముఖ్యమైన అతిధులకు స్వాగతం పలికారు. అంతేకాకుండా పోలీస్ శాఖ నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు ఆధ్వర్యంలో నాయుడుపేట రూరల్ సిఐ సంగమేశ్వర రావు సహకారంతో దొరవారిసత్రం మండల ఎస్సై అజయ్ కుమార్ భద్రత ఏర్పాటలను పరివేక్షించారు. దానితోపాటు ఫారెస్ట్ అధికారులు, వైల్డ్ అఫ్ అధికారులు ,ఆర్డబ్ల్యూఎస్ అధికారులు, పంచాయతీరాజ్ శాఖ అధికారులు, వారికి కేటాయించిన పనులలో లోటుపాట్లు లేకుండా చూసుకుంటూ మొదటిరోజు దిగ్విజయంగా అంగరంగ వైభవంగా పక్షుల పండుగను విజయవంతం చేశారు. పలు పాఠశాల, కళాశాల విద్యార్థులు నేలపట్టు చెరువుపై చేరుకొని పక్షులను వీక్షించారు.

# ముఖ్యమంత్రి కుటుంబం స్వగ్రామంకు రానుండడంతో నారావారిపల్లెకు సంక్రాంతి శోభ సంతరించుకొంది

### పర్యటన కార్యక్రమాలను పర్యవేక్షించిన ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా కలెక్టర్, ఎస్పీ సుబ్బరాయుడు.

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి.



సంక్రాంతి పండుగకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు కుటుంబ సభ్యులు నారావారి పల్లెకు రానున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది: ఎమ్మెల్యే పులివర్తి నాని. ఈ సందర్భంగా ముందస్తు ఏర్పాట్లను ఎమ్మెల్యే పులివర్తి నాని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్, ఎస్పి సుబ్బరాయుడుతో పాటుగా జిల్లా అధికారులతో కలిసి నారావారిపల్లె ను సందర్శించారు. జిల్లా అధికార యంత్రాంగంతో స్థానిక నాయకులతో ఎమ్మెల్యే పులివర్తి నాని, కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు కలిసి ఎవరెవరు ఏఏ బాధ్యతలు నిర్వహించాలి అన్న దాని పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్యమంత్రి చేతుల మీదుగా ప్రారంభించనున్న భవనాలను, ఆయన పరిశీలించనున్న ప్రాంతాలను అధికారులతో కలిసి పరిశీలించారు.



జరుగుతున్న ఏర్పాట్లను పర్యవేక్షించి కొన్ని సూచనలు చేశారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చే వారికి త్రాగునీరు, ఆహార వసతి, వాహన పార్కింగ్ తదితర అంశాల పై పోలీస్, రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులతో సమీక్షించారు. ముఖ్యమంత్రి పర్యటన ముగిసే అంతవరకు ఎలాంటి లోటు లేకుండా జాగ్రత్తగా అన్ని రకాల చర్యలు చేపట్టాలని అన్ని శాఖల అధికారులకు దిశా నిర్దేశం చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కుటుంబం, నందమూరి కుటుంబం ముఖ్యమంత్రి స్వగ్రామం నారావారిపల్లెకు రావడం ఆనవాయితీగా వస్తున్న విషయం విదితమే. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు వస్తున్నారని అధికారిక ప్రకటనతో ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి అక్కడ జరుగుతున్న పనులను కార్యక్రమాలను పర్యవేక్షించారు. ముఖ్యమంత్రి కుటుంబ సభ్యులు ఉన్నంత వరకు పర్యటన సజావుగా సాగేలాగా అన్ని రకాల జాగ్రత్త చర్యలు తీసుకోవాలని జిల్లా అధికారులను కోరారు...

# గూడూరు టైక్వాండో విద్యార్థులు కావలిలో టైక్వాండో అసోసియేషన్ కలర్ బెల్ట్ పరీక్షలు విజయవంతం

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్




నెల్లూరు జిల్లా కావలి పట్టణంలో టైక్వాండో అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కలర్ బెల్ట్ పరీక్షలు ఘనంగా జరిగాయి. ఈ పరీక్షలకు మొత్తం 40 మంది క్రీడాకారులు పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి 2వ పట్టణ పోలీస్ స్టేషన్ సీఐ వి.గిరిబాబు చీఫ్ గెస్ట్‌గా హాజరయ్యారు. వార్డు కౌన్సిలర్ సనం హరి, షాదీ మందిర్ ప్రెసిడెంట్ షేక్ రసూల్ ముఖ్య అతిథులుగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా నెల్లూరు జిల్లా టైక్వాండో అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జి.శ్రీనివాసులు మాస్టర్, కోచ్‌లు జరిబాబుల్ మరియు సురేష్ పాల్గొని క్రీడాకారులను ప్రోత్సహించారు. గూడూరు నుంచి 9 మంది విద్యార్థులు ప్రమోషన్, గూడూరు నుంచి 9 మంది



విద్యార్థులు కలర్ బెల్ట్ పరీక్షల్లో పాల్గొని ఉత్తీర్ణులయ్యారు. వారి వివరాలు ఇలా ఉన్నాయి, ఉజ్వల్ – గ్రీన్ బెల్ట్, హిమాన్షు – రెడ్ బెల్ట్, ధ్రువాన్స్ – రెడ్ బెల్ట్, జితిన్ ప్రభ, రెడ్ వన్ బెల్ట్, సాహితి – బ్లూ వన్ బెల్ట్, మనస్వి – బ్లూ వన్ బెల్ట్, భువన్ రావు – బ్లూ వన్ బెల్ట్, మాహిర – బ్లూ బెల్ట్, అబ్దుల్ – రెడ్ బెల్ట్ ఈ పరీక్షల్లో విజయం సాధించిన 9 మంది విద్యార్థులు ప్రమోటెడ్ అయ్యారు. ఈ సందర్భంగా సీఐ వి.గిరిబాబు మాట్లాడుతూ.. విద్యార్థులు క్రీడలలో అత్యున్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం అతిథుల చేతుల మీదుగా విద్యార్థులకు బెల్టులు అందజేశారు. జిల్లా జనరల్ సెక్రెటరీ జి.శ్రీనివాసులు మాస్టర్ మాట్లాడుతూ..గూడూరు నుంచి వచ్చిన క్రీడాకారుల ప్రదర్శన ఎంతో ప్రశంసనీయమని తెలిపారు. గూడూరు కోచ్ శిక్షణలో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించారని పేర్కొంటూ గూడూరు కోచ్‌ను "బెస్ట్ కోచుగా అభినందించారు. త్వరలో జరగబోయే జిల్లా స్థాయి టైక్వాండో అసోసియేషన్ మీట్‌ను కావలిలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. కార్యక్రమానికి హాజరైన అతిథులు, తల్లిదండ్రులు విద్యార్థులు భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు...

# ఫ్లెమింగో ఫెస్టివల్ లో భాగంగా శ్రీసిటీ, క్రియా యూనివర్సిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక సదస్సు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీసిటీ, వరదయ్యపాలెం




శనివారం ప్రారంభమైన ఫ్లెమింగో ఫెస్టివల్ లో ఎంపిక చేసిన ఐదు కీలక వేదికలలో ఒకటైన శ్రీసిటీ, చిత్తడి నేలల పరిరక్షణ మరియు సుస్థిర పర్యాటకం అంశం పై వినూత్న ఆలోచనలు రేకెత్తించే సదస్సుకు వేదికగా నిలిచింది. ఈ సదస్సును శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, తిరుపతి సర్కిల్ ఫారెస్ట్ కన్జర్వేటర్ సి.సెల్వం, పర్యాటకశాఖ రీజినల్ డైరెక్టర్ రమణ ప్రసాద్, బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ బి ఎన్ హెచ్ ఎస్ డా. సత్య సెల్వం సమక్షంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ రంగాల ప్రతినిధులు, క్రియా యూనివర్సిటీ అధ్యాపకులు, విద్యార్థులు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు. సూళ్లూరుపేటలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్స్‌లో శ్రీసిటీ ప్రగతిని ప్రతిబింబిస్తూ ఏర్పాటు చేసిన స్టాల్ ను సూళూరుపేట ఎమ్మెల్యే డాక్టర్ విజయశ్రీ ప్రారంభించారు. వివిధ తయారీ రంగాల్లో శ్రీసిటీ సాధించిన పారిశ్రామిక విజయాలను ప్రతిబింబించే ఉత్పత్తి నమూనాలు, సమాచార ప్రదర్శనలు సందర్శకులను ఆకర్షించాయి. క్రియా యూనివర్సిటీ, శ్రీసిటీ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా నిర్వహించిన ఈ జాతీయ సదస్సుకు బాంబే నేచురల్ హిస్టరీ సొసైటీ బి.ఎన్.హెచ్.ఎస్ సాంకేతిక సహకారం అందించింది. శాస్త్రవేత్తలు, సంరక్షణ నిపుణులు, విధాన నిపుణులు, ఎన్జీఓలు కలిసి పులికాట్ సరస్సు




పర్యావరణ, సామాజిక, ఆర్థిక ప్రాధాన్యత పై విస్తృత చర్చలు జరిపారు. వలస పక్షులు ప్రత్యేకించి ఫ్లెమింగోల ఆవాసాల రక్షణకు పరిశ్రమ, సమాజ భాగస్వామ్యం అవసరమని నిపుణులు సూచించారు. రోజంతా కొనసాగిన ఈ కార్యక్రమాన్ని రెండు ప్రధాన సెషన్లుగా నిర్వహించారు. మొదటి సెషన్‌లో చిత్తడి ప్రాంతాల సంరక్షణ మరియు స్థిరమైన ఎకోటూరిజం పై చర్చ జరగగా..రెండో సెషన్‌లో పక్షిజాతి వైవిధ్యం, వెట్ల్యాండ్ నిర్వహణ, గ్లోబల్ గుర్తింపు అంశాలపై విశ్లేషణ జరిగింది. ఈ సదస్సులో దేశ, విదేశాల ప్రముఖ సంస్థలకు చెందిన అనుభవజ్ఞులైన వక్తలు, ప్యానలిస్టులు పాల్గొన్నారు. వీరిలో డా.అజిత్ కుమార్ పట్నాయక్ చీలిక డెవలప్మెంట్ అథరిటీ, ఏ.ఎం.అరవింద్ స్టేట్ అఫ్ ఇండియన్ బర్డ్స్, శ్రీధర్ ఏ వీసా వోరా ఉదయ్ గుజరాత్ ఫారెస్ట్ డిపార్ట్మెంట్, డా.సునీల్ గురట్టు నేషనల్ ఇన్స్టిట్యూట్ అఫ్ హైడ్రాలజీ, డా.రిద్ధికా రమేష్ ఎస్ ఏసిఓఎన్ గయోమిని పనగోడ యూనివర్సిటీ అఫ్ కలంబో, రాజ్‌దీప్ మిత్ర విల్డలైఫ్ ఇన్స్టిట్యూట్ అఫ్ ఇండియా, డా. పి.సత్యసెల్వం బిఎన్ హెచ్ ఎస్ హరీష్ ఏ.ఎస్. (ఐ ఐ ఎస్ ఈ ఆర్ తిరుపతి), అమితావ్ మోహంతీ ఇస్రో డా. బుబేష్ గుప్తా యూనివర్సల్ ఎకానమీ ఫౌండేషన్ తదితరులు ఉన్నారు. 2025 విజయాన్ని కొనసాగిస్తూ, ఈ సదస్సు పులికాట్ సరస్సును అంతర్జాతీయ ప్రాధాన్యత గల చిత్తడి నేలగా నిలిపే దిశగా సంరక్షణ, స్థిర పర్యాటకం, విధాన వినూత్నతలపై సహకార ప్రయత్నాలను మరింత బలోపేతం చేశాయి.

# రాయలసీమ రైల్వే హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిద్దాం

- తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ ను సాధిద్దాం
- బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల.గిరిధర్ కుమార్
- తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన తోనే రాయలసీమకు న్యాయం
- అర్హతలు ఉన్నా తిరుపతి రైల్వే డివిజన్ ప్రకటించకపోవడం అన్యాయం
- రేణిగుంటలో బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి భారీ ర్యాలీ




ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి

అన్ని అర్హతలు రైల్వే పరంగా డివిజన్ లేక తిరుపతి తీవ్ర నిర్లక్ష్యానికి గురి అవుతోందని తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ ఉద్యమంలో భాగంగా శనివారం రేణిగుంటలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. రాజకీయ పార్టీలకు అతీతంగా విద్యార్థి, యువజన, ఉద్యోగ, కార్మిక ప్రజాసంఘాల నాయకులతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. రేణిగుంట అంబేద్కర్ విగ్రహం నుంచి రైల్వే స్టేషన్ వద్ద గాంధీ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది. అనంతరం అక్కడ సభ నిర్వహించారు. సభను ఉద్దేశించి తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి కన్వీనర్ కుప్పాల గిరిధర్ కుమార్ మాట్లాడుతూ.. అన్ని అర్హతలు ఉన్నప్పటికీ దేశంలో నిర్లక్ష్యానికి గురి అవుతున్న దక్షిణ రాయలసీమను రైల్వే పరంగా ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. తిరుపతి రైల్వే బాలాజీ డివిజన్ ప్రకటించకపోవడం ద్వారానే సమ న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. తిరుపతి రేణిగుంట రైల్వే స్టేషన్ ల నుంచి ప్రతి ఏడాది 450 కోట్ల రూపాయలు ఆదాయం రైల్వే శాఖకు అందుతున్న ఈ ప్రాంతం నిర్లక్ష్యానికి గురి అవుతుందని విమర్శించారు. తిరుపతి - కాట్పాడి, శ్రీకాళహస్తి - నడికుడి, కడప - బెంగళూరు, ఓబులవారిపల్లి - కృష్ణపట్నం, పాకాల- ధర్మవరం, తిరుపతి - ఒంగోలు, రేణిగుంట - నంద్యాల మధ్య 1550 కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించి ఉన్న రైల్వే లైనులతో కలిపి అతి పెద్ద డివిజన్ గా తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ ప్రకటించవలసిన అవసరం, ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. కోస్తాంధ్ర ఏడు జిల్లాలలో మూడు డివిజన్లో ఒక జోన్ రైల్వే పరంగా అభివృద్ధి చెందుతుందని మిగిలిన జిల్లాలలో కూడిన దక్షిణ రాయలసీమ పూర్తిగా నిర్లక్ష్యానికి గురి అవుతుందని దుయ్యపట్టారు. ఒకే ఒక గుంతకల్లు రైల్వే డివిజన్ తో ఈ ప్రాంతం రైల్వేపరంగా అన్యాయానికి గురి అవుతోందన్నారు. తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ ప్రకటించడం ద్వారా సుమారు 15 వేల మందికి ప్రత్యక్షంగాను పరోక్షంగా ఉద్యోగ అవకాశాలు వస్తాయని తెలిపారు. రాయలసీమ జిల్లాలలోని బొప్పాయి టమోటా అరటి మామిడి పంటలను ఎగుమతి దిగుమతులు కోసం తిరుపతిని బాలాజీ రైల్వే డివిజన్ గా ప్రకటించవలసిన అవసరం ఉందన్నారు. 2003 సంవత్సరంలో కొత్త జోన్ లు 9 నుండి 16 కు పెంచినా, డివిజన్ల సంఖ్య 69కి పెంచారు. కానీ, బాలాజీ రైల్వే డివిజన్ ప్రకటించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తిరుపతి డివిజన్ స్థానంలో 30 కిలోమీటర్ల మధ్య విజయవాడ డివిజన్ ఉండగా గుంటూరు డివిజన్ కొత్తగా ప్రకటించారని తెలిపారు. తిరుపతి ఫిలిం సొసైటీ చైర్మన్ వేణుగోపాల్ రెడ్డి, బుచ్చి బాబు నాయుడు, చాంబర్ ఆఫ్ కామర్స్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కేవీ చౌదరి, రైల్వే పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు హసన్ సాహెబ్, జి జయంతి కుమార్, సిఆర్ కే శేషగిరిరావు, రేణిగుంట సర్పంచి నగేష్ తదితరులు మాట్లాడుతూ.. కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వెలసిన పుణ్యక్షేత్రం తిరుపతి, దక్షిణ కాశీ వెలుతున్న శ్రీకాళహస్తి, సత్య ప్రమాణాలకు నెలవైన శ్రీ కాణిపాక వరసిద్ధి వినాయక స్వామి ఆలయం వంటి పుణ్యక్షేత్రాలు శ్రీ సిటీ వంటి పారిశ్రామిక వాడ, శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం, మంగంపేట ముగ్గురాయి ఘనులు, గూడూరు బొసైట్ ఘ నులు ఎగుమతులు దిగుమతులు కోసం తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ ద్వారా సరుకు రవాణాకు సులభతరం అవుతుందని తెలిపారు. బాలాజీ రైల్వే డివిజన్ ప్రకటించేశేత వరకు ఉద్యమం ఆగదని హెచ్చరించారు. గుంటూరు డివిజన్ ను అయినా తిరిగి బాలాజీ డివిజన్ కు మార్చాలని తమకు న్యాయం చేయని పక్షంలో ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తిరుపతి బాలాజీ రైల్వే డివిజన్ సాధన సమితి నాయకులు నెహ్రూ రాజు,బలరాం నాయుడు,సిఆర్ఎస్ రాజు, హేమంత్, నజీర్ భాష, శ్రీనివాసులు, సుధాకర్, కళాధర్, టీవీ రావు,సుబ్బరాయుడు, పుష్ప రాజ్, రమణ రావు, చరణ్, నీలేష్, అనిల్ కుమార్, అశోక్,జ్యోతి నారాయణ, రావణ, క్యాటరింగ్ నాగేంద్ర, బాబు, మునయ్య,మురగ ప్రసాద్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# శ్రీ మూలస్థానం ఎల్లమ్మ తల్లి సంక్రాంతి మహోత్సవాల గోడ పత్రికలు, కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే పులివర్తి నాని ..!

- ఈ వేడుకల్లో అందరూ ఐక్యమత్యంతో పండగను విజయవంతంచేయాలనిపిలుపు..
- పారిశుధ్యం, భద్రత, తాగునీరు వంటి సౌకర్యాలలో ఎటువంటి లోటుపాట్లు ఉండకూడదని
- అధికారులను ఆదేశించిన ఎమ్మెల్యే..



ప్రజా భూమి ప్రతినిధి ,చంద్రగిరి:

చంద్రగిరిలో కొలువై ఉన్న గ్రామ దేవతశ్రీ మూలస్థానం ఎల్లమ్మ తల్లి సంక్రాంతి మహోత్సవాల కరపత్రాలు మరియు గోడపత్రికలు చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని చేతుల మీదుగా ఆలయ ఈఓ, ఆలయ చైర్మన్, పాలకమండలి సభ్యులు, పట్టణ అభివృద్ధి కమిటీ సభ్యులు, అధికారులు, అనధికారులతో కలిసి అత్యంత వైభవంగా ఆవిష్కరించారు. ఈ క్రమంలోముందుగా ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యే పులివర్తి నాని కి ఆలయ అర్చకులు వేద మంత్రోచ్చారణలతో, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, నియోజకవర్గ ప్రజల క్షేమం కోసం మొక్కు లు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ: ఏళ్ల తరబడి వస్తున్న సంప్రదాయం ప్రకారం ఈ సంక్రాంతి ఉత్సవాలుఐదు రోజుల పాటు అమ్మవారు వివిధ అలంకరణలోభక్తులకు దర్శనమివ్వను న్నారు. ఈ ఐదు రోజుల ఉత్సవాల్లో నియోజకవర్గ ప్రజలందరూ పాల్గొని అమ్మవారి కృపాకటాక్షాలకు పాత్రులు కావాలని కోరారు. సంక్రాంతి ఉత్సవాలు మన భక్తికి, నమ్మకానికి ప్రతీకలు. ప్రతి ఒక్కరూ కక్షలు, విభేదాలు పక్కన పెట్టి, ఐక్యమత్యంతో పండగను జరుపుకోవాలని తెలిపారు.



**సంక్రాంతి మహోత్సవాలలో భాగంగా రోజువారీ ఉత్సవాలవివరాలు:**

జనవరి 14 మొదటి రోజు ఉదయం: పెద్దశేష వాహనంపై శ్రీ లక్ష్మీదేవి అలంకారంలో అమ్మవారి దర్శనం. సాయంత్రం: గజవాహనంపై గజలక్ష్మి అలంకారంలో అమ్మవారి ఊరేగింపు. జనవరి 15 రెండవ రోజు సాయంత్రం: భూత వాహనంపై శ్రీ మహిషాసుర మర్దిని అలంకారంలో అమ్మవారి భీకర రూపదర్శనం. జనవరి 16 మూడవ రోజు ఉదయం 8:00 గంటలకు: చంద్రగిరి పట్టణ పురవీధుల్లో అత్యంత వైభవంగా రథోత్సవం. సాయంత్రం: శ్రీ దుర్గాదేవి అలంకారంలో అమ్మవారి దర్శనం. జనవరి 17 నాల్గవ రోజు - ప్రధాన ఘట్టం,మధ్యాహ్నం 2:00 గంటలకు: అశ్వ వాహనంపై శ్రీ మూలస్థాన ఎల్లమ్మ తల్లి కొండ చుట్టూ జరిగే "గిరి ప్రదక్షిణ/మహోత్సవం" ప్రారంభం. ఇది ఉత్సవాల్లోనే అత్యంత విశిష్టమైన ఘట్టం. జనవరి 18 ఐదవ రోజు ఉదయం: వసంతోత్సవం కార్యక్రమం. సాయంత్రం: తోట మహోత్సవంతో సంక్రాంతి మహోత్సవాలు అత్యంత వైభవంగా ముగుస్తాయి. ఉత్సవాల నిర్వహణలో అధికారుల పాత్రపై ఎమ్మెల్యే జారీ చేసిన స్పష్టమైన ఆదేశాలు... అధికారులు కేవలం కార్యాలయాలకే పరిమితం కాకుండా, స్వయంగా క్షేత్రస్థాయికి వచ్చి పనులను పరిశీలించాలి. పంచాయతీ అధికారులు అవసరమైతే అదనపు సిబ్బందిని నియమించుకుని, పట్టణాన్ని శుభ్రంగా ఉంచాలి. అమ్మవారు ఊరేగింపుగా వెళ్లే కొండ చుట్టూ దారిని ముందుగానే శుభ్రం చేయించి, ఎటువంటి ఆలస్యం కాకుండా అమ్మవారు సమయానికి గ్రామానికి చేరుకునేలా సరైన భద్రతా చర్యలు తీసుకోవాలి. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని తాగునీరు, క్యూలైన్లు మరియు భద్రతా ఏర్పాట్లలో రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలి. ఎటువంటి లోటుపాట్లు లేకుండా అధికారులు ప్రతి ఒక్కరు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. శ్రీ మూలస్థానం ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ఈ ఏడాది సంక్రాంతి సంబరాలు మునుపెన్నడూ లేని విధంగా అత్యంత వైభవంగా జరగాలి. ప్రతి ఒక్కరూ ఒక బాధ్యతగా ఈ మహోత్సవంలో భాగస్వాములు కావాలని కోరుతున్నట్లు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కే.మమత,ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి,తహసిల్దార్ శివ రామ సుబ్బయ్య, ఎంపీడీవో అమర్ నాథ్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి,టిడిపి నాయకులు రమేష్ రెడ్డి, గౌస్ భాష,మండల అధ్యక్షుడు ఏజీ పల్లి బాల,ప్రధాన కార్యదర్శి కొండూరు ప్రవీణ్ రాయల్,పట్టణ అధ్యక్షుడు సక్కూరి ధనంజయ రెడ్డి,రాజు గారి వినోద్ కుమార్ రెడ్డి, ఉగ్రాణంగురునాథం రెడ్డి,కుమార్ రాజా రెడ్డి,గిరిధర్ రెడ్డి, డిస్ గోపి,కే .శంకర్,తో పాటు కూటమి నాయకులు, కార్యకర్తలు,ఆలయ పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నారావారిపల్లెకు రానున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

- ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో చిన్నపాటి లోపాలకు తావివ్వరాదు- జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

- ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ముందస్తు భద్రత ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలి- ఎస్పీ సుబ్బరాయుడు







ప్రజాభూమి ప్రతినిధి - తిరుపతి కలెక్టరేట్ :

ఈ నెల 12 వ తేదీన సంక్రాంతి పండుగ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తన స్వగ్రామమైన నారావారి పల్లె రానున్న తరుణంలో పర్యటన ఏర్పాట్లలో చిన్నపాటి లోపాలకు తావివ్వరాదని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సిఎం పర్యటన ఏర్పాట్లపై నారావారిపల్లెలో ప్రైమరీ హెల్త్ సెంటర్ లో ( ముందస్తు భద్రత లైజన్) భాగంగా ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, తిరుపతి ఆర్ డి ఓ రామ్మోహన్, డి.పి. ఓ సుశీల దేవి, అడిషనల్ ఎస్పీలు, అధికారులతో కలిసి సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ నెల 12 వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు నారావారిపల్లె కు రానున్నారని తెలిపారు. ముందుగా సాయంత్రం 5.20 గంటలకు రంగంపేట వద్ద ఏర్పాటు చేసిన హెలిపాడ్ కు చేరుకుని అనంతరం రోడ్డు మార్గాన వారి స్వగ్రామమైన నారావారి పల్లె చేరుకొని బసచేయనున్నారు. ముఖ్యమంత్రి నారావారిపల్లెలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభోత్సవం చేయనున్నారని తెలిపారు. ఎస్పీ మాట్లాడుతూ హెలిప్యాడ్ వద్ద పోలీస్ శాఖ తరపున బందోబస్తు పక్కాగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని, హెలిప్యాడ్ నుంచి వారి ఇంటి వద్ద వరకు పనులను జాగ్రత్తగా చూసుకోవాలని పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. సమీక్ష అనంతరం జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్,ఎస్పీ సుబ్బరాయుడు, సంబంధిత అధికారులతో కలిసి ముఖ్యమంత్రి పర్యటించు ప్రదేశాలు, ప్రారంభోత్సవం చేయనున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి లు, తిరుపతి ఆర్డిఓ రామ్మోహన్, సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రీ సర్వే పూర్తిఅయిన గ్రామాల రైతులకు పట్టాదారు పాసుపుస్తాకాల పంపిణీ

- నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు



ప్రజాభూమిప్రతినిధి - చిల్లకూరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ-సర్వే కార్యక్రమాన్ని చిల్లకూరు మండలం లో పూర్తి చేసుకున్న గ్రామాల రైతులకు చిల్లకూరు తహసీల్దార్ కే. శ్రీనివాసులు వారి సిబ్బందితో కలసి పట్టాదారు పాసు పుస్తకాలను రైతులకు పంపిణీ చేస్తున్న విషయం తెలిసిందే అయితే నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ మొగిలి వెంకటేశ్వర్లు శనివారం ఈ ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పట్టాదారు పాసు పుస్తకాల పంపిణి విషయంలో ఏ ఒక్క రైతు కూడా అసంతృప్తి చెందకూడదని ప్రతి ఫిర్యాదు మరియు అభ్యంతరాలను స్వీకరించి సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి రైతులకు న్యాయం చేయాలని ఆయన తెలిపారు ఎలాంటి అవకతవకులు జరిగిన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు చిల్లకూరు తహసీల్దార్ శ్రీనివాసులు లకు వారి సిబ్బంది కి పలు సూచనలు తెలియచేసారు ఈ కార్యక్రమం లో రెవెన్యూ ఇన్స్పెక్టర్ పూర్ణ చంద్ర , వీఆర్వో గిద్దలూరు రమణయ్య తదితరులు పాల్గొన్నారు

# పాదచారుడిని ఢీకొన్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.. వ్యక్తి మృతి



ప్రజాభూమిప్రతినిధి - తిరుచానూరు

తిరుచానూరు సమీపంలోని తనపల్లి జంక్షన్ వద్ద శనివారం తెల్లవారుజామున జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. విజయవాడ నుంచి బెంగళూరు వైపు వెళ్తున్న విజయానంద ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు (ఎమ్ హెచ్12 విటి1593) పాదచారుడిని ఢీకొనడంతో ఈ విషాద ఘటన చోటుచేసుకుంది. పోలీసుల కథనం మేరకు, మృతుడు అనంతపురం జిల్లా సికేపల్లి గ్రామానికి చెందిన వెంకటేశ్వర రెడ్డి (43). తనపల్లె చైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న తన కుమార్తెను సంక్రాంతి సెలవుల సందర్భంగా ఇంటికి తీసుకెళ్లేందుకు తిరుపతికి వచ్చిన వెంకటేశ్వర రెడ్డి, తనపల్లి జంక్షన్ వద్ద రోడ్డు దాటుతున్న సమయంలో బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను 108 అంబులెన్స్ ద్వారా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందేలోపే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. ఈ ఘటనపై మృతుడి చిన్నమ్మ కుమారుడు మంజునాథ రెడ్డి తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, బస్సు డ్రైవర్ వినోద్ కుమార్‌ను అదుపులోకి తీసుకున్నారు. ఘటనపై తిరుపతి రూరల్ ఎస్సై జ్యోతి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఈ ప్రమాదంతో తనపల్లి జంక్షన్ ప్రాంతంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

# పండగ పేరుతో జూదాల జులురౌ కఠిన చర్యలు తప్పవు

- సంక్రాంతి మునుగులో అక్రమాలకు పాల్పడితే చట్టం తన పని చేస్తుందిలి
- పిచ్చాటూరు ఎస్సై బి. రాఘవేంద్ర



ప్రజాభూమి ప్రతినిధి - పిచ్చాటూరు :

సంక్రాంతి పండుగను దుర్వినియోగం చేస్తూ జూదాలు, కోడిపందాలు, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితేఎ కఠిన చట్టపరమైన చర్యలు తప్పవని పిచ్చాటూరు ఎస్సై బి. రాఘవేంద్ర హెచ్చరించారు. శనివారం ఆయన మాట్లాడుతూ పండుగలు కుటుంబాలకు ఆనందాన్ని తీసుకురావాల్సినవే కానీ విషాదానికి కారణం కాకూడదని ఆయన స్పష్టం చేశారు. జూదాలు, కోడిపందాలు, ప్రమాదకర బైక్ రైడింగ్‌లు వంటి చర్యలకు పూర్తిగా దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. చట్టాన్ని అతిక్రమించిన వారిపై ఎలాంటి మినహాయింపులు ఉండవని, కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తిరుపతి జిల్లా ఎస్పీ సుబ్బారాయుడు ఆదేశాల మేరకు, పుత్తూరు డీఎస్పీ పర్యవేక్షణలో, పుత్తూరు రూరల్ సీఐ రవీంద్ర ఆధ్వర్యంలో పిచ్చాటూరు పరిధిలో గట్టి పోలీసు నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామాలు, ప్రధాన రహదారులు, ప్రజా సమూహాలు ఏర్పడే ప్రాంతాల్లో ప్రత్యేక బందోబస్తు కొనసాగుతోందన్నారు. ప్రజల ధన మాన ప్రాణాల రక్షణే పోలీసు శాఖ ప్రథమ కర్తవ్యం అని పేర్కొన్న ఎస్సై, ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి సంక్రాంతి పండుగను కుటుంబ సమేతంగా, సంప్రదాయబద్ధంగా, సుఖసంతోషాలతో జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. చట్టానికి విరుద్ధంగా వ్యవహరించే వారిపై కఠిన చర్యలు తప్పవని మరోసారి స్పష్టం చేశారు.

# మోదట రోజు ఫ్లెమింగో ఫెస్టివల్ లో ముఖ్య చిత్రాలు





ఫ్లెమింగో ఫెస్టివల్ భాగంగా సూళ్లూరుపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన ప్రధాన వేదిక వద్ద శనివారం సాయంత్రం ప్రారంభమైన కార్యక్రమాలకు సంబంధించిన ముఖ్య అతిధుల ఫోటోలు







# సంక్రాంతి మన సంస్కృతి కి ప్రతీక వైష్ణవి పాఠశాల






ప్రజాభూమి పోరుమామిళ్ల :
శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా హరిదాసులు, భోగి మంటలు, సాంస్కృతిక కార్యక్ర మాలు, గాలిపటాలు ఎక్కించే కార్యక్ర మాలు జరిగాయి. పాఠశాల చైర్మన్ రామాను జులు మాట్లాడుతూ, రైతన్నల కష్టం, త్యాగం మనంద రికీ గుర్తు చేయడమే సంక్రాంతి పండుగ అని అన్నారు. వారి కష్టానికి ఫలితం ఇచ్చే పంట పండుగ సంక్రాంతి అని, రైతులు సిరులు పొందాలి, సమృద్ధిగా పంటలు పండాలని కోరారు.కరస్పాం డెంట్ శ్రీ డా. రామకృష్ణ మాట్లాడుతూ, భోగి పండుగ రోజున భోగి మంటలు వెలిగించి, పాత వస్తువులను దూరం చేయడం ఆనవాయితీ అని అన్నారు. ఇది మన సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక అని, కనుమ పండుగ రోజున పశువులను పూజించడం, జల్లికట్టు ఆడడం మన సంప్రదాయం అని వివరించారు.పాఠశాల ప్రిన్సిపల్ కళ్యాణి మాట్లాడుతూ, పొంగలి పండుగ మన సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. పొంగలి పండుగ రోజున సూర్యుడికి, మహాలక్ష్మికి, పొంగలి నైవేద్యం సమర్పించడం ఆనవాయితీ అని, ఇది మన ఐతిహ్యం, సంస్కృతికి ప్రతీక అని వివరించారు.పాఠశాల ఇంచార్జ్ కేశవ రాయుడు మాట్లాడుతూ, హరిదాసులు పాడే పాటలు, గాలిపటాలు ఎక్కిం చడం, ముగ్గులు వేయడం మన సంస్కృతికి, సంప్రదాయాలకు ప్రతీక అని అన్నారు. ఇది మన ఐతిహ్యం, సంస్కృతికి ప్రతీక అని వివరించారు. పాఠశాల వైస్ ప్రిన్సిపల్ నమిత మాట్లాడుతూ, సంక్రాంతి పండుగ విద్యార్థులకు సంప్రదాయాలను, సంస్కృతిని తెలియజేస్తుంది అని అన్నారు. ఈ పండుగ సందర్భంగా పాఠశాలలో జరిగిన కార్యక్రమాలు విద్యార్థులకు మరింత ప్రేరణనిస్తాయి అని కోరారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ, పూర్వ కాలంలో పల్లెటూళ్ళలో సంక్రాంతి సంబరాలు ఎంతో వైభవంగా జరిగేవి. గడ్డివాములు, గుడిసెలు అలంకరించేవారు. పొలాల్లో పంటలు పండి, రైతులు సంతోషంగా జరుపుకునే వారు. అలాగే, ఈ సంవత్సరం శ్రీ వైష్ణవి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్లో జరిగిన సంక్రాంతి సంబరాలు కూడా ఎంతో వైభవంగా పూర్వం తరహాలో ఘనంగా జరిగాయి.విద్యార్థులు గడ్డివాములు, గుడిసెలు తయారు చేసి, అలంకరించారు. హరిదాసులు పాడే పాటలకు, గాలిపటాలు ఎక్కించడానికి, ముగ్గులు వేయడానికి విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు



## ఘనంగా జరిగిన సప్తమ శ్రీవారి తిరుమల మహా పాదయాత్ర

ప్రజా భూమి, ధర్మవరం
ధర్మవరం పట్టణంలోని శనినారాయణ స్వామి దేవాలయంలో సప్తమ శ్రీవారి తిరుమల మహాపాదయాత్ర దిగ్విజయ విజయ సభ ఘనంగా నిర్వహించినట్లు దేవత కృష్ణమూర్తి, కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా దేవత కృష్ణమూర్తి మాట్లాడుతూ.. డిసెంబర్ 20వ తేదీ నుండి 28వ తేదీ వరకు ధర్మవరం నుండి తిరుమలకు కాలినడకన 110 మంది భక్తాదులు వెళ్లడం జరిగిందని, తదుపరి వారిని శనివారం శనినారాయణ స్వామి దేవస్థానంలో ఘనంగా సత్కరించి, వారి భక్తిని చాటుకోవడం జరిగిందని తెలిపారు. ఇటువంటి అవకాశం మాకు రావడం ఎంతో సంతోషించేదాయకమని గోవిందమాల ధారణ సేవా కమిటీ గురుస్వామి దేవత కృష్ణమూర్తి స్పష్టం చేశారు. తొలుత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వెంకటేశ్వర స్వామి పాటలను, భజనలను నిర్వహించారు.

## లీకేజీ తో అపరిశుభ్రం..
### -పట్టించుకోని మున్సిపల్ అధికారులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



దూపురం పట్టణంలో ప్రధాన సర్కిల్ రహమత్ పురం సర్కిల్. ఈ సర్కిల్ లో మున్సిపల్ నీటి సరఫరా పైపు లీకేజ్ కి గురై పక్షం రోజులు కావస్తున్నా ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదు. దీంతో నీళ్ల లీకేజీ తో ఆ ప్రాంతం అపరిశుభ్రంగా మారింది. ప్రతిరోజు మున్సిపల్ చైర్మన్, ఇంజనీర్లు, ఇతర అధికారులు అదే సర్కిల్ గుండా రాకపోకలు చేస్తుంటారు. లీకేజీ అని తెలిసినప్పటికీ మరమ్మత్తులు చేయిద్దామని.... చేద్దామని ఎవరూ ముందుకు రాకపోవడం గమనార్హం. ఈ సర్కిల్ గుండా నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు జరుగుతాయి. వాహనాలు వెళ్లే సమయంలో ఆ నీరు పాదాచారులపై ఎగిరి వారు వేసుకున్న బట్టలు అపరిశుభ్రంగా మారిపోతున్నాయి. ఇదే ప్రాంతంలో పాఠశాల ఉండడం, ఆ పాఠశాలకు వేలాది మంది విద్యార్థులు, విద్యార్థులను వదలడానికి వారి తల్లిదండ్రులు వచ్చి వెళుతుంటారు. ఈ సంఘటనను చూసి మున్సిపల్ అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనమని అంటున్నారు. నిత్యం మున్సిపల్ చైర్మన్, కూటమి నాయకులు రూ. 92.50 కోట్లతో పట్టణాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేస్తున్నామని గొప్పలు చెబుతున్నారు. అయితే 15 రోజులు గడిచినా చైర్మన్ వార్డులో లీకేజీ ఉన్న పైప్ లైన్ మరమ్మత్తు చేపట్టడం లేదని పట్టణవాసులు వాపోతున్నారు.

## పేద ప్రజలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఒక వరం
### చెక్కులు పంపిణీ చేసిన జడ్పీటీసీ మారెడ్డి లతా రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాలన లో పేదవాడి ఆరోగ్యానికి భరోసా లభిస్తోందని పులివెందుల జడ్పీటీసీ మారెడ్డి లతారెడ్డి అన్నారు. పులివెందుల నియోజకవర్గ ఇన్చార్జ్ బీటెక్ రవి ప్రత్యేక చొరవతో మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పులివెందుల టీడీపీ కార్యాలయంలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను శని వారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగామొత్తం 54 మంది బాధితులకు రూ. 16,76,482 రూపాయల విలువైన చెక్కులను అందించడం జరిగిందన్నారు. కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవ డంలో మన ప్రభుత్వం ఎప్పుడూ ముందుంటుంది అని అన్నారు. బీటెక్ రవి ప్రతి అర్జీని వ్యక్తిగతంగా పర్యవేక్షించి, త్వరితగతిన నిధులు విడుదలయ్యే లా కృషి చేశారన్నారు. ఈ భారీ ఆర్థిక సహాయం అందుకున్న లబ్ధిదారులు,ముఖ్యమంత్రి చంద్రబా బు నాయుడుకు, సహకరించిన బీటెక్ రవి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు అన్నారు.

## వైయస్సార్సీపి క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



మైదుకూరు వైకాపా నాయకుడు చంద్రహాస్ రెడ్డి ఏర్పాటుచేసిన వైయస్సా ర్సీపి నూతన సంవత్సర 2026 క్యాలెండర్ ను ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి వైకాపా నాయకులు మున్సిపల్ చైర్మన్ వరప్ర సాద్, రెడ్డెం వెంకటసుబ్బా రెడ్డి, బయపురెడ్డి , వైకాపా పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లె కిషోర్, లతో కలసి ఆయన నివాస ప్రాంగణంలో శనివారం ఆవి ష్కరిం చారు. చంద్రహాస్ రెడ్డి అభిమాన నాయకుడు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఫోటో లతో కూడిన క్యాలెండర్లను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో చలపతి, హరి, శ్రీనివాసులు రెడ్డి తదితర వైకాపా నాయకులు ,కార్యకర్తలు పాల్గొన్నారు.

## గండి క్షేత్రం నిత్య అన్నదాన పథకానికి విరాళం

ప్రజాభూమి, చక్రాయపేట



రాయలసీమ జిల్లాలలోనే ప్రసిద్ధి చెందిన గండి క్షేత్రం శ్రీ వీరాంజనేయ స్వామి వారి దేవస్థానం నందు జరుగు శాశ్వత నిత్య అన్నదాన పథకమునకు శనివారం కడప వాస్తవ్యులు కంచర్ల శ్రీనివాసులు రెడ్డి వారి ధర్మపత్ని శ్రీలత కుమారులు దేవేంద్రనాథ్ రెడ్డి, నరేంద్రనాథ్ రెడ్డి కోడలు తేజస్విని లు రూ.100116-00 రూపాయలు ఆన్లైన్ ద్వారా చెల్లించారని ఆలయ సహాయ కమీషనర్ జె.వెంకట సుబ్బయ్య తెలిపారు. అనంతరం వారికి ప్రత్యేక పూజలు చేయించి తీర్థ ప్రసాదములు ఇచ్చి శేష వస్త్రములు ఇచ్చి దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వి.కేసరి స్వామి, ఉప ప్రధాన అర్చకులు వి.రాజా రమేష్, మాజీ చైర్మన్ కల్లూరి వెంకటస్వామి తైదితరులు పాల్గొన్నారు.

## త్వరలో సిద్ధవటంకోట ఉత్సవాలు
### -కడప కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి



ప్రజాభూమి, కడప సిటీ:
శనివారం మీడియా సమావేశ ంలో కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ మాట్లాడుతూ 2026 గండికోట ఉత్సవాల సందర్భంగా ప్రజల కు విహార యాత్రకు ఏర్పాటు చేసిన హెలిక్యాప్టర్ రేటు గతం లో నిర్ణయించిన ఐదు వేల రూ పాయల నుండి రెండు వేలు త గ్గించి ప్రజల అందరికీ అందు బాటు లో ఉండే విధముగా 30 00 రూపాయ లుగా నిర్ణయించ టం జరిగిందన్నారు.ఈ సందర భముగా ప్రజాభూమి రిపోర్టర్ సిద్ధవటం కోట చరిత్రను, సిద్ధవటం శైవ సంస్కృతిని, నిత్య పూజకోన కొండ చరిత్రను ప్రజ లకు తెలియ చెప్పరా అని అ డగగా కలెక్టర్ స్పందించి మహా శివరాత్రి ఉత్సవాల వారసత్వ సంప్రదాయం ప్రపంచానికి తెలి యజేసే విధంగా నిర్వహిస్తాం అన్నారు.

## ఎర్రచందనం అక్రమ రవాణా భగ్నం
### మొత్తం రూ.10.06లక్షల విలు వైన ఎర్రచందనం స్వాధీనం
### జిల్లా అటవీ శాఖ అధికారి: వినీత్ కుమార్ ఐఎఫ్ఎస్

ప్రజాభూమి, కడప సిటీ:



శుక్రవారంవైస్సార్ టి డివిజన్, వైస్సార్ కడప జిల్లా పరిధిలోని బద్వేల్ రేంజ్ మరియు వెంపల్లి రేంజ్లలో ఎర్రచందనం అక్రమ రవాణాపై అటవీ శాఖ అధికారు లు సమర్థవంతమైన చర్యలు చేపట్టి రెండు వేర్వేరు ఘటన ల్లో ఎర్రచందనం దొంగలను అక్ర మ రవాణాయత్నాలను భగ్నం చేశాముఅని జిల్లా అటవీ శాఖ అధికారి వినీత్ కుమార్ తెలిప రు.ఈ దాడుల్లో మొత్తంరూ 10 ,06,759.14/- విలువైన ఎర్రచ ందనం స్వాధీనం చేసుకు న్నారు. బద్వేల్ రేంజ్ ఘటనలోగోపులాపురం నర్సరీ సమీపంలో ,కంపార్ట్మెంట్ నెం.290, గోపాల పురం బ్లాక్ రిజర్వ్ ఫారెస్ట్ లోత వంకబీట్పరిధిలో08-01-2026 తేదీ రాత్రి 11.30 గంటలకు అటవీ శాఖ అధికారులు దాడి ని ర్వహించారు.ఈ ఘటనకు సంబంధించి ఓర్ నెం. 70/ 2025- 26 కింద కేసు నమోదు చేయ బడింది అన్నారు.ఈఘటనలో మొత్తం 8 మంది నిందితులు ఉన్నట్లు గుర్తించగా, అందులో 5మందిని అరెస్టు చేయగా ము గురు నిందితులు పరారీలో ఉ న్నారు అన్నారు. మహమ్మద్ రజుల్ చెన్నై, డి సునీల్ కుమా ర్ చెన్నై, జ్ఞానమూర్తి చెన్నై, శీర్లా నాగార్జున మైదుకూరు, మణి తమిళనాడు నిందితులు దొరకగా,పరారీలో ఉన్న నింది తులు కుర్షిద్ ఖాన్ ఢిల్లీ,ఏ స్వా మి కన్ను తమిళనాడు,వేలు తమిళనాడు.కాగా 66 ఎర్ర చంద నం దొంగలను స్వాధీనం చేసుకోగా వాటి బరువు 2102 కిలోలు ఉన్నాయి ఒక కిలోకు291. 73 రూపాయల చొప్పున మొ త్తం విలువ5.6,13,216 ఉంట యని వినీత్ కుమార్ తెలిపా రు.

## జాతీయస్థాయి కబడ్డీ రన్నర్స్ కు నగదు ప్రోత్సాహకం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో రన్నర్స్ గా నిలిచిన పెండ్లిమర్రి కేజీబీవీ విద్యార్థినులు,వ్యాయామ ఉపాధ్యాయురాలికి ఎస్టియు జిల్లా కౌన్సిలర్ వి.వినోద్ కుమార్ నగదు ప్రోత్సాహకం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్టియు రాష్ట్ర నాయకుడు పి.రమణారెడ్డి మాట్లాడుతూ ఇటీవల జాతీయ స్థాయి కబడ్డీ అండర్-19 పోటీల యందు పాల్గొని రన్నర్స్ గా నిలిచిన విద్యార్థినులు హేమశ్రీ, కల్యాణి, షఫియా, మంజుల, శృతి, మహేశ్వరి,సుమాంజలి,నిహారిక, కీర్తి,శిరీష,అమరావతి,కీర్తనలు మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు ఎస్.వాణి లను అభినందిస్తూ నగదు ప్రోత్సాహకం అందజేయడం జరిగిందన్నారు. చదువుతోపాటు క్రీడలలో, వివిధ పోటీలలోనూ కళా రంగంలోనూ రాణించినప్పుడే సమాజం ముందంజలో పయనిస్తుందన్నారు. జాతీయస్థాయిలో కలసపాడు మండలానికి,కేజీబీవీలకు ఒక మంచి గుర్తింపు తెచ్చిన వ్యాయామ ఉపాధ్యా యురాలు, విద్యార్థినిలను మిగిలిన విద్యార్థినులందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు . వారిని స్ఫూర్తిగా తీసుకొని మిగిలిన విద్యార్థినులు కూడా చదువులోనూ, క్రీడలలోనూ రాణించాలన్నారు. కేజీబీవీలలో చదివే అనాధ,పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులను విద్యాపరంగానూ, క్రీడలలోనూ తీర్చిదిద్దుతున్న స్పెషలాఫీసర్ మరియు ఉపాధ్యాయినులకు అభినందనలు తెలిపారు. పిఈటికి 5వేల రూపాయలు,విద్యార్థినులకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ రెడ్డి జ్యోతి, ఎస్టియు మండలశాఖ అధ్యక్షుడు ఎస్.వి.సత్యనారాయణ,జిల్లా కార్యవర్గ సభ్యులు ఎన్.శివారెడ్డి, జి.రమణారెడ్డి, మూల రామకృష్ణారెడ్డి,సీఆర్టీలు, తదితరులు పాల్గొన్నారు.

## కడప రైల్వే స్టేషన్లో కొనసాగిన వన్ టౌన్ పోలీసుల తనిఖీలు

ప్రజాభూమి, కడప సిటీ:



శుక్రవారం నాడుప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణే లక్ష్య ంగా కడప ఎస్పీ ఆదేశాల మేర కు డి.ఎస్.పి ఏవెంకటేశ్వర్లు ప ర్యవేక్షణలో వన్ టౌన్ పోలీసు సిబ్బంది రైల్వే స్టేషన్లో శుక్రవార రాత్రి విస్తృత స్థాయిలో తనిఖీ లు నిర్వహించారు. ప్రయాణికుల రాకపోకలపై నిఘా ఉంచడ ంతో పాటు అనుమానాస్పద వ్యక్తులను విచారించి అత్యాధనిక వేలిముద్రల పరికరం ద్వా రా వేలిముద్రలు సేకరించి పరి శీలించారు. అనుమానిత వ్యక్తు ల సామాన్లు,బ్యాగ్లను పరిశీ లించారు. రైల్వే పార్సెల్ సెంటర్ లో తనిఖీలు నిర్వహించారు.సంక్రాంతి పండుగ సెలవుల నేప థ్యంలో రద్దీని దృష్టిలో ఉంచుకని దొంగతనాలు, బ్యాగ్ లిఫ్టింగ్ తదితర నేరాలకు పాల్పడే వా రిని గుర్తించేందుకు, గంజాయి, తదితర నిషేధిత పదార్థాలు అ క్రమ రవాణా చేసే వారిపై నిఘ ఉంచేందుకు కార్యక్రమం చేప ట్టడం జరిగిందని కడప వన్ టౌన్ సి.ఐ చిన్న పెద్దయ్య తెలి పారు.ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ప్రయాణికులతో మా ట్లాడి భద్రతాపరమైన సూచన లు చేశారు.ఎవరైనా అనుమా నాస్పద వ్యక్తులు, వస్తువులు క నిపిస్తే వెంటనే పోలీసులకు స మాచారం ఇవ్వాలని ప్రజలకు సూచించారు.ఈ తనిఖీల ద్వా రా నేరాలను ముందస్తుగా అ డ్డుకోవడంతో పాటు,ప్రజల్లో భ ద్రతపై నమ్మకం పెంపొం దించడమే లక్ష్యంగా పోలీసులు పనిచే స్తున్నారని వన్ టౌన్ సి.ఐ తెలి పారు.జిల్లాలో శాంతి భద్రతలు పటిష్టంగా కొనసాగేందుకు తనిఖీలు భవిష్యత్తులో కూడా నిరంతరం కొనసాగిస్తా మని ఆయన తెలిపారు..

## గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

ప్రజాభూమి బ్యూరో అన్నమయ్య జిల్లా
గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం దిన్నెపాడు పంచాయతీలోని డి.వడ్డేపల్లి లో 12 లక్షలతో సిమెంట్ రోడ్డుకు ఆయన భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల తరబడి త్రాగునీటితో ఇబ్బంది పడుతున్న డి.వడ్డేపల్లి, బి.ఎర్రగుడి, పందిళ్ళపల్లి గ్రామాలకు త్రాగునీరు అందించామన్నారు. అంతే కాకుండా జల్జీవన్ మిషన్ ద్వారా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఇంటికి కొళాయి కనెక్షన్లు అందించే దిశలో ఉందన్నారు. ఇప్పటికే లక్కిరెడ్డిపల్లి మండలంలో మూడు కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు తారు రోడ్లు వేయించామన్నారు. అనంతరం నరసింహా రాజు గారి పల్లెలో శ్రీ దేవి భూదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి కళ్యాణోత్సవంలో ఆయన పాల్గొని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్, మార్కెట్ చైర్మెన్ షఫీ నాయక్, సింగిల్ విండో అధ్యక్షుడు లక్ష్మి రాజు, క్లాస్ వన్ కాంట్రాక్టర్ యాగంటి పాపయ్య, సర్పంచ్ లక్ష్మీనారాయణ, చెరువు కమిటీ అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులు ధర్మరాజు, టిడిపి రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి శంకారపు జయరాం, అచ్చిరాజు, జనార్ధన్ రాజు, అశోక్ రాజు,



శ్రీకాంత్ రాజు, నరసరాజు, నాగరాజు, టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షుడు పకీరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అమరావతి భూములపై క్లారిటీ ఇవ్వని ప్రభుత్వం



**వైసిపి సీనియర్ నాయకులు నాగార్జునరెడ్డి**

ప్రజాభూమి పోరుమామిళ్ల :
అమరావతి రాజధాని తొలి దశ 33 వేల ఎకరాల రైతుల భూములను తీసుకొని. రైతులకు ఇచ్చిన హామీలను ఈ ప్రభుత్వం నెరవేర్చకుండా. ఇప్పుడు ఫేస్ టు. ఫేస్ త్రీ . అని మరో 40 వేల ఎకరాల కోసం ప్రయత్నాలు చేస్తున్నారని వైసిపి సీనియర్ నాయకులు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూవైయస్ జగన్మోహన్ రెడ్డి మూడు రాజధానులు అని ప్రకటించిన ప్పుడు. రాజధాని రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేశారు. ఇప్పుడు చంద్రబాబు ప్రభుత్వం వచ్చి 19 నెలలైనను కూడా రైతులకు కేటాయించిన ప్లాట్లను ఇంకా చూపించకుండా ఉంటే ఎందులకు. ఆందోళన చేయడం లేదు. అమరావతి రాజధాని కావాలని మద్దతు ఇచ్చిన. సిపిఎం. సిపిఐ. కాంగ్రెస్ పార్టీల వారు కూడా చంద్రబాబుకి మద్దతు తెలిపారు. కానీ ఇప్పుడు ఆ పార్టీ వారే. ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న అవినీతి అక్రమాలపై ప్రజల సొమ్మును అధిక రేట్లతో ప్రైవేటు కాంట్రాక్టర్లకు అప్పజెప్పడంతో. ఇప్పుడు వారు కూడా ఘాటుగా విమర్శిస్తున్నారు ఇప్పుడు రాజధాని రైతులకు .ఈ ప్రభుత్వంపై నమ్మకం లేదు కాబట్టే మూడు సంవత్సరాలలో పూర్తి చేయకపోతే మా పరిస్థితి ఏంటి అని. ఈ ప్రభుత్వాన్ని నిలదీస్తున్నారు మాకు ప్రభుత్వం అగ్రిమెంట్ ఇచ్చి. మూడు సంవత్సరాల్లో పూర్తి చేయకపోతే మాకు ఒక ఎకరాకు 5 లక్షల ప్రకారం ప్రతి సంవత్సరం ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు రైతులు. దీనికి ప్రభుత్వం అంగీకరించడం లేదు. భారతదేశంలో స్వాతంత్రం వచ్చిన తర్వాత అనేక రాష్ట్రాలు ప్రత్యేక రాష్ట్రాలుగా విభజించబడ్డాయి కానీ . ఏ రాష్ట్రంలోనూ ఇన్ని వేల ఎకరాలను రాజధాని కోసం తీసుకున్న దాఖలాలు లేవు. వైయస్ జగన్మోహన్ రెడ్డి విజయవాడ.. గుంటూరు మధ్య వెయ్యి ఎకరాలు లేదా 1500 ఎకరాలు సేకరించి అక్కడ రాజధాని నిర్మిస్తే బాగుంటుందని అంటే. దానికి ఎల్లో మీడియా ఎల్లో పత్రికల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అమరావతి రాజధాని కి .33 .వేల ఎకరాలు తీసుకొని 11 సంవత్సరాలు అయినది. 2014 నుండి 2019 వరకు మరియు ఈ 19 నెలల్లో ఏమి అభివృద్ధి జరగలేదు కంప చెట్లను తొలగించడం నీటిని ఎత్తిపోయడం తప్ప అని అక్కడి రైతులు వాపోతున్నారు. అమరావతిని . అత్యున్నత జాతీయ రాజధానిగా.. విశ్వ నగరంగా .చేస్తానని చెప్పిన చంద్రబాబు . గ్రాఫిక్స్ లో చూపించారు గాని అమలు కాలేదని మేధావులు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. అమరావతి క్వాంటం. సెంటర్ భవన నిర్మాణానికి ఒక చదరపు అడుగు. 22 989..80 వేల రూపాయలతో.103.96 కోట్లతో .ఎల్.ఎ.న్టి .వారికి అప్పగించారు. ఇంత ఎక్కువ రేట్లు దేశంలో ఎక్కడా ఏ రాష్ట్రంలో గాని లేదు. కానీకాంట్రాక్టర్లతో ప్రభుత్వం కుమ్మక్కై ఇంత రేట్లు చెల్లిస్తున్నారని. రాజధాని నిర్మాణానికి 50. లక్షల ఎస్ ఎఫ్ టి. లతో నిర్మాణం చేస్తున్నామని ప్రభుత్వం తెలిపిందని. తెలంగాణలో. 10.వేల ఎస్ ఎఫ్ టి లో ఉన్నదని. ఢిల్లీలో కొత్త పార్లమెంటు భవనానికి 7 లక్షల ఎస్ఎఫ్ఐ తో కట్టారని. వామపక్షాలు మేధావులు.కూడా విమర్శిస్తున్నారు. అమరావతి రాజధాని అక్కడ నిర్మించడం సరికాదని మేధావులు. ఇంజనీర్లు .శ్రీకృష్ణ కమిటీ. సేఫ్ జోన్ కాదని చెప్పినను. వినకుండా మూడు పంటలు పండే విలువైన భూములను ఎంచుకోవడం చాలా దారుణమని. మీ లబ్ధి కోసం రైతుల పొట్ట కొట్టవద్దు. రామారావు లా. మరో రైతు గుండె ఆగి చనిపోయే పరిస్థితి తీసుకురావద్దని. ప్రభుత్వం వేలకోట్ల అప్పుచేసి. అప్పుల ఆంధ్ర ప్రదేశ్ గా చేయవద్దని. ఈ 19. నెలల్లో ఈ ప్రభుత్వం మూడు లక్షల కోట్లు అప్పు చేశారని. విశాఖలో రైతుల వద్ద సేకరించిన భూములను ప్రవేట్ కంపెనీలకు 99. పైసలకే. వందల ఎకరాలు ప్రభుత్వం ఇవ్వడం. ప్రజల సొమ్మును పరాయి వారికి . అప్పుచెప్పడమేని మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి అన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY,Printed at Mohaneeswar Publications, D.No. 59-2-1,Ashoknagar 1st lane.Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh and Published from D.NO. 59-2-1,Ashoknagar1st lane,Mogalrajpuram,Vijayawada-520008,Krishna district, Andhra Pradesh, Editor :A.RAMAMOHANREDDY, RNI NO. APTEL/2011/41440, Phone No. Cell : 9502116677

## ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణం పనులకు శంకస్థాపన



ప్రజాభూమి ప్రతినిధి - కూనవరం

మండలంలోని కోతులగుట్ట సీ హెచ్ సీ ప్రక్కన నూతనంగా రూ. 30 లక్షలతో నిర్మిచే ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి భవన నిర్మాణం పనులకు స్థానిక ప్రజా ప్రతినిధులు శంకస్థాపన చేశారు. రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర విభజన తరువాత ఆరు నెలలు క్రితమే కోతులగుట్ట సీ హెచ్ సీ లో ఆయుర్వేద వైద్యాధికారిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ ఆసుపత్రి కి ప్రత్యేకంగా ఆసుపత్రి భవనం లేకపోడడం తో సీ హెచ్ సీ లోని ఒక గదిలోనే ఆయుర్వేద ఆసుపత్రి ని కొనసాగించడం జరుగుతుంది. ఇటీవల ఆయుర్వేద ఆసుపత్రికి వచ్చే రోగుల సంఖ్య కూడా బాగాపెరగడం జరిగింది. ఈ క్రమంలో ప్రభుత్వం ప్రత్యేకంగా ఆసుపత్రి భవనం ఉండేలా చర్యలు తీసుకొని ఆసుపత్రి భవన నిర్మాణం పనులకు 30 లక్షలు నిధులు మంజూరు చేసింది. ఈ పనులు ఈ ఏడాది మార్చి లోగా పూర్తి చేయని సిద్దపడుతున్నారు. ఈ కార్యక్రమం లో ఎం పీ పీ పాయం రంగమ్మ, జడ్పీటీసీ గుజ్జా విజయ, సర్పంచ్ కారం పార్వతి, మాజీ ఎంపీ పీ పొడియం అప్పారావు, జనసేన మండల నాయకులు దాసరి నరేంద్ర, బీ జే పీ సీనియర్ నాయకులు నోముల రామారావు, తహసీల్దార్ ధర్మేంద్ర, సీ హెచ్ సీ సూపరింటెండెంట్ డా కె మహేష్ బాబు, డా తేజ, డా ప్రజ్వల, ఆయుర్వేద ఆసుపత్రి వైద్యురాలు డా. షామీన్, పంచాయతి కార్యదర్శి ప్రమీల, గుజ్జా బాబు, ఫార్మసీ ఆఫీసర్ తుష్టి జోగారావు తదితరులు పాల్గొన్నారు

# నెలలో ఒక రోజు గ్రామాల్లో గిరిజన ప్రాంతాల్లో సేవలందించండి

- సమాజానికి అండగా నిలవండి
- రంగరాయ మెడికల్ కళాశాల కాకినాడకు గర్వకారణం .. ఎంతో మంది వైద్యులను రాష్టానికి అందించింది
- పూర్వ విద్యార్థుల (రాంకోసా) ఆర్థిక సాయంతో నూతన భవనాన్ని నిర్మించడం ఆనందంగా ఉంది
- కాకినాడలోని రంగరాయ మెడికల్ కళాశాల నూతన భవనాలకు శంకుస్థాపన చేసి ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్



ప్రజాభూమి ప్రతినిధి - కాకినాడ

వైద్యో నారాయణో హరి అంటారు... అంటే వైద్యులు దేవుళ్లతో సమానమని అర్థం. తల్లిదండ్రులు జన్మనిస్తే డాక్టర్లు మనకి పునర్జన్మనిస్తారని ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్ వ్యాఖ్యానించారు. వైద్యులుగా మీరు ఎంతో బిజీగా ఉన్నప్పటికీ కనీసం నెలలో ఒక రోజైనా గ్రామీణ గిరిజన ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు అవగాహన శిబిరాలు నిర్వహించాలని సూచించారు. శనివారం కాకినాడలోని రంగరాయ మెడికల్ కాలేజ్ లో పూర్వ విద్యార్థుల సంఘం (రాంకాసా) చేపట్టిన నూతన భవనాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ... కాలం మారుతున్నా రంగ రాయ మెడికల్ కళాశాల తన మూలలను ఎప్పుడూ వదల్లేదు. వైద్య విద్యతోపాటు మాన వత్వం సేవాభావం నేర్పే సంప్రదాయం కొన సాగిస్తోంది. ప్రతిరోజూ వేలాది మంది పేద రోగులుకు చికిత్స అందిస్తోంది. ఈ క్యాంపస్ నుంచి బయటకు వెళ్లే ప్రతి విద్యార్థి మంచి డాక్టర్‌గా మాత్రమే కాదు మంచి మనిషిగా సమాజంలో నిలిచేలా కృషి చేస్తోంది.

### ఎంతో మంది పెద్దల కృషికి నిదర్శనం ఈ వైద్య కళాశాల

రంగరాయ మెడికల్ కళాశాల కాకినాడకు గర్వకారణం. 1958లో ప్రారంభమైన ఈ కళాశాల రాష్ట్రంలోనే ప్రముఖ ప్రభుత్వ వైద్య కళాశాలగా నిలిచింది. డాక్టర్ ఎన్టీఆర్ యూని వర్సిటీ ఆఫ్ హెల్త్ సైన్సెస్‌కు అనుబంధంగా పని చేస్తూ ప్రతి సంవత్సరం వందలాది మంది వైద్యులను దేశానికి అందిస్తోంది. ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు కాకినాడ ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ ద్వారా నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తూ ప్రజల ఆరోగ్యానికి భరో సా ఇస్తోంది. ఈ కళాశాల వెనుక ఎంతో మంది పెద్దల కృషి ఉంది. డా. ఎం.వి. కృష్ణా రావు కల్నల్ డా. డి.ఎస్. రాజు కలసి చేసిన ప్రయత్నాల వల్లే ఈ కళాశాల రూపు దిద్దు కుంది. అప్పటి ముఖ్యమంత్రి నీలం సంజీవ రెడ్డి చేతుల మీదుగా 100 మంది విద్యార్థు లతో ఈ కళాశాల ప్రారంభం అయింది. అప్ప టి నుంచి నేటి వరకు ఈ కళాశాల పేద కుటుంబాల పిల్లలకు వైద్య విద్య అందిస్తూ ఎందరో జీవితాల్లో వెలుగులు నింపింది. కళాశాల పునాదుల్లోనే సేవాగుణం ఉంది. ఇక్కడి చదువుకున్న పూర్వ విద్యార్థులు రామ్ కోసా (రంగరాయ మెడికల్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం) పేరుతో సంఘంగా ఏర్పడి ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నారు. కాలేజ్ లో చదువుకొని వెళ్లిపోవడం కాదు. కాలేజ్ కు ఏదైనా చేయాలని దృఢ నిశ్చయంతో రూ. 10.11 కోట్ల వ్యయం తో నూతన భవనాన్ని నిర్మించడానికి ముందుకు రావడం అభినంద నీయం. ప్రతి కళాశాల పూర్వ విద్యార్థులు ఇలా ఆలోచిస్తే ఏ కళాశాల ప్రైవేటు పరం కాదు. కొత్తగా నిర్మించబోయే ఈ భవనంలో బయోకెమిస్ట్రీ విభాగం పరిపాలనా కార్యాలయాలు, లెక్చర్ హాళ్లు నర్సింగ్ ల్యాబ్స్ వంటి ఆధునిక సదుపాయాలు ఏర్పాటు చేస్తారు. తమకు చదువు చెప్పిన కళాశాల కోసం ఇంత పెద్ద కార్యక్రమాన్ని ముందుకు తీసుకొచ్చిన రామ్ కోసా సభ్యులందరికీ మనస్ఫూర్తిగా అభినందనలు. మీ కృషి రాబోయే తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుంది. యువతలో విశాల దృక్పథం రావాలి. రంగరాయ వైద్య కళాశాల కావచ్చు భీమవరం డి ఎన్ ఆర్ కాలేజీ కావచ్చు అనేక విద్యా వైద్య సంస్థలకు దాతలు పెద్ద మనసుతో దానాలు చేశారు. అవి అందరికీ ఉపయోగపడాలి అనే సదుద్దేశంతో చేశారు. విశాలంగా ఆలోచించాలి. కొందరు ఇరుకు మనస్తత్వంతో వ్యవహరిస్తున్నారు. అలా ఉండవద్దు.

### గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో సేవలందించండి

మన దేశంలో సేవలందిస్తున్న వైద్యులకు నాది చిన్న విన్నపం. గ్రామీణ ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో స్పెషలిస్ట్ వైద్యుల కొరత ఉంది. వైద్యులుగా మీరు ఎంతో బిజీగా ఉన్నప్పటికీ కనీసం నెలలో ఒక రోజైనా గ్రామీణ గిరిజన ప్రాంతాలకు వెళ్లి వైద్య సేవలు అవగాహన శిబిరాలు నిర్వహించాలని కోరుతున్నాను. ఇటీవల అరకు ప్రాంతంలో పర్యటించినప్పుడు అక్కడి మహిళలు సికిల్ సెల్ అనీమియాతో బాధపడుతున్నారని నా దృష్టికి వచ్చింది. నా వంతుగా దాతల సహకారంతో అరకులో బ్లడ్ బ్యాంక్ భవనం నిర్మిస్తున్నాను. మీలో ఉన్న అంకాలజిస్టులు గైనకాలజిస్టులు పీడియాట్రిషి యన్లు జనరల్ సర్జనులు కార్డియాలజిస్టులు. ఇలా ఎందరో వైద్య నిపుణులు ఉన్నారు. గ్రామీణులకు సేవలు అందించాలని కోరుతున్నాను. మీరు అందించే ఈ సేవలకు మా కూటమి ప్రభుత్వం అండగా ఉంటుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భరోసాగా ఉంటారు అన్నారు. మొబైల్ డెంటల్ స్క్రీనింగ్ వాహనాలను ప్రారంభించిన పవన్ కళ్యాణ్ నూతన భవనాల శంకుస్థాపన నిమిత్తం రంగరాయ మెడికల్ కళాశాలకు చేరుకున్న పవన్ కళ్యాణ్ జీఎస్ ఎల్ మెడికల్ కళాశాల నియో సంస్థల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొబైల్ డెంటల్ స్క్రీనింగ్ వాహనాలను ప్రారంభించి పరిశీలించారు. వాహనంలో ఉండే అధునాతన సాంకేతికతను అడిగి తెలుసుకున్నారు. ఈ వాహనాలు కాకినాడ జిల్లా పిఠాపురం నియోకవర్గ పరిధిలోని ప్రజలకు ఉచితంగా చికిత్స అందిస్తాయి. వాహనంలో ఉండే అధునాతన డిజిటల్ స్కానర్ లు దంతాల చిత్రాలు 3డి స్కాన్ లు తీసి సమస్యలను త్వరగా గుర్తించడానికి సహాయపడతాయి. మొబైల్ డెంటల్ స్క్రీనింగ్ వాహనాల ప్రారంభం అనంతరం రోగులకు, చిన్నారులకు డెంటల్ కిట్లను పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు సానా సతీష్ బాబు శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్ శాసనమండలి సభ్యులు కర్రి పద్మశ్రీ, పేరాబత్తుల రాజశేఖరం, శాసనసభ్యులు పంతం నానాజీ, వనమాడి వెంకటేశ్వరరావు, కామినేని శ్రీనివాస్, పోలీస్ హౌసింగ్ కార్పోరేషన్ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్, జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్ ఎస్పీ బిందు మాధవ్ డాక్టర్ గన్ని భాస్కరరావు రామ్ కోసా అధ్యక్షులు డాక్టర్ ఎంవీవీ ఆనంద్ డాక్టర్ అనూష రంగారాయ మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ డాక్టర్ విష్ణువర్ధన్ కాకినాడ జీజీహెచ్ సూపరెండెంట్ డాక్టర్ లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ రజిత కవచధారి స్వామిగా శ్రీఅష్టభుజలక్ష్మనారాయణ స్వామి అలంకరణ



ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు

పాలకొల్లు దివ్యనగరంలో వేంచేసియున్న శ్రీఅష్టభుజలక్ష్మనారాయణస్వామివారి సన్నిధిలో శ్రీధనుర్మాసవ్రతమహోత్సవముల లో భాగంగా ఇరవై ఆరవ రోజున ఆలయ అర్చకులు శ్రీ కరి పవన్ స్వామి శ్రీ స్వామి వారిని శ్రీ రజిత కవచధారి స్వామి గా అలం కరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహిం చారు. రంగనాధ స్వామి తిరుప్పావై ప్రవచ నం చేశారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.ఆలయ కార్య నిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ మరి యు ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ రేపాక ప్రవీణ్ భాను మరియు ధనుర్మాస కమిటీ సభ్యులు నున్న కోటి, మాజెటి రాంబాబు ఏర్పాట్లు చేశారు.

## 'నో డ్యూ' సర్టిఫికెట్ లేకుండా పొగాకు బేరన్‌ల రిజిస్ట్రేషన్లు

### హర్షం వ్యక్తం చేస్తున్న వర్జీనియా పొగాకు రైతులు

ప్రజాభూమి ప్రతినిధి - బుట్టాయగూడెం

2025 - 26 సంవత్సరానికి వర్జీనియా పొగాకు రైతులకు నో డ్యూ సర్టిఫికెట్ లేకుం డా లీజ్ బేరన్ రిజిస్ట్రేషన్ కుదరదని బ్యాంకు అధికారులు ప్రకటించిన నేపథ్యంలో రైతులు ఒకింత ఆందోళనకు గురయ్యారని రైతు నాయకులు తెలిపారు. బుట్టాయగూడెంలో వర్జీనియా పొగాకు రైతులు శనివారం విలేక రులతో మాట్లాడుతూ బుట్టాయగూడెం మం డలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మొగపర్తి సోంబాబు, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ యం డ్రప్రగడ శ్రీనివాస్, రైతు నాయకులు గద్దె అబ్బులు, పరిమి రాంబాబు, ముళ్ళపూడి మునీంద్ర, గద్దె శ్రీహరి తదితరులు వర్జినియ పొగాకు రైతుల సమస్యను ఏపీ ట్రైకార్ ఛైర్మన్ బొరగం శ్రీనివాసులు ఆధ్వర్యంలో ఏలూరు పార్లమెంట్ సభ్యుడు పుట్టా మహేష్ కుమార్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు చెప్పారు . రైతుల సమస్య పట్ల సానుకూలంగా స్పందిం చిన ఎంపీ మహేష్ కుమార్ పొగాకు బోర్డు ఈ డి తో చర్చించినట్లు తెలిపారు. ఈ చర్చల ఫలితంగా పొగాకు బోర్డు ఈడి నాట్ యు సర్టిఫికెట్ లేనప్పటికీ లీజ్ బ్యారన్ ల రిజిస్ట్రే షన్ ప్రక్రియకు ఎటువంటి అభ్యంతరం లేకుండా అంగీకరించి, దానిపై జి వో విడు దల చేసినట్లు చెప్పారు. పొగాకు రైతుల సమ స్యను పరిష్కరించడంలో కృషి చేసిన ప్రతి ఒక్కరికి రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామీణ అభివృద్ధిపై కూటమి ప్రభుత్వ ప్రత్యేక దృష్టి



ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు

### రూ.83. 15 లక్షలతో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజల మౌలిక అవసరాలే కూటమి ప్రభుత్వానికి తొలి ప్రాధాన్యమని, పల్లెలు బాగుంటేనే రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని మంత్రి సుభాష్ తండ్రి సత్యం పేర్కొన్నారు. కాకినాడ జిల్లా రామచంద్రపురం నియోజవర్గం కాజులూరు మండల పరిధిలో రూ.83 లక్షల వ్యయంతో చేపట్టనున్న రోడ్ల నిర్మాణ పనులకు శనివారం మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె రాంబాబు, ఎ ఏం సి ఛైర్మన్ అక్కల రిశ్వంత్ రాయ్, కూటమి నాయకుల సమక్షంలో శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి మంచి రహదారులే బలమైన పునాది అని అన్నారు. రోడ్లు మెరుగుపడితే వ్యవసాయం, విద్య, వైద్యం, వ్యాపారం వంటి రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని తెలిపారు. ప్రజలు సుఖసంతోషాలతో జీవించేలా అవసరమైన మౌలిక వసతులు కల్పించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. మండలంలో మంజేరు గ్రామం నుంచి మొగలిపాలెం చెరువుల వరకు రోడ్డు నిర్మాణానికి రూ. 50 లక్షలు, కాజులూరులో 9 సీసీ రోడ్డు పనులకు సంబంధించి రూ. 33. 15 లక్షలు మొత్తంగా రూ. 83.15 లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని స్పష్టం చేశారు. చేపట్టిన రోడ్ల నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలతో, నిర్ణీత కాలంలో పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవోలు చక్రపాణి, సత్యనారాయణ మూర్తి, ఏఈ సిహెచ్ శంకర్, ఏఎంసి వైస్ ఛైర్మన్ దడాల నాగార్జున, అన్యం శ్రీరామ్, యాళ్ల కృష్ణారావు, జడ్పిటిసి వనుం వెంకట సుబ్బారావు, సర్పంచ్ గుంటూరు అప్పారావు, ఎంపీటీసీ మణికంఠ, తాడి మాచారెడ్డి, పిఎసిఎస్ ఛైర్మన్ గండి ధనరాజ్, పంచాయతీ సెక్రెటరీ శ్రీనివాస్ అధికారులు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## సీనియర్ నాయకుడికి మంత్రి ఘన నివాళులు



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, ఆగిరిపల్లి మండల మాజీ పార్టీ అధ్యక్షులు మల్లవల్లి కోటేశ్వరరావు ఇటీవల మృతి చెందడం పట్ల రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన నూగొశీడ పల్లి గ్రామంలో కోటేశ్వరరావు పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పేరు పేరున పరామర్శించిన మంత్రి, వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కోటేశ్వరరావు పార్టీ అభివృద్ధికి చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నిధులు దుర్వినియోగం పై జరిపిన విచారణలో, తీసుకున్న చర్యలపై శ్వేత పత్రం విడుదల చేయండి

### ఆదివాసి సంక్షమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి - కూనవరం

మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ లో సర్పంచ్ గతంలో పనిచేసిన పంచాయతీ కార్యదర్శి కలిసి దోచుకున్న ప్రజాధనంపై గతంలో ఆదివాసి సంక్షమ పరిషత్ ఆధ్వర్యంలో చేసిన పోరాట ఫలితంగా విచారణ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది. విచారణలో అవినీతి జరిగినట్లు తేలినప్పటికీ ఇప్పటివరకు సర్పంచ్ పై మరియు పంచాయతీ కార్యదర్శి పై చట్టపరమైన చర్యలు తీసుకోలేదు. విచారణ కమిటీ చేసిన విచారణ నిరూపితమైనటువంటి అక్రమాలపై అదేవిధంగా, నిధులు దుర్వినియోగానికి పాల్పడిన సర్పంచ్ పై పంచాయతీ కార్యదర్శి పై ఎటువంటి చర్యలు తీసుకున్నారు తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని ఆదివాసి సంక్షమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన విచారణ కమిటీ పారదర్శకంగా విచారణ జరిపి అక్రమాలకు పాల్పడిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటారని నమ్మకంతో ఇన్ని రోజులు ఉన్నామని, ఇప్పటితో ఆ నమ్మకం పోయిందని విచారణ కమిటీపై, సంబంధిత ఉన్నత అధికారులపై అక్రమాలకు పాల్పడిన గ్రామ సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి పై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిధులు దుర్వినియోగంపై దశలవారీగా ఉద్యమం ఉంటుందని. ఈ విషయంలో ఆదివాసి సంక్షమ పరిషత్ మొదటినుండి ఎలా ఉందో ఇప్పటికీ అదే స్టాండ్ లో ఉందని అక్రమాలకు పాల్పడిన వారిపై ఫిర్యాదు చేసే హక్కు, తప్పు చేసిన వారిని శిక్షంచాలని ఫిర్యాదు చేసే హక్కు ఎవరికైనా ఉందని కేవలం పంచాయతీ ప్రజలే ఫిర్యాదు చేయవలసిన అవసరం లేదని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. సర్పంచ్ పంచాయతీ కార్యదర్శి చేసిన అవినీతి చిట్టా తమ వద్ద ఉందని, అవినీతి జరిగిన సంగతి విచారణ కమిటీకి ఉన్నతాధికారులకు కూడా తెలుసని అయినప్పటికీ ఉద్దేశపూర్వకంగానే అక్రమార్కులను కాపాడుతూ వస్తున్నారని దీనికి కారణం విచారణ కమిటీకి సంబంధిత అధికారులకు కమిషన్లు అందాయని అందుకే చర్యలు తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే ఉద్యమం తీవ్రతరం చేస్తామని ఆయన హెచ్చరించారు.

## సంతపాకల వద్ద రోడ్డు పైకి ఉన్న చెత్త తొలగింపు



ప్రజాభూమి ప్రతినిధి - వి.ఆర్.పురం.

మండలంలోని వడ్డిగూడెం పంచాయితీ పరిధిలోని విఆర్ పురం సంతపాకల వద్ద రోడ్డు పైకి పేరుకుపోయిన చెత్తాచెదారంను జెసిబి సాయంతో శనివారం స్తానిక సర్పంచ్ సోడి నరసమ్మ, ఎంపీడీవో ఇమ్మానియేల్, కూటమి నాయకుల సమక్షంలో తొలగించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ మండల అధ్యక్షుడు ములకాల సాయికృష్ణ, టీడీపీ మండల అధ్యక్షుడు బొర్రా నరేష్, టీడీపీ రంపచోడవరం నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు ముత్యాల సిద్దు మాట్లాడుతూ పరిశు భ్రత కోసం అహర్నిశలు పారిశుధ్య కార్మికులు, అధికారులు పనిచేస్తున్నారని, ప్రజలు కూడా బాధ్యతగా భావించి పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వినియోగంపై అవగాహన పెంచుకొని విఆర్ పురం మండలన్ని ఆదర్శంగా నిలపాలని, అధికారులు ప్రజలకు అవగాహన కల్పించి ప్లాస్టిక్ రహిత మండలం కోసం సంకల్పంతో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, గొంది చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామల అభివృద్ధికి విబి -జి రామ్ జి పథకం దోహదం : జోనల్ ఇంచార్జి ఎనిమి రెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి - కాజులూరు

విబి-జి రామ్ జి పథకం గ్రామాల అభివృద్ధికి దోహదపడతాదని విబి-జి రామ్ జి అభి యాన్, జోనల్ ఇంచార్జి రాష్ట్ర ఫుడ్ కార్పొరే షన్ డైరెక్టర్ ఎనిమిరెడ్డి మాల కొండయ్య అన్నారు. ఈమేరకు శనివారం కోనసీమ జిల్లా అధ్యక్షులు అడబాల సత్యనారాయణ అధ్యక్షతన అమలాపురం జిల్లా బిజెపి క్యాంప్ ఆఫీసులో వి బి జి రాంజీ జన జాగరణ అభియాన్ కార్య క్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పా టు చేసిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "వికసిత భారత్ గ్యారంటీ పర్ రోజు గార్ ఏవం అజీవిక మిషను కార్యక్రమం అనేది మాన్యశ్రీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని పారదర్శ కంగా గ్రామాల అభివృద్ధి కోసం ప్రవేశపెట్టా రని, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బిజెపి రాష్ట్ర అధ్య క్షలు పివిఎన్ మాధవ్‌లతో కలిసి ఈ కార్యక్ర మంలో భాగస్వాములై ఉన్నారని, ప్రజలకు అనేక రకాల సేవలు అందించడానికి, గ్రామాల అభివృద్ధికి విబి-జి రాంజీ పథకం దోహద పడుతోందని అన్నారు. అదేవిదంగా అంగన్వాడి కేంద్రాలు స్కిల్ డెవలప్మెంట్ కూడా ఈ పథకం ద్వారా సేవలు అందివ్వ నున్నారని గ్రామాల్లో ఉన్న చెరువులు, దేవాలయ ఆధారి తంగా కోనేరులుగా ఈ కార్యక్రమం ద్వారా అభివృద్ధి



పరచనున్నారని అన్నారు.విబి జి రాంజీ పథకంపై కాంగ్రెస్ ఇతర వామపక్షలు అనవసర రాద్ధాంతం చేస్తున్నారని ఇవి మానుకోకపోతే ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నల్లా పవన్ కుమార్ జిల్లా జిల్లా ఏపీజీ రాంజీ కార్యక్రమ కన్వీనర్ కో కన్వీనర్లు సలాది వీరబాబు ,కటికి రెడ్డి తమ్మయ్య నాయుడు,చెల్లింగ్ త్రినాధరావు పివివిఎన్ రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి చీకరుమిల్లి శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు అయ్యల భాష ప్రధాన కార్యదర్శి డివి రాజు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రజాభూమి



## లారీ ఆటో మినీ గూడ్స్ అసోసియేషన్ సభ్యులకు ఉచిత కంటి పరీక్షలు రక్తపోటు పరీక్షలు నిర్వహించిన జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్




ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం రాజమహేంద్రవరం లోని లారీ యూనియన్ ఆఫీస్ వద్ద కిమ్స్ హాస్పిటల్ డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ బృందాల సహ కారంతో ఉచిత కంటి పరీక్షలు ఉచిత ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా లారీ అసోసియేషన్ డ్రైవర్లు ఆటో యూనియన్ డ్రైవర్లు మినీ గూడ్స్ అసోసియేషన్ సభ్యులకు ఉచిత కంటి పరీక్షలు ఉచిత రక్తపోటు పరీక్షలు నిర్వహించగా దాదాపు 200 మంది పాల్గొన్నట్లు జిల్లా రవాణా అధికారి ఆర్ సురేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ కు చెందిన మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు సి.హెచ్. సంపత్ కుమార్ జి. రామ్ నారాయణ అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు బి. ఉమా మహేశ్వర రావు పి.వి.వి.డి. సాయి కుమార్ ఆర్టీఏ సిబ్బంది ప్రభుత్వ వైద్యులు డా. మాధురి ఎన్జీఓ మానవత రాజమండ్రి శాఖ అధ్యక్షుడు మురళి సభ్యుడు బలరాం కిమ్స్ హాస్పిటల్ వైద్యులు డా. సుబ్రహ్మణ్యం వారి బృందం, డాక్టర్ అగర్వాల్ ఐ హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్, తపాలా శాఖ ఆధ్వర్యంలో పాస్ పుస్తకాల పంపిణీ



ప్రజా భూమి ప్రతినిధి-చింతూరు

జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్, తపాలా శాఖ ఆధ్వర్యంలో శనివారం నిమ్మలగూడెం గ్రామం లోనే జమాల్ ఖాన్ ట్రస్ట్ ఆవరణంలో సుకన్య సమృద్ధి యోజన ఖాతా పుస్తకాలను జమాల్ ఖాన్ పంపిణీ చేశారు. చింతూరు మండలంలో46 మందికి ,వీఆర్పురం మండలంలో15 మందికి, కూనవరం మండలంలో13 మందికి, ఎటపాక మండలంలోని 36 పేద గిరిజన బాలికలకు సుకన్య సమృద్ధి యోజన మొదటి నెల, చెల్లింపులకు గాను 112 మందికి నెలకు250/ రూపాయలు చొప్పున 28 వేల రూపాయలను జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సాయంతో అందజేశారు. ఇలా ప్రతినెల అర్హులైన వారికి ఖాతా ప్రారంభించి ఇస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో జమాల్ ఖాన్ తో పాటు ట్రస్ట్ సభ్యులు పసుపులేటి సాల్మన్ రాజు, రియాజ్, పోస్టల్ శాఖ సిబ్బంది ఐపిఓ అబ్దుల్,జి. కృష్ణార్జునరావు. , ప్రవీణ్, అల్లి శ్రీనివాస్ తదితర నాలుగు మండలాల పోస్ట్ ఆఫీస్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## పల్లంరాజుకు రమణారావు పరామర్శ

ప్రజాభూమి ప్రతినిధి-ఉప్పలగుప్తం



ఉప్పలగుప్తం మాతృవియోగంతో బాధపడుతున్న ఉప్పలగుప్తం కు చెందిన వైసిపి బిసి విభాగం మండల అధ్యక్షుడు యనమదల పల్లంరాజు ను ఆయన సోదరులను కుటుంబాన్ని శనివారం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ సీనియర్ వైసీపీ నాయకుడు గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచె రమణారావు పరామర్శించారు. పల్లంరాజు తల్లి సత్యవతి ఇటీవల ఆకస్మిక మృతి చెందారు సత్యవతి చిత్రపటానికి రమణారావు నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. పరామర్శించిన వారిలో వైసిపి మండల ప్రధాన కార్యదర్శి పినిపే జయరాజ్, మాజీ సర్పంచ్ నక్కా సంపత్ కుమార్, వైసిపి గ్రామ కమిటీ అధ్యక్షులు బడుగు గణేష్,నాయకులు చప్పిడి దుర్గారావు,నేలపూడి సుగంధ కుమార్,పందిరి సుబ్బరాజు,దేవరపల్లి నరేష్,నేరేడుమిల్లి శ్రీను, పరమట రాజేష్, నాగరాజు, మురళి,దోనిపాటి రాంబాబు, భీమేష్ తదితరులు ఉన్నారు.

## డ్రైవింగ్ లో ప్రావీణ్యంతో లైసెన్సులు పొంది సమాజానికి ఉపయోగపడాలి

### సిఐ గోపాలకృష్ణ



ప్రజాభూమి ప్రతినిధి-చింతూరు

డ్రైవింగ్లో ప్రావీణ్యం సాధించి లైసెన్సులు పొంది సమాజానికి ఉపయోగపడాలని సిఐ గోపాలకృష్ణ పేర్కొన్నారు.చింతూరు మండలం లోని వివిధ గ్రామాలకు చెందిన 25 మంది యువకులకు సిఆర్పిఎఫ్ డి/42 కమాండెంట్ ధరమ్ ప్రకాష్, ఇన్స్పెక్టర్ కేఎస్ మాథ్యూ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం కింద నిరుద్యోగులైన గిరిజన యువకులకు డ్రైవింగ్ లో శిక్షణ ఇప్పించి వారికి ఎల్ ఎల్ ఆర్ లైసెన్సులు శనివారం అందజేశారు . ఈ సందర్భంగా సీఐ గోపాలకృష్ణ, ఎస్సై రమేష్ ముఖ్య అతిథులుగా హాజరైయ్యారు. ఎల్ ఎల్ ఆర్ లైసెన్సులను యువకులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ సీఆర్పీఎఫ్ ఇచ్చిన ఎల్ ఎల్ ఆర్ ను సక్రమంగా వినియోగించుకొని, డ్రైవింగ్లో ప్రావీణ్యత సంపాదించాలని, లైసెన్సులు కూడా తీసుకొని, డ్రైవింగ్ చేసి తమ జీవితాల్లో వెలుగులు నింపుకోవాలని కోరారు. అలాగే యువత మావోయిజం పట్ల ఆకర్షితులు కావద్దని, తమను తాము బలి చేసుకోవద్దని, అలాగే గంజాయి జోలికి వెళ్లొద్దని, సులభంగా డబ్బు సంపాదించడం ఆశ చూపి కొందరు వ్యాపారస్తులు యువతను పెడదోవ పట్టిస్తున్నారని, అలాంటి వారిపై జాగ్రత్త ఉండి, వాటి జోలికి పోకుండా, వారికి సహకరించకుండా ఉండాలని, గంజాయి, అమ్మడం, రవాణా చేయటం, చేసే వారికి సహకరించటం నేరమని గోపాలకృష్ణ పేర్కొన్నారు. అలాగే సంక్రాంతి సందర్భంగా పేకాట,జూదం, గుండాట, బెట్టింగులకు, వివిధ పందాలకు దూరంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో చింతూరు మండలంలోని ఏజీ కోడేరు గ్రామంలో3, చింతూరులోని 4గురుకి,కన్నులూర్ గ్రామంలో 3గురుకి, చట్టి గ్రామంలో 6 గురికి, చూటూరు గ్రామంలో 4గురికి, రామన్నపాలెం గ్రామంలో ఒకరికి, రత్నాపురం గ్రామంలో ఒకరికి, కుమ్మూ ర్ గ్రామంలో ఒకరికి, కూనవరం మండలంలోని మురుమూరు గ్రామంలో ఇద్దరికీ ఎల్ ఎల్ ఆర్ లైసెన్సులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఆర్పిఎఫ్ డి/42 సిబ్బంది పాల్గొన్నారు.

## అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో ముందుగా సంక్రాంతి సంబరాలు



ప్రజాభూమి ప్రతినిధి-అమలాపురం

అమలాపురం శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ కెవిఆర్ ఎన్ నరసింహారావు ఆధ్వర్యంలో శనివారం భోగి మంటలు ముగ్గుల పోటీలు నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థులు పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి ఉల్లాసంగా సంక్రాంతి సందడిని తెచ్చారు. విద్యార్థినులు పిండి వంటలు చేసి కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ రుచి చూపించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ కే మనోహర్ కరాటం ప్రవీణ్ వై వరప్రసాద్.చోడే జాన్ పాల్ .బి శ్రీనివాస్. వెంకట్. అరుణ్ రత్నవాని. వెంకటేష్. కె శ్రావణ్ దిలీప్ డాక్టర్ కే హేమ విజేత భవాని దివ్య పాల్గొన్నారు.

# కోడిపందేలకు రంగం సిద్ధం!

- యధావిధి గానే అధికారుల హెచ్చరికలు జారీ
- బరులు దక్కించుకునేందుకు అధికార పార్టీ నేతలు పైరవీలు
- ఇప్పటికే బుక్కై పోయిన లాడ్జి గదులు

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు

సంక్రాంతి పండుగ అంటేనే గోదావరి జిల్లాల్లో కోడి పందాలుకు మంచి క్రేజ్ ఏర్పడింది. ఏడాది పొడవునా వివిధ రంగాల్లోని వృత్తుల్లో బిజీబిజీగా గడిపి ఈ మూడు రోజులు కోడిపందాలు చూసి, గుండాట ఆటలో పాల్గొని సేద తీర్చుకుని వెళ్లిపోవడం దశాబ్దాల కాలంగా ఆనవాయితీగా మారిపోయింది. తెలంగాణ ఇతర రాష్ట్రాల నుంచి కూడా గోదావరి జిల్లాలకు వచ్చి కోడిపందాలు గుండాట ఆటలు పాల్గొని పందాలలో పోయిన, వచ్చిన సంతోషంగా వెళ్లిపోవడం సాంప్రదాయం అయిపోయింది. దీంతో ఇప్పటికే పశ్చిమ గోదావరి జిల్లాలో భీమవరం, పాలకొల్లు, లింగ పాలెం, తణుకు, నల్లజర్ల, తాడేపల్లిగూడెం, జంగారెడ్డిగూడెం, నరసాపురం, అత్తిలి, ఎలమంచిలి, పోడూరు, తదితర మండలాల ప్రాంతాల్లో కోడిపందాల నిర్వహణకు బరులు అధికార పార్టీ నాయకులే సిద్ధం చేసుకున్నట్లు ప్రచారం జరుగుతుంది. అయితే వైసీపీ నాయకులు కూడా తాము కూడా నిర్వహిస్తామని అక్కడక్కడ అధికార పార్టీ నాయకులకు అడ్డు తగులుతున్నట్లు తెలుస్తుంది.

**అధికారులు హెచ్చరికలు మామూలే:**

కోర్టు ఉత్తర్వులు ప్రకారం రెవెన్యూ, పోలీస్ శాఖ అధికారులు ఇప్పటికే కోడిపందాలు నిర్వహిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించిన విషయం తెలిసిందే అయితే ఆ మూడు రోజులు పాటు ప్రజల డిమాండ్ మేరకు సీఎంపై ఒత్తిడి తేవడంతో తూ తూ మంత్రంగా కేసులు కట్టే చేతులు దులుపుకుంటారని అంటున్నారు.

**ముందుగానే బుక్ అయిన లాడ్జిలు:**

కోడిపందాలు నిర్వహించే ప్రాంతంలలో లాడ్జిలు ముందుగానే ఆ మూడు రోజులు పాటు బుక్ అయిపోయాయని అంటున్నారు. ఈసారి రెండు మూడు రెట్లు డిమాండ్ ను బట్టి లాడ్జి గదిల ధరలు ని పెంచేసినట్లు తెలుస్తోంది. భీమవరం ప్రాంతంలో అయితే అక్కడ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు ఉండడంతో అక్కడ ఈసారి కోడిపందాలు భారీ ఎత్తున జరుగుతాయని ప్రచారం జోరుగా సాగుతోంది. దీంతో అక్కడ లాడ్జి గదులు ధరలకు కూడా రెక్కలు వచ్చినట్లు, దొరకడం లేదని తెలుస్తోంది.



**కోడిపందాలు, గుండాటల్లో రూ.500కోట్లు నుండి రూ.1000 కోట్లు వరకు చేతులు మారే అవకాశం**

ఈసారి సంక్రాంతి పండుగ సందర్భంగా మూడు రోజులపాటు జరిగే కోడిపందాల బరుల్లో కోడిపందాలు, గుండాటల్లో రాష్ట్రవ్యాప్తంగా రూ. వెయ్యి కోట్లు వరకు చేతులు మారుతాయని ప్రచారం సాగుతోంది. బరోల్లో మద్యం కూడా ఎరులై పారుతుందని అవకాశాలు ఉన్నాయని అంటున్నారు. పందాలు కూడా వేల నుంచి లక్షలు రూపాయల వరకు కాస్తారని సమాచారం. పందాల కోసం ఇప్పటికేరూ. 20 వేల నుంచి రూ.లక్ష వరకు ధర పలుకుతున్న కోడిపుంజులు కూడా పందాలకి సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

**గుండాట లేకపోతే కోడిపందాలు కూడా వద్దంటున్న పలువురు**

ఏట మాదిరిగానే కోడిపందాలతో పాటు అదే బర్లు లో గుండాట కూడా పెట్టకపోతే కోడిపందాలు వద్దని పలువురు బహిరంగనే వ్యాఖ్యానిస్తున్నారు. ఈ సంక్రాంతి మూడు రోజులు పాటు ఈ సంక్రాంతి కోడిపందాలతో పాటు గుండట కూడా ఉత్సాహం ఇస్తాయని ఆటలో గెలిచిన ఓడిన సంతోషమేనని కావున కోడిపందాలతో పాటు గుండాటలు కూడా నిర్వహిం చాలని కోరడం విశేషం.

# మోడరన్ జూనియర్లో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

ప్రజాభూమి ప్రతినిధి-రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణంలో గల మోడరన్ జి.ఆర్.సి. జూనియర్ కాలేజీలో శనివారం సంక్రాంతి సంబరాలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మోడరన్ పూర్వ విద్యార్థి , బిగ్ బాస్ నైన్త్ సీజన్ విన్నర్ కళ్యాణ్ పడాల ఆత్మీయ అతిథిగా హాజరై సందడి చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన శ్రీకృష్ణ, గోదాదేవిల నాట్య ప్రదర్శన, భోగి పళ్ళు, భోగి మంటలు, హరిదాసు సందడి, కర్ర సాము తదితర కార్యక్రమాలు ఆహుతులను అలరించాయి. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ వందలాది మంది విద్యార్థులతో పాటు జూనియర్ కాలేజీ స్టాఫ్ సైతం సాంప్రదాయ వస్త్రధారణలో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినందనీయమన్నారు.





బిగ్ బాస్ విన్నర్ కళ్యాణ్ పడాల తమ హాస్టల్ నందు 5నుండి పదో తరగతి వరకు చదువుకున్నారని, అగ్నిపరీక్షకు వెళ్లే ముందు కూడా తమ సంస్థకు వచ్చిన సందర్భాన్ని గుర్తు చేసుకున్నారు. భారతదేశం భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశమని, అనేక పండుగల సమాహారమని జి. వి. రావు అభివర్ణించారు. అనంతరం బిగ్ బాస్ విన్నర్ కళ్యాణ్ పడాల మాట్లాడుతూ తన చిన్ననాటి బాల్యమంతా మోడ్రన్ విద్యాసంస్థల్లో హాస్టల్ లోనే గడిచిందన్నారు. తనకు ఉచితంగా విద్యను అందజేయడంతోపాటు ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా హాస్టల్ వసతి కూడా మోడరన్ నందు లభించిందన్నారు. ఈ విజయంలో మోడరన్ విద్యాసంస్థలు క్రియాశీలక భూమిక పోషించాయని ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కూటమి సీనియర్ నేత వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ సాంప్రదాయ బద్ధంగా కోలాహాలంగా ఒక వేడుకలా సంక్రాంతి సంబరాలు నిర్వహించిన ఘనత మోడ్రన్ అధినేత జి. వి.రావుకి దక్కుతుందని అభినందించారు. ఇంటర్మీడియట్ ప్రిన్సిపల్ సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి సాంప్రదాయాలను పరిచయం చేసే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని భారీ ఎత్తున నిర్వహించినట్లు పేర్కొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలను డిజైన్ చేసిన లేడీ ఫ్యాకల్టీని ప్రిన్సిపాల్ ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సతీమణి సునీత,మోడరన్ విద్యాసంస్థల ట్రెజరర్ గోలిమంగాదేవి, డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి.వెంకటేశ్వర్లు, మోడరన్ ప్రైమరీ అకాడమిక్ డైరెక్టర్లు కె. సాయిరాం చౌదరి, ఎ.రమాదేవి,వైస్ ప్రిన్సిపాల్ పి.ఎస్.ప్రకాష్, అకాడమిక్ అడ్వైజర్ సి. హెచ్. శ్రీనివాస్, మోడరన్ జూనియర్ స్టాఫ్, స్టూడెంట్స్, విద్యార్థుల తల్లిదండ్రులు, భారీ సంఖ్యలో పురప్రజలు పాల్గొన్నారు.

# పిఠాపురంలో రూల్స్ కచ్చితంగా అమలు కావాలి..

- ఏ అంశంలో అయినా రూల్ బుక్కు మాత్రమే మాట్లాడాలి...
- అధికారుల విధి నిర్వహణలో ఎలాంటి జోక్యాలు ఉండవు..
- పాలన వ్యవహారాల్లో అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించాలి..
- మోడల్ పిఠాపురం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయండి...
- పిఠాపురం అభివృద్ధి ప్రతి నియోజకవర్గానికి దిక్సూచి కావాలి.....
- పిఠాపురంలో క్షత్ర స్థాయి పర్యటన అనంతరం అధికారులతో...
- సమీక్ష సమావేశంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం/ కాకినాడ

పిఠాపురం నియోజకవర్గాన్ని దేశంలోనే మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎన్నికల సమయంలో ప్రజలకు మాటిచ్చాను. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలి. నిర్ణీత వ్యవధిలో అందు ఒకు సంబంధించి మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అధికారులను ఆదేశించారు. పిఠాపురాన్ని స్వచ్ఛ, సుందర పిఠాపురంగా మార్చాలి. నిధులకు కొరత రాకుండా నేను చూసుకుంటాను అన్నారు. పనుల్లో జాప్యం లేకుండా అధికారులు చూసుకోవాలన్నారు. అధికారుల విధి నిర్వహణలో ఎవరి జోక్యం ఉండదు. అధికారులను ఎవరూ ఇబ్బందిపెట్టరు. పాలనా వ్యవహారాల్లో రాజకీయ ప్రమేయం అసలు ఉండ దని చెప్పారు. ప్రతి అడుగులో నేను జవాబుదారీతనంతో ఉంటాను. పరిపాలనా వ్యవహారాల్లో అధికారులు జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు. ప్రతి ఒక్కరు నిబంధనలకు లోబడి మాత్రమే పని చేయాలని తెలిపారు. పిఠాపురం నియోజకవర్గం కేంద్రం లోని రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో ఉన్న మోహన్ నగర్ ఇందిరా నగర్ ముంపు ప్రాంతాలను పరిశీలించారు. అపరిశుభ్రత డ్రెయిన్లు కాలువలపై ఆక్రమణలు చూసి పారిశుధ్య నిర్వహణపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం ఆర్ అండ్ బి అతిథి గృహంలో రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ తో కలిసి జిల్లా ఇంచార్జి కలెక్టర్ అపూర్వ భరత్ తో పాటు జిల్లాలోని ఇతర ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పిఠాపురం ఆధ్యాత్మిక వారసత్వం కలిగిన పర్యాటక ప్రదేశం. మహారాష్ట్ర లాంటి రాష్ట్రాల నుంచి ఇక్కడ శ్రీ పాద శ్రీ వల్లభ స్వామి





దర్శనానికి భక్తులు వస్తారు. అష్టాదశ శక్తి పీఠాల్లో ఒక్కటైన పురూహుతికా అమ్మవారి దర్శనానికీ నిత్యం భక్తులు వస్తూనే ఉంటారు. నియోజకవర్గంలో అడుగుపెట్టిన వారికి పచ్చని చెట్లతో కూడిన ఆహ్లాదకరమైన వాతావరణం స్వాగతం పలకాలి. పిఠాపురం వచ్చిన వారికి ప్రత్యేకమైన అనుభూతి కలగాలి. ముందుగా ప్రధాన రహదారిని అందంగా ముస్తాబు చేయాలి. అందుకు అవసరం అయిన ప్రణాళికలు యుద్ధప్రాతిపదికన సిద్ధం చేయాలి. ఇక్కడ జరిగే అభివృద్ధి అన్ని నియోజకవర్గాలకు దిక్సూచి కావాలి.ప్రతీ నెలా ప్రగతి నివేదిక కావాలి.పిఠాపురంలో డ్రెయిన్లు తెరిచి ఉన్నాయి. పరిసరాలు పరిశుభ్రంగా లేవని యానాదుల కాలనీవాసుల నుంచి ఫిర్యాదు వచ్చింది. డ్రెయినేజీ వ్యవస్థ ఇబ్బందిగా ఉందని ప్రజలు చెబుతున్నారు. డ్రెయిన్లు, పంట కాలువల్లో తక్షణం పూడిక తీత పనులు చేపట్టండి. నియోజకవర్గ పరిధిలో ఎక్కడా చెత్త కనబడకూడదు. అందుకోసం తక్షణ ప్రణాళికలు అమలు చేయాలి. నియోజకవర్గం మొత్తం అండర్ గ్రౌండ్ డ్రెయినేజ్ లు అవసరం ఉంది. సీవేజ్ ప్లాంట్లు ఏర్పాటు చేయడానికి అనువైన ప్రదేశాలు గుర్తించండి. పట్టణంలో ప్రధాన రహదారికి డివైడింగ్ లైన్లు వేయండి. అవసరమైతే మాస్టర్ ప్లాన్ రూపొందించేందుకు ప్రయివేటు కన్సల్టెన్సీల సాయం తీసుకోండి. జనాభా ప్రతిపదికన నియోజకవర్గానికి ఎన్ని పార్కులు అవసరం వాటిని ఏర్పాటు చేయడానికి అనువైన ప్రదేశాలు గుర్తించి ఒక నివేదిక రూపొందించండి. నియోజకవర్గ అభివృద్ధిలో నెలవారి ప్రగతి స్పష్టంగా కనబడాలి.కోనో కార్పస్ చెట్ల స్థానంలో స్వదేశీ జాతి చెట్ల పెంపకానికి ప్రాధాన్యత ఇవ్వాలి. ఖాళీ ప్రదేశాల్లో సామాజిక వనాలను అభివృద్ధి చేయండి. మియావకీ ప్లాంటేషన్ పై ప్రజల్లో అవగాహన కల్పించండి. మోహన్ నగర్, రైల్వే ట్రాక్ ప్రాంతాల్లో బహిరంగ మలవిసర్జన సమస్య ఉంది. దీని మూలంగా అనారోగ్య సమస్యలు వస్తాయి. అవసరం అయితే సామూహిక మరుగుదొడ్లు నిర్మించి, ప్రజలకు అవగాహన కల్పించండి.

**పిఠాపురం నుంచి మార్పు మొదలుకావాలి**

బహిరంగ ప్రదేశాల్లో విగ్రహాల ఏర్పాటు వ్యవహారంలో సుప్రీం కోర్టు ఆదేశాలను అమలు చేయండి. ధ్వని కాలుష్యంపై దృష్టి సారించండి. మతపరమైన వేడుకలు నిర్వహించుకునే సమయంలో కూడా నిబంధనల మేరకే సౌండ్ పెట్టేలా చూడాలి. అన్ని మతాలకీ ఒకటే రూల్ అమలు చేయాలి. లా అండ్ ఆర్డర్ అమలు వ్యవహారంలో రాజీ పడవద్దు. పిఠాపురంలో ప్రతి అధికారి రూల్స్ మాత్రమే ఫాలో అవ్వాలి. ఎవరు ఏం అడిగినా రూల్స్ బుక్ మాత్రమే మాట్లాడాలి. పిఠాపురం నుంచే ఆ మార్పు ప్రారంభం కావాలి అన్నారు. సమీక్ష సమావేశంలో జిల్లా ఇంఛార్జ్ కలెక్టర్ అపూర్వ భరత్, పడా ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, పిఠాపురం మున్సిపల్ కమిషనర్ కనకారావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.